కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
సిద్ధమకిరధ్వజ
తీరమునుని అనేకరకాల అనుగ్రహ్యక్ష మహిమలు,
అవసరములకు ఈ రేజున్ని వినియోగించును.
కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1

Regd No M 1118

సంపుటం 46 సంచిక 137

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

గురువారం 17-8-1961 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 8 పుటలు 7 నయాపైసలు

రిన్‌తాన్
తాంబూల మాత్రలు
పడిసము, కఫము, అజీర్ణము, వీసిని, హరించు శీఘ్రమైన సువాసన గలది
యూనివర్సల్ కెమికల్ వర్క్స్

జర్మనీ బెర్లిన్ సమస్యలవల్ల ప్రపంచపరిస్థితిలో విషమ పరిణామం

ప్రస్తుత ధోరణి మరో యుద్ధానికి దారితీసేట్లుందని నెహ్రూ హెచ్చరిక

అణ్వాస్త్ర పరీక్షలు, నిరాయుధ సమస్యలపై అగ్రరాజ్యాలు ఒప్పందానికి రావాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 16 :

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి తీవ్రధోరణిలో వున్నదని అగ్రరాజ్యాలు అణ్వాస్త్రపరీక్షలు, నిరాయుధీకరణగురించి వప్పందానికి రావాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

విదేశ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ నిరాయుధీకరణ అనేది ఇంతలో ఫలించని "కల"వలె కన్పిస్తోందన్నారు. ఇంకా ఇలా ప్రసంగించారు.

నిరాయుధీకరణకు బదులు ఆయుధధారణ ఎక్కువైందని ఇదంతా పెద్ద ఎత్తున అంతర్జాతీయ సంఘర్షణకు దారితీస్తున్నట్లు స్పష్టంగా గోచరిస్తోందని నెహ్రూ హెచ్చరించారు.

పశ్చిమ బెర్లిన్‌కు స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి అన్ని సౌకర్యాలు వుండాలని నా అభిప్రాయం. శ్రీ క్రుశ్చేవ్ కూడా దీన్ని గుర్తించినట్లు నమ్ముతున్నాను. ఏమి జరిగినా, పశ్చిమ బెర్లిన్‌కు రాకపోకలు వుంటాయని స్పష్టపరచాలి. తూర్పు, పశ్చిమ జర్మనీ. ప్రజలమధ్య సంబంధాలు పెంపొందాలి జర్మన్ ఏకీకరణకు ఇట్టి చర్యలు దోహదమివ్వగలవు. జర్మన్ సైనికతత్వం పునరుద్ధరించ బడగలదన్న భయం తూర్పు యూరప్ దేశాలకు. సోవియట్‌కూ వున్నది ఈ భయానికి చరిత్ర చూస్తే కొంత ఆధారం కన్పిస్తుంది. ఈ భయం తొలగించి ఉద్రిక్తత తగ్గించాలంటే కొంత వరకయినా నిరాయుధీకరణ అవసరం భయాలు, ఉద్రిక్తతలు, పోనిచే సమైక్య జర్మనీ అవతరణ సాధ్యంకాదు"

"లావోస్‌లో కొంత అభివృద్ధి కానవస్తోంది. అయినా అక్కడి ప్రభుత్వం, ప్రజలు, సహకరించి ఆదరిస్తేనే అంతర్జాతీయ సంఘం ఏదయినా చెప్పుకోదగిన కృషి చేయగలదు.

కెన్యాటావిదుదలకు మనం అనందించాలి ఇక కెన్యా ప్రజాశక్తులు సమైక్యమై స్వాతంత్ర్యాన్ని సాధించగలవని ఆశిద్దాం."

"భారత పట్ల పాకిస్తాన్ పాలకుల వైఖరిస్వేచ్ఛం, అసూయా, అసహ్యం, వీటితో కూడుకున్నది. దీన్ని మనం నిరసించాలి. అయినా ఎన్నికల కేస్ స్వస్తిచెప్పిన జోనూ కాశ్మీరులో సైట్ సైట్ కోలేదు!"

"అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి మనం న్యాయరీత్యా గుర్తింపుఇచ్చే అవకాశం వున్నది. అదయినా అల్జీరియా స్వాతంత్ర్యసాధనకు ఇక మనం ఏవిధంగానూ తోడ్పడలేమని నిర్ణయానికొచ్చినపుడే."

"భారతదేశం ఆర్థికాభివృద్ధి పట్ల పూర్తిగా దృష్టి నికేంద్రీకరించింది. కాగా, పాకిస్తాన్ వాలకులు మనమంటే భయాన్ని, అసహ్యాన్ని బాగా అలవర్చుకున్నారు. దాని ఫలితంగా పాకిస్తాన్ తన జాతీయ పునాదులను ఇంకా బలపరచుకోలేకపోయింది."

"ఫరా కొబారేజి ప్రాజక్టు నిర్మాణంద్వారా భారతదేశం తూర్పు పాకిస్తాన్ ప్రజలను నమపరుస్తోందని విదేశాలలో పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నది. కాని మనకు ఆ అభిప్రాయం ఎన్నడూ లేదు పాకిస్తానికు అమెరికా సైనిక సహాయం కొనసాగడం భారతదేశానికి అందోళన కలిగినూనే వున్నది. అమెరికా మనపట్ల స్నేహం ప్రదర్శిస్తున్నప్పటికీ, ఈ సైనిక సహాయం మనపై ప్రయోగించ బడదని హామీ ఇచ్చివున్నప్పటికీ, భారత్‌కుమాత్రం ఆందోళన కరంగానే వున్నది."

"మంగోలియా నుంచి తిరిగి వస్తూ భారతి ప్రతినిధి నైనాలో ఆగి నాయకులతో చర్చించారు. కాని ఆ చర్చలు ఏమీ ఫలితాన్నివ్వలేదు మంగోలియాకు సమితిలో సభ్యత్వమిచ్చే విషయంలో భారతదేశం సుముఖంగానే వున్నది. కాని ఫార్మోజా విషయంలో చెదరింపులకు లొంగి అమెరికా తన వైఖరిని మార్చుకోవడం ఆశ్చర్యకరంగా వున్నది."

"లాలీరియా తాత్కాలిక ప్రభుత్వానికి మనం న్యాయరీత్యా గుర్తింపుఇచ్చే అవకాశం వున్నది. అదయినా అల్జీరియా స్వాతంత్ర్యసాధనకు ఇక మనం ఏవిధంగానూ తోడ్పడలేమని నిర్ణయానికొచ్చినపుడే."

"భారతదేశం ఆర్థికాభివృద్ధి పట్ల పూర్తిగా దృష్టి నికేంద్రీకరించింది. కాగా, పాకిస్తాన్ వాలకులు మనమంటే భయాన్ని, అసహ్యాన్ని బాగా అలవర్చుకున్నారు. దాని ఫలితంగా పాకిస్తాన్ తన జాతీయ పునాదులను ఇంకా బలపరచుకోలేకపోయింది."

"ఫరా కొబారేజి ప్రాజక్టు నిర్మాణంద్వారా భారతదేశం తూర్పు పాకిస్తాన్ ప్రజలను నమపరుస్తోందని విదేశాలలో పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నది. కాని మనకు ఆ అభిప్రాయం ఎన్నడూ లేదు పాకిస్తానికు అమెరికా సైనిక సహాయం కొనసాగడం భారతదేశానికి అందోళన కలిగినూనే వున్నది. అమెరికా మనపట్ల స్నేహం ప్రదర్శిస్తున్నప్పటికీ, ఈ సైనిక సహాయం మనపై ప్రయోగించ బడదని హామీ ఇచ్చివున్నప్పటికీ, భారత్‌కుమాత్రం ఆందోళన కరంగానే వున్నది."

"మంగోలియా నుంచి తిరిగి వస్తూ భారతి ప్రతినిధి నైనాలో ఆగి నాయకులతో చర్చించారు. కాని ఆ చర్చలు ఏమీ ఫలితాన్నివ్వలేదు మంగోలియాకు సమితిలో సభ్యత్వమిచ్చే విషయంలో భారతదేశం సుముఖంగానే వున్నది. కాని ఫార్మోజా విషయంలో చెదరింపులకు లొంగి అమెరికా తన వైఖరిని మార్చుకోవడం ఆశ్చర్యకరంగా వున్నది."

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

ఈ ఏడే ప్రారంభం

తిరుపతి, ఆగస్టు 16 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరంనుంచే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా తిరుపతిలో వ్యవసాయ కళాశాలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి, కళాశాలకు, హాస్టలుకు స్థలసేకరణకుగాను రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ జి. విశ్వనాథరెడ్డి ఇక్కడకు వచ్చారు.

తారాసింగ్ ప్రాయోపవేశం

అమృతసర్, ఆగస్టు 15:

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ పంజాబీసుబా ఏర్పాటును కోరతూ నేటి ఉదయం 8 గంటలకు ఇక్కడ అమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.

"స్వర్ణదేవాలయంలో నిరాహారదీక్ష మానరాదని గురుద్వారా జుడీషియల్ కమిషన్ జారీచేసిన తాత్కాలిక ఉత్తర్వును నేను లక్ష్యపెట్టను. దేవాలయం ఆవరణనుండి నన్ను బలవంతంగా తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే నిక్కులు ప్రతిఘటిస్తాగు" అని మాస్టర్ తారాసింగ్ నిన్న చెప్పారు.

పత్రికావిలేఖరులకు సమాధానాలిస్తూ తారాసింగ్ యిలా చెప్పారు.

"ప్రభుత్వాధికారులు స్వర్ణదేవాలయంలోకి ప్రవేశించ ప్రయత్నిస్తే అది మతవిషయాలలో జోక్యంచేసుకోవడమేనని భావిస్తాను. అలా అధికారులు ప్రవేశించ ప్రయత్నిస్తే వెంటనే కాకపోయినా తుదకు ప్రతి నిక్కు నిర్ణయాన్ని కొంచెం దిగడానికి దారితీస్తుంది.

గురుద్వారా జుడీషియల్ కమిషనులో ఒక ప్రభుత్వప్రతినిధి, ఇద్దరు గురుద్వారా ప్రబంధక్ సంఘం ప్రతినిధులు ఉండాలి. అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం నియమించినవారున్నంగున జుడీషియల్ కమిషను సరిగ్గా ఏర్పాటుచేయబడలేదు.

ప్రాణాలర్పింప సిద్ధపడిన నన్ను ఇలాంటి చిన్నపిల్లల భయపడిలక్షణం హాస్యాస్పదం నా వుకంటే పెద్దకళ్లు ఏమి పథకాలకో నేను చావకుండా నాకు ఇంజక్షనులు యివ్వడానికి వైద్యులు వచ్చారు. ఇదంతా నా పై జరిపే మరొక ప్రహసనము.

నామూర్తి ప్రధానాలలో లేప్పకప్పుడయ పరిపక్వత లేకుంది. పంజాబీ సుబా విడదీస్తే నిక్కులు ఏకీయాంగా మంత్రిస్థితిలో వుంటారు. అంటే కొనుకుంటామేము ఎనుమానిస్తాము కొదనవచ్చు కూడా."

తారాసింగ్ ఆరోగ్యస్థితి

అమృతసర్, ఆగస్టు 16: మాస్టర్ తారాసింగ్ ఉపవాసదీక్ష ప్రారంభించిన మొదటిదినం గడుపుతూ ఆరోగ్యంగా వున్నారు.

"నాకు ఎకిల కొద్ద ఎలేదు. నిన్నటి నిక్కుల మధ్య సత్యాల వుంటేలు మాడాలు నా యిష్టం" అని చెప్పి సాయంత్రం తారాసింగ్ పత్రికా విలేఖరులకు చెప్పారు

అకాలీ నాయకుని ఆరోగ్యాన్ని పరామర్శిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలనుండి టెలిగ్రాములు వచ్చాయి.

తారాసింగ్‌కు మానసికంగా కాని, శారీరకంగా కాని ఎలాంటి లోపం ఏర్పడలేదని, గుండె, ఊపిరితిత్తులు మామూలుగా పనిచేస్తున్నవని అయన్ను పరీక్షించిన 5 మంది వైద్యుల బృందం పేర్కొన్నది. ఈ వైద్య బృందం నుంచి అకాలీదళ్ నియమించింది.

ప్రాయోపవేశం ప్రారంభించిన ఎంటు నే అకాలీదళ్ కార్యవర్గం సభ్యులతో మాస్టర్ తారాసింగ్ ఒక గంటసేపు రహస్య సమాలోచనలు జరిపారు. తరువాతి సంత్ ఫతేసింగ్‌తో కూడా చర్చించారు. తరువాత రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు సర్దార్ ఉదమ్‌సింగ్ నాగోకే కలిశారు.

గాడ్గిల్ పర్యటన

"నేడు ఉపవాసదీక్షలు ప్రారంభించడంతో ప్రయోజనంలేదు. మీకు ప్రభుత్వం అసంతృప్తికరంగా వుంటే, రాజ్యాంగ నిబంధనలక్రింద దాన్ని మీరు తొలగించవచ్చు. రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం పని చేస్తున్నది. దేశంలో సర్వాధికారియైన పార్లమెంటును, సంప్రతింపులు లేక ప్రైవేటు ఒప్పందంద్వారా తోసిరాజనే హక్కు ఏ ప్రైవేటు వ్యక్తికీలేదు. అన్నిరకాల స్వేచ్ఛలకు హామీ ఇవ్వబడింది. ఎప్పుడైనా ఈ స్వేచ్ఛలలో కొన్నింటిపై కొంత నిర్బంధముంటే, ఎవరి నాదాన్ని ఎంచిగా ఎంచాలి. విమర్శించాలి దు స్వేచ్ఛలో బాటు కొన్ని బాధ్యతలున్నవి స్వేచ్ఛఅంటే ఇష్టమొచ్చినట్లు చేయొచ్చనికాదు" అని పంజాబ్ గవర్నర్ శ్రీ గాడ్గిల్ తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

ఎంటలే కష్టకష్టాలకోర్చి అయినా పనిగట్టుకుని కొంతమంది ప్రతిపక్షాలకూ ప్రభుత్వం నిర్వహించుచున్నదని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ఉపన్యసిస్తూ, ప్రజలకు హామీనిచ్చారు.



ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవం; ఎర్రకోటమీద ప్రధానమంత్రి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవోపన్యాసం ఇచ్చారు.

దాద్రా, నగర్ హవేలీలదారి

హాంగ్‌కోరు తీర్పు అమలుకు పోర్చుగిల్ ప్రయత్నిస్తుందట

లిస్బన్, ఆగస్టు 16: పోర్చుగీసు స్థావరాలయిన దాద్రా, నాగర్‌హవేలీలకు, హేగ్ ట్రిబ్యునల్ తీర్పునను సరించి, ప్రవేశమార్గపు హక్కును అమలుజరిపించుకునే వుద్దేశం తమకు లేదని తెలుపుతూ పోర్చుగీసు విదేశాంగశాఖ ఒకలేఖను భారతప్రభుత్వానికి బ్రెజిలియన్ ప్రభుత్వం ద్వారా అందజేసింది. ఆస్థావరాలను తమ భూభాగంలో కలిపివేసుకుంటూ భారతదేశం చేసుకున్నచర్య చెల్లదని ఆలేఖలో పేర్కొన్నది.

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు

హైదరాబాదు, ఆగస్టు 14: అనంతపురంజిల్లా ఉరవకొండ-నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థిత్వాన్ని కోరుతూ అయిగురుగు కాక ఆరుగురు అర్జీలు దాఖలుచేశారు వీరిలో శ్రీ చిట్టా పెద్దనంకటస్వామి అరవ అభ్యర్థిగా వున్నారు.

అవిచ్ఛిన్నమైన ఐకమత్యసాధనే భారతీయుల ప్రథమ కర్తవ్యం

కులమతభాషాది సంకుచితభావాలతో అడ్డు తగలడ. దేశద్రోహమని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 15.

"సర్వప్రజలమధ్య సుస్థిరమైన ఐకమత్యము సాధించాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు భారతజాతికి విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున ఎర్రకోట బురుజునుండి మాట్లాడుతూ మతము, కులము, రాష్ట్రం పేరుతో ఐక్యతకు దెబ్బతగిలే పనికి, పథకం వాటిల్లే చర్యలను తోసివేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆకాశము మేఘావృతమై వర్షము కురుస్తూవుండగా ప్రధానమంత్రి బహుళమైన సభలో ఉపన్యసించారు 1947 తరువాతి ఆగస్టు 15 న ఇదివరకెన్నడు వర్షము కురవలేదు.

ప్రత్యేకముగా తాత్కాలిక ఉపవాసమగూర్చి గాకపోయినా ఆ సందర్భములో "దేశములో ఏ సమస్యా సంఘర్షణద్వారా లేదా ఉపవాసాల ద్వారా పరిష్కారంగావు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఇది ప్రజాస్వామ్య మార్గము కాదు. ఇల్లాగైతే ప్రతివారు ఉపవాసాలు ప్రారంభిస్తారు. అప్పుడు ఎవరికో కర్కను అమోదించాలికి ఈ పద్ధతులకు సంయమం విచ్ఛిన్నమౌతుంది. పంజాబ్‌లో ఇవాళ అనేకమంది. ఆందోళనతో వుండి వుంటారు. అక్కడ ఎల్లాంటి దుస్సంఘటన జరుగరదనే ఆశిస్తున్నాను. ఆవేశములేకుండా ప్రజలు నిగ్రహముతో వుండి అసలు విషయాన్ని అర్థము చేసుకోగలరని ఆశిస్తున్నాను. కళ్లముందు పొగవుంటే ఏమీ చూడలేము. పొగను తొలగించాలి. అప్పుడుగాని మనకు వెలుగు కనబడదు" అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆవేశమునకు మూఢవిశ్వాసాలకు లోనుకాకద్దని సిక్కు, హిందూ నాయకులకు శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు. తప్పుడు మార్గాల ద్వారా మంచిని సాధించలేమన్నారు.

పతాకావిష్కరణానంతరం ప్రధాని నెహ్రూ ఎర్రకోటవద్ద చేరిన ప్రజాసమూహాన్ని ఉద్దేశించి ఇలా ప్రసంగించారు:

'ఈ పవిత్రతిదివాన మనకు స్వాతంత్ర్య పథాన్ని చూపిన గాంధీజీని స్మరించటం ప్రథమ కర్తవ్యం. మహాత్మునిగురించే కాక ఆయన మనకు బోధించిన అనేక విషయాలను గుర్తు చేసుకోవటంకూడ అవసరం. గాంధీజీ సూచించిన మార్గం నుండి తప్పితే మనం ఎందుకూ కాకుండా పోతాం. ఈ నాడు స్వాతంత్ర్య సమరార్జితార్థం అత్మార్పణ గావించిన అమరవీరులనుగూడ మనం స్మరించాలి. తమ సర్వస్వాన్నీ త్యాగంచేసి స్వాతంత్ర్యసమరంలో ఆహుతిఅయినవారిని మనం ప్రథమంగా స్మరించాలి.

ఆ తరువాత స్వాతంత్ర్యం లభించిన పదుబాల్లు సంవత్సరాలలోనూ మనం సాధించినదానిని గుర్తు చేసుకోవాలి సాధించవలసినదాన్ని గుర్తించాలి. మన దృష్టి భవిష్యత్తుపైనే కేంద్రీకృతం కావాలి. కొట్లాది భారతీయుల భవిష్యత్తుతో చెలగాటాలాడవలసింది విధి కాదు. అది మనకిష్టంలేదు. తీవ్ర కృషి ద్వారా మనవిధిని మనమే చక్కదిద్దుకోవాలి. అదే మన ఆకాంక్ష.

గతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూన్నారు. అధిగమించారు. గతపథ్నాలుగు సంవత్సరాలలో వారు చేసినకృషి వారికి ఇతోధిక ధైర్యాన్ని ప్రసాదించింది. ఎక్కువ బలాన్ని ఇచ్చింది. పంచవర్ష ప్రణాళికల ద్వారా భారీకార్యక్రమాలు అమలు జరిగాయి. తృతీయప్రణాళికాంతానికి భారత్ ఇతోధికప్రగతి సాధిస్తుంది ఇతోధిక సౌభాగ్య సంపదలు లభిస్తాయి స్వీయరక్షణకు అవసరమైనబలం చేకూరుతుంది.

స్వాతంత్ర్య రక్షణే ప్రథమ కర్తవ్యం

స్వాతంత్ర్య పరిరక్షణే జాతికి ప్రథమ కర్తవ్యంకాన నేను రక్షణ విషయం ప్రస్తావించాను. దురదృష్టవశాత్తు మన సరిహద్దులకు ప్రమాదం ఏర్పడింది. కాబట్టి మనం మనదేశ రక్షణకు సర్వదా సన్నద్ధులమై ఉండాలి.

పోర్చుగీసు పరిపాలనలోఉన్న మిగిలిన భారతప్రాంతాలను విలీనంచేసుకోవటానికి భారత్ తన పద్ధతులలో ప్రయత్నం కొనసాగిస్తుంది. అయితే ఇతరప్రజల ప్రాంతాన్ని కలుపుకునే తలపు భారత్‌కు లేదు. సరిహద్దులను విస్తృతం చేసుకునే కాలం గడిచిపోయింది. ప్రస్తుతి వ్యోమయాన యుగంలో జాతీయ సరిహద్దులకున్న సహజత నిశ్చయమే కొరకొకుండా పోయింది.

ఇతర దేశ వ్యవహారాలలో భారత్ జోక్యం కలిగించుకోవాలని కోరటం లేదు. ఒకరు భారత్ విషయాలలో జోక్యం కలిగించుకుంటే సహించేదీ లేదు. ఒకరిపై దాడిచేయాలనే కాంక్ష మనకులేదు. ఒకరిదాడిని సహించేదీలేదు.

ఈ స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఇంతవరకూ మనం చేసినకృషి సాధించిన విజయాలను లెక్కకట్టుకోవాలి

అయితే వాటినిచూచి గర్వపడేపద్ధతిలో కాదు. నిజానికి గర్వించదగిన విజయాలు చాల ఉన్నా ఈనాడు మన బలహీనతలనుగురించే ముఖ్యంగా తెలుసుకోవాలి.

ఉపరాష్ట్రపతి సందేశంలో ప్రస్తావించినట్లు తమపై తాము క్రమశిక్షణ విధించుకోవలసిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలి

ఏమతమైనా సరే ఏకులమైనా సరే ఏం పక్షమైనా ఏభాష అయినా సరే

(3 వ పేజీ చూడుడు)

భారతదేశం రక్షణ అమెరికా బాధ్యతకు

—చెస్టర్ బౌల్స్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఆగస్టు 15:

భారత పాకిస్తాన్ దేశాలలో ఏ ఒకటయినా రెండవదానిపై దాడిచేస్తే, ఆ దేశం రక్షణ బాధ్యత అమెరికాకు కలదని అమెరికా ఉపవిదేశాంగమంత్రి శ్రీ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ విలేఖరుల విందులో చెప్పారు.

భారత పర్యటనలో శ్రీ బౌల్స్‌చేసిన ప్రకటనగురించి ప్రస్తావించగా, శ్రీ బౌల్స్ సమాధానమిస్తూ 1954 లో ఐసెన్‌హోవరు, శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో ఇట్టి ప్రతిపాదనే చేసివున్నారని తెలిపారు. "పాకిస్తాన్‌కుకూడా అదే విధంగా చేస్తాం. రెండు విధాలా మాకు తప్పదు." అని వివరించారు.

బుచ్చిరెడ్డిపాలెంపంచాయతీ అధ్యక్షునిభార్య దుర్మరణం

రివాల్వర్ గుండుకు బలియైన ఉదంతం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

నెల్లూరు, ఆగస్టు 16: నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో మేనకూరు సుశీలమ్మ ఆమెఇంటిలో 14 వ తేదీ పట్టపగలు రివాల్వర్ గుండుతెబ్బవల్ల చనిపోయినట్లు తెలిసింది.

రివాల్వర్ గుండు ఇంకా ఆమె శిరంలోనే ఉన్నదట. ఈ విషాద సంఘటన 14 వ తేదీ పట్టపగలు జరిగినట్లు తెలిసింది. ఆరోజు ఆమెభర్త శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఇంటిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీబోర్డు అధ్యక్షుడు, జిల్లాపరిషత్ సభ్యుడు. కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి మేనల్లుడు. శివపరీక్ష వారి ఇంట్లోనే జరిగినట్లు తెలిసింది. పోలీసులు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేడేతా పోలూరుగ్రామంలో గంధి వరపు ఆదెయ్య అను ఎవరో కత్తితో పొడిచినందున తీవ్రగాయం మరణించాడు.

బిజెర్రాపై సమితి ప్రత్యేక సమావేశం

రేపటి 21 న ఏర్పాటు

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), ఆగస్టు 16:

బిజెరా సమస్యపై సమితి సర్వప్రతినిధి ప్రత్యేక సమావేశానికి పెస్సిలో తన సమ్మతి తెల్పింది.

సమావేశం ఏర్పాటు, కావల్సిన మెజారిటీ, 50 మంది సభ్యులు ఆమోదం తెలియజేస్తూ వర్తమానాలు పంపగానే, సమితి ప్రధాన కార్యదర్శి, శ్రీ డాగ్ హామర్‌షోల్డ్ ఆగస్టు 21 న సమావేశం కావల్సిందిగా సభ్యత్వ రాజ్యాలన్నింటికీ తంతి ద్వారా సమాచారం పంపించారు. సమావేశం ఏర్పాటుకు అండగా నిలచిన రాజ్యాలలో పెస్సిలో 53 వది.

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కామెలియా
అది కత్తితే నిది.

హైదరాబాద్, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, తెంగుకూరు, అనంతపూరు, కడప, మదనపల్లి పిలుపు నమస్కరించిరాక!

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1 హైద్రాబాదు ప్రతినెల 10వ తేదీ (ఉ॥ 10 నుండి 1; సా॥ 4 నుండి 7-30) 11వ తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30; సా॥4నుండి 6) తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్, ఫోన్ 5591

2 రాజమండ్రి ప్రతినెల 12 (ఉ॥ 11 నుండి సా॥ 3-30 వరకు) శాంతి నివాస్. ఫోన్ 22-A.

3. బెజవాడ. ప్రతినెల 13-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 2 గం॥లవరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్. 286

4. గుంటూరు. ప్రతినెల 13 (సా॥ 3 నుండి 6 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు. ఫోన్. 181

5. నెల్లూరు. ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7-30—మ॥ 12-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్ 100

6. మద్రాసు ప్రతినెల 14 వ తేదీ (సా॥ 4 నుండి 7-30) 15 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10) 28 వ తేదీ (సా॥ 4-30 నుండి 7-30); 29 వ తేదీ ఉ॥ 7-30మ॥12-30 వరకు. ఉడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్, మైలాపూరు. ఫోన్. 86461

7. బెంగుళూరు ప్రతినెల 16-వ తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30); (సా॥ 4 నుండి7-30)28 తేదీ ఉ॥ 7-30 నుండి మ॥12-30వరకు మద్రాసుఉడ్ లాండ్స్ హోటల్, నెం. 5 సంపంగి టాంక్ రోడ్. ఫోన్. 2161.

8. అనంతపూరు ప్రతినెల17వ తేదీ (ఉ॥ 10 నుండి సా॥ 5 వరకు) రాయల్ రిఫ్రెంసు రూమ్సు, భద్రీ బిల్డింగ్సు, బళ్లారి రోడ్.

9 కడప: ప్రతి నెల 18-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30; సా॥ 3 నుండి 5 వరకు) మనీస్ హోటల్, బోర్డింగ్ & లాడ్జింగ్

10. మదనపల్లి: ప్రతి నెల 19 వ తేదీ(ఉ॥ 7-30 నుండి 12 గం॥లవరకు) అశోక హోటల్.

జేళులు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లెదురు. క్రింది వ్యాధులకు వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండె జబ్బు, మతిభ్రమ, అజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు మరియు యితర ప్రమాదకరమైన వ్యాధుల కిన్నింటికి చూడండి.

Navratna Kalpa Pharmacy
Jullundur City, (India)

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు. పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటురిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి.

Indian Homoeopathic College,
(APM) Jullundur City.

ఆంధ్రా యూనివర్సిటీ

ప్రకటన

1961 మార్చినెలలో ఇంటర్మీడియేటు, ప్రీయూనివర్సిటీ, మెట్రిక్యులేషన్ పాస్‌సర్టిఫికేట్లు పొందుటకై పంపుదరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ. 1961 నవంబర్ 18-వ తేదీ. ప్యాస్ సర్టిఫికేట్లకు పంపుదరఖాస్తులతో సరియైన బదెంటిఫికేషన్ సర్టిఫికేట్లు మరియు రు 3/-ల చలాను జతపరిచి పంపవలెను. అభ్యర్థులు సరాసరి పంపే దరఖాస్తులు అందుకోవబడవు. పై తేదీకి దరిమిలాన వచ్చిన అభ్యర్థులు పంపే దరఖాస్తులకు ఒక్కొక్కింటికి రు 10/-ల అదనపు అపరాధ వసూలుచేయబడును 1961 డిసెంబరు 15-వ తేదీకి దరిమిలాన అభ్యర్థులను గుర్తించినవ్యక్తి లేక వ్యక్తులద్వారా సర్టిఫికేట్లు పంపబడును.

(అర్డరుతో)

వి సింహాద్రిరావు,
ఇన్-చార్జి రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

కాపలెను

పాయకరావుపేటలో షుగర్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4 గురు బాయిలర్ అట్టెండెంట్సు కావలెను. వారియొక్క యోగ్యతలను, అనుభవమును, ఎంతజీతము మీద పనిచేయుటకు అంగీకరించెదరో తెలియజేయుచు దరఖాస్తులు 26-8-61 తేదీలోపుగా పంపుకొనవలయును. చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ వారిచే ప్రథమశ్రేణి యోగ్యతాపత్రము పొందిన వారికి ప్రాముఖ్యత యివ్వబడును. బాయిలర్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ గారిచే పరీక్ష అయిన యోగ్యతాపత్రము పొందినదియు, అట్టయినచో ఎ శ్రేణి యోగ్యతాపత్రంపొందినదియు, స్పష్టంగా అప్లికేషనులో ఉల్లేఖించబడును

శ్రీ రాజా బి॥ సీతారామమూర్తి రాజు
బహద్దర్,
కాకినాడ.

ది తండవ కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్

గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అధారిటీ

ప్రకటన

ఆంధ్రప్రదేశ్, గ్రంథాలయ చట్టం 1960 లోని సెక్షన్ 10 (2) (బి) ననుసరించి యీ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటికి ప్రతి రిజిస్ట్రేషన్ డివిజన్‌నుండి సదరు డివిజనులోగల పంచాయితీ, మునిసిపాలిటీ, జిల్లాపరిషత్, కో-ఆపరేటివ్ సంస్థలయాజమాన్యమునకనుపబడుచున్న పబ్లిక్ లైబ్రరీలు, రిజిస్టరు కాబడినఇతర లైబ్రరీలు పాలకవర్గ సభ్యులలోనుండి ఇద్దరు ప్రతినిధులచొప్పున ఎన్నుకొనవలసి యున్నది గాన సేవపేర్కొనిన లైబ్రరీల యజమానులు తమలైబ్రరీల పాలకవర్గసభ్యుల పూర్తిపేరు, తెపాలచిరునామాలు మొదలైన పూర్తివివరవివరములు ఈ ప్రకటన వెలువడిన పగు నైదు రోజులలోగా సెక్రటరీ, లోకల్ లైబ్రరీ అథారిటీ, అరండల్ పేట, 9-వ లైను, గుంటూరు-2, పేర పంపవలసినదిగా కోరడమైనది.

కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ఖాది గ్రామోద్యోగ మండలి, తిలక్ రోడ్, హైద్రాబాద్ (పామ్‌గురు సెక్షన్)

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) సీనియర్ ఇన్‌స్ట్రక్టర్, ప్రచారము మరియు విక్రయశాఖ. ఉన్న ఖాళీలు 1 పోస్టు. స్కేలు రు. 150-7½-180-10-200. అర్హతలు :-

(1) ఇంటర్ మీడియట్ గాని దానికి సమానమైన విద్యార్హత గాని ఉండవలెను. (2) అభ్యర్థులకు తాటిబెల్లం పరిశ్రమయందుగు కనీసము 5 సంవత్సరములు ప్రభుత్వముచే గుర్తించబడిన సంస్థలో పాంగురో ఇన్‌స్ట్రక్టర్ అను భవము ఉండవలెను. ఖాదీ గ్రామోద్యోగ కమిషన్‌వారిచే గుర్తించబడిన సంస్థలలో తాటిబెల్లపు పరిశ్రమలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాముఖ్యత ఇవ్వబడును.

గమనిక: బోర్డువారు సముచితమని తోచిన అభ్యర్థులపట్ల కొన్ని సందర్భములలో ఈ విద్యార్హతలను సడలించవచ్చును.

(2) సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (సాంకేతిక గణితశాఖ) ఉన్న ఖాళీ: 1 పోస్టు. స్కేలు. రు. 150-5-200. అర్హతలు: అభ్యర్థులు కామర్స్‌లో గాని లేక స్టాటిస్టిక్స్‌లో గాని యూనివర్సిటీ డిగ్రీ హాందియుండవలెను. లేక పాంగురు ఇన్‌స్ట్రక్టర్‌గా (5) ఐదు సంవత్సరములు యీ కార్యరంగములో అనుభవము కల్గియుండవలెను. మరియు తాటిబెల్లపు పరిశ్రమమీద రిపోర్టులు వ్రాయుటలో 2 సంవత్సరముల అనుభవము ఉండవలెను

గమనిక: బోర్డువారు సముచితమని తోచిన అభ్యర్థులపట్ల ఈ విద్యార్హతలు కొన్ని సందర్భములలో సడలించవచ్చు.

(3) సూపర్‌వైజర్లు ఉన్నఖాళీలు 2 పోస్టులు స్కేలు 150-5-200 అర్హతలు అభ్యర్థులు H. Sc. గాని లేక దానికి సమానమైన ఇతర విద్యార్హత గాని కల్గియుండవలెను లేక అభ్యర్థులు యీ కార్యరంగములో పాంగురు ఇన్‌స్ట్రక్టర్‌గా 5 సంవత్సరములు అనుభవము కలిగియుండవలెను

(4) పాంగురు గైడ్సు: ఉన్న ఖాళీలు 2 పోస్టులు. స్కేలు 41-2-60. అర్హతలు: ఖాదీకమిషన్ వారిచే గుర్తించబడిన ఏ సంస్థలో గాని లేక సేల్ పాంగురు ఇండికేషన్, పర్మిగోదావరిజిల్లాలోని నిడదవోలులో గాని పాంగురు గైడ్సుగా శిక్షణపొందియుండవలెను.

గమనిక పై ఉద్యోగము లన్నియు తాత్కాలికము. వివిధమైన ముందు సూచనలు లేకుండ తొలగించబడును. అభ్యర్థులు ఇదిముఖ్యముగా గమనింపవలెను.

అన్ని దరఖాస్తులు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామోద్యోగమండలి, తిలక్ రోడ్డు, హైద్రాబాద్ వారికి సేరుచ 1-9-61 సా॥ 5 గంటలలోపల పై కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను

కవరుపైన "ఉద్యోగము పేరు" స్పష్టముగా వ్రాయవలెను

(సం) యం వి రాజగోపాల్, ఎవిఎస్,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ది ఈస్ట్రన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

స్ట్రైయిట్స్/మద్రాసు

ఇ. ఎం. ఎస్. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై నౌక ప్రయాణీకులతో, సింగపూరు, పోర్టు క్లాంగ్, పెనాంగులనుండి నాగపట్నంనకు 19-8-61 తేదీ ఉదయం 6 గంటలకున్ను, మద్రాసునకు 20-8-61 తేదీ ఉదయం 7 గంటలకున్ను చేరుకొనగలదు. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు వార్తుక్వేలో దిగెదరు. ఏజంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ బ్రదర్ అండ్ కంపెనీ.
41. లింగిశెట్టికీధి, మద్రాసు-1.
ఫోన్ 4972 తంతి: "Eastshipco'

శ్రీవేంకటేశ్వరం

400 మీ. పరుగు పందెంలో మిల్ఖాసింగ్‌కు 3-వ స్థానం

రైలుప్రయాణికులకు విశ్రాంతి పెట్టెలు

రాజమండ్రి, ఏలూరులలో ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 7. రైలు ప్రయాణికులకు సౌకర్యాలు కలిగించే కార్యక్రమంలో భాగంగా దక్షిణ రైల్వేలోని విజయవాడ డివిజనులో ఏలూరు, రాజమండ్రి రైల్వేస్టేషనులలో రైల్వే "విశ్రాంతి పెట్టెలు" ఏర్పాటు చేశారు. జూన్ 26 నుంచి ఇవి వాడుకంలోకి వచ్చాయి. అన్ని తరగతుల ప్రయాణీకులు వీనిని వాడుకోవచ్చు. మూడు పడకలవున్న (బెర్త) కంపార్టుమెంటుకు 24 గంటలు అంతకు లోపుకు మూడు రూపాయలు, రెండు పడకలున్న దానికి రెండు రూపాయలు, ఒకపడక గలదానికి రూపాయి చొప్పున రుసుము వసూలు చేస్తారు

ముందుగా స్టేషనుమాస్టరుకు రుసుము తోపాటు లేఖ వ్రాసి వానిని రిజర్వు చేయించుకోవచ్చు. కంపార్టుమెంటు అందుబాటులో వుంటే రిజర్వు చేస్తారు ఒకేదఫా 72 గంటలు రిజర్వుచేయవచ్చు ప్రయాణికుల గిరాకీ లేనప్పుడు అవసరమైన రుసుం చెల్లించి మరి 24 గంటలు వాడుకోవచ్చు. వీనిని శుభ్రపరచడానికి ఒక నౌకరు ఉంటాడు.

పలనీ, కంటేవరం, తిరుచెందూరులలోకూడా ఇలాంటి విశ్రాంతిపెట్టెలు వుంచారు.

దక్షిణరైల్వే ప్రజా సంబంధాల విభాగం (అసిస్టెంటు) అధికారి శ్రీ టి. ఎన్. సుబ్రహ్మణ్యం మొన్నను స్థానిక పత్రికా విలేఖరులకు ఈ పెట్టెలను చూపించారు. స్టేషనుమాస్టరు శ్రీ డి. కె. ఎన్. ప్రకాశరావు, శ్రీ డి. కోస్టా (ఇన్‌స్పెక్టరు) కూడా ఈ సందర్భంలో వున్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

కళాశాల విద్యార్థుల సంఖ్య 1000 పైగా పెరుగుదల

తిరుపతి, ఆగస్టు 10. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ కళాశాల విద్యార్థుల సంఖ్య 1000 కి మించింది ఇంజనీరింగ్ కళాశాలలోని 315 మంది విద్యార్థులు వీరిలో చేరలేదు ఈ విడాది ప్రవేశమునకి 1698 అర్జీలు రాగా 827 మందిని కింది తరగతులలో చేర్చుకున్నారు.

ఎం ఏ. (ఆర్ట్సు) విద్యార్థులు 92 విద్యార్థినులు 24

ఎం ఎస్. సి. (సైన్సు) విద్యార్థులు 57, విద్యార్థినులు 23.

బి ఏ. (ఆర్ట్సు) విద్యార్థులు 87 విద్యార్థినులు 4

బి ఎస్. సి విద్యార్థులు 77 విద్యార్థినులు 6. (స్వ. వి.)

నరసాపురం పన్ను చెల్లింపుదార్ల సంఘం

నరసాపురం, ఆగస్టు 7 స్థానికపన్ను చెల్లింపుదార్ల సంఘ సర్వసభ్య సమావేశం నిన్న సంఘకార్యాలయంలో జరిగింది కొత్తకార్యవర్గానికి శ్రీయుతులు డా. వస్తాదు వెంకటస్వామి (అధ్యక్షుడు) యామని సీతయ్య (ఉపాధ్యక్షుడు), కె. వి శ్రీరామమూర్తి (కార్యదర్శి), పి.వి. సుబ్బారాయుడు (సహాయ కార్యదర్శి), ఆత్మూరి రామమోహనరావు (కోశాధికారి)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు (స్వ. వి.)

తిరుపతి దేవస్థానం ఆదాయం

తిరుపతి, ఆగస్టు 11: తిరుపతి దేవస్థానానికి జూన్ నెలలో కేవలం ఆలయాలవల్ల వచ్చిన ఆదాయం 6 77 లక్షల రూపాయలని దేవస్థానం అధికారులు ప్రకటించారు.

ఆంధ్రా యూనివర్సిటీ

టెండరు నోటీసు

No AA1/530/60/8-8-61

టెక్నాలజీ డిపార్టుమెంటు మెయిన్ బిల్డింగునకు ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారిచే, 30-8-61 తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును మెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు కావలసిన వారు రిజిస్ట్రారువారికి దరఖాస్తు చేస్తూ, సదరు ఫారములు ఖరీదుక్రింద రు 10/- చెల్లించి పొందవచ్చును

వి సింహాద్రిరావు,
ఇన్‌చార్జి రిజిస్ట్రారు,
ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరు

యార్క్‌షైర్ - ఆస్ట్రేలియా క్రికెట్ పోటీ డ్రా

షెఫీల్డ్, ఆగస్టు 15. బ్రిటన్ కౌంటీ ఛాంపియన్స్ అయిన యార్క్‌షైర్ జట్టుకూ, ఆస్ట్రేలియాజట్టుకూ జరిగిన క్రికెట్ పోటీ డ్రా అయింది

సంగ్రహ వార్తలు

శ్రీ ఆర్ కృష్ణన్ 18 వ తేదీన చెన్నయంలోని లే బ్రౌట్‌లో అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు పైనలులో ఆస్ట్రేలియా అటగాడు శ్రీ ఫ్లెచర్‌ను 6-4, 6-1 గేములతో ఓడించాడు.

* * *

కొత్తగూడెంలో 13 వ ప్రాంతీయ మైన అంతరరాష్ట్ర జూనియర్ క్రికెట్ పోటీలో హైదరాబాద్ మొదటి ఇనింగ్స్‌లో 255 పరుగులకు ఆల్‌ఔట్ అయినది. దరిమిలా మైసూర్ ఒక వికెట్ నష్టానికి 39 పరుగులు గావించింది.

గురువారంనాడు ఓవల్‌లో ఆస్ట్రేలియాతో జరుగనున్న ఐదవ టెస్ట్ క్రికెట్ పోటీకి ఎన్నికైన ఇంగ్లండు జట్టులో ట్రూమన్, స్టోజ్‌లు లేరు. వారి బదులు లాక్, కౌడ్రేలు కలరు

ఏథెన్స్, ఆగస్టు 16 ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ క్రీడలలో నిన్న 400 మీటర్ల పరుగుపందెంలో బ్రిటన్‌కు చెందిన భారీ జాక్సన్ ప్రథమస్థానం పొందాడు

జాక్సన్ 47.4 సెకన్లలోనూ, రెండవ స్థానం పొందిన పోలెండు క్రీడా నిపుణుడు కోవాల్‌స్కీ 47.6 సెకన్లలోనూ ఈ దూరం పరుగెత్తారు భారతీయుడైన మిల్ఖాసింగ్ 48.2 సెకన్లలో పరుగెత్తి మూడవవాడుగా వచ్చాడు.

కుమారి యామిని కూచిపూడి నాట్యం

కూచిపూడి నృత్య సాంప్రదాయానికి నాడూ నేడూ కూడా విశిష్టస్థానాన్ని వుంది. మనదేశంలోనే కాక యితర దేశాలలో కూడా ఎంతో జనాదరణ లభిస్తోంది. ప్రాచీన పరిణతి నొందిన ఈ నాట్యం శాస్త్రీయం కాదని ఒకప్పుడు భావించారు ఈ నాడు దానిని ఆదరించని వారు ఎవరూ లేరనవచ్చు.

ఈ నెల 12 వ తేదీ ఆదివారం నాడు నేపథల్ ఆర్ట్సు కంబైన్ వారు తమ తృతీయ వార్షికోత్సవాల సందర్భంలో మద్రాసు అన్నామలై మండపంలో కుమారి యామిని నృత్య ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. కూచిపూడి సాంప్రదాయం అర్థ అంగ విన్యాసాలు సమేళనం. ఈ రెంటిని సమపాళ్ళలో విభజించి ప్రకటించాలి. కుమారి యామిని ఈ విషయంలో పూర్తిగా కృతకృత్యులయ్యారు భావప్రకటనా- సౌలభ్యం, అభినయ అంగ విన్యాస సౌలభ్యంలో ఆమెకు అగ్ర తాంబూలం అందివ్వవలసి వుంటుంది. ముఖ్యంగా భామా కలాపం రూపకల్పనలో ఆమె కనబరచిన నిర్దుష్ట విస్పష్ట భావాలు అత్యంత ప్రశంసనీయం. ఇందులో సత్యభామ శ్రీ కృష్ణుని కొక లేఖ వ్రాస్తుంది. ఆ లేఖాంశాల కనుగుణంగా మొగములో ఎన్నో మార్పులను అభినయించడం యామిని ప్రత్యేకత. సత్యభామ ఆ చిరణాలయిన చింతం, పొంకం, రీవి, నిర్లక్ష్యం, అహంకారం యివన్నీ కుమారి యామిని సొమ్ములయినాయి. సత్యభామ ప్రతిరూపం ఆమెలో మూర్తీభవించింది కదాన్ని పదాన్ని ఒకటొకటిగ నడిపిస్తూ ఆమె ప్రతికదలిక సదస్యుల ఎదలలో మృదులు వేసి ఎన్నటికీ మరపురాకుండా చేసింది. కూచిపూడి సాంప్రదాయ విశ్రుతి అటువంటిది 'మగువంశే సుధాంబుధి' అనే మరొక అభినయం కుమారి యామిని ప్రతిభను చాటింది

'బ్రోచేవా రెవరురా, నిను వినా' అనే కీ॥ శే॥ మైసూరు వాసుదేవాచారి కృతికి భరతనాట్య అభినయంతో కుమారి యామిని యిచ్చిన అనుకృతి చాలా చక్కగా ఒప్పింది. భక్తి ప్రపూరితమయిన ఈ కీర్తన అభినయంలో అందలు పేస్తూ, చూపరుల కనులను తడుపుచేసింది. యామిని తమ కళా సామర్థ్యాలతో ఈ కీర్తనకు రూపకల్పన యిచ్చి సమస్సుల మన్నలను పొందారు

ఇంకా కూచిపూడి సాంప్రదాయంలో శివపార్వతుల ప్రణయం, మండోదరి, నాట్యనాట్య సాంప్రదాయంలో రాగ భైరవి, పర్వం చక్కగా అందంగా ప్రదర్శించి జనాటి సభకు ఎంతో పన్నె తెచ్చారు.

బళ్లారి దేశీయవైద్య కళాశాల విద్యార్థి సంఘం

బళ్లారి, ఆగస్టు 10 తాగా వారి దేశీయవైద్య కళాశాల విద్యార్థి సంఘానికి శ్రీయుతులు శ్రీనివాసమూర్తి అధ్యక్షులుగా, భుజంగరావు కార్యదర్శిగ, డి. యస్ నాయక్ క్రీడా కార్యదర్శిగా జి. లక్ష్మీనారాయణ, యం ఈశ్వరప్ప, సూరి. గోపాలకృష్ణ, జె ప్రభాకరరావు సభ్యులుగా ఎన్నికైనారు

రాష్ట్రంలో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవాలు

జిలా ముఖ్యపట్టణాలలో కలెక్టర్లచే జాతీయ పతాక ప్రతిష్ట: పోలీసుల గౌరవాభివందనం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు ఆగస్టు 15. నెల్లూరులో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగింది. జిల్లా కలక్టరు శ్రీ మహమ్మద్ మజ్ హరుల్ హక్ జాతీయపతాకాన్ని ఆ విప్పరించి, పోలీసు పెరేడు గ్రౌండ్సులో పోలీసు వందనాన్ని స్వీకరించారు. అందరు ఆఫీసర్లు, వారి సిబ్బంది, స్కూలు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్ చెంచురామానాయుడు (ఎం. ఎల్ ఏ) ప్రసంగించారు జిల్లా కలక్టరు కొందరు తాసిల్దార్లకు, మునిసిపల్ కమిషనర్‌కు జనాభా లెక్కలు ఉత్తమంగా సేకరించినందుకు బహుమతులూపంచిపెట్టారు. వారివివరాలు ఇవి.

రజితపతకం-శ్రీయుతులు టి. మునిరత్నం ఎస్. నాగభూషణరావు, వి శ్రీరాములు (తాసిల్దార్లు) కాంస్య పతకం-శ్రీయుతులు టి. రాఘవయ్య, ఆదినారాయణ, (తాసిల్దార్లు) పి కమల విష్ణు (మునిసిపల్ కమిషనర్.)

స్కూలు పిల్లలకు, టి. బి ఆసుపత్రి రోగులకు మిఠాయిలు పంచిపెట్టారు.

అన్నిశాఖల అధికారులు తమ తమ కార్యాలయాలలో జాతీయపతాకాను ఆ విప్పరించి, పతాకవందనంచేశారు.

నెల్లూరు తాలూకా ఆఫీసు ఆవరణలో రెండు వేలమందికి అన్నదానం జరిగింది. ఆర్. టి ఓ శ్రీ ఎం. మూర్తి నయ్య, నెల్లూరు తాసిల్దార్లు శ్రీ ఆర్ కృష్ణమూర్తి ఈ ఏర్పాట్లను నిర్వహించారు.

కొవ్వూరు తాలూకా గ్రామాధికారులు, గైతులు, ప్రభుత్వ సిబ్బంది, స్కూలు పిల్లలు నేడు కొవ్వూరు తాలూకా ఆఫీసులో సమావేశమై పతాకోత్సవం జరుపుకున్నారు. రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యాన్ని కోరుతూ ప్రార్థనలు జరిపారు. తాసిల్దారు శ్రీ టి. మునిరత్నం పతాకోత్సవం చేశారు. కొవ్వూరు మునసబు శ్రీ బి. సుందరరామిరెడ్డి, కరణం శ్రీ ఆర్. వి రంగారావు, గంపలగూడెం మునసబు శ్రీ ఎం. దశరథరామిరెడ్డి, శ్రీయుతులు పి. వెంకురెడ్డి, డి. పిచ్చిరెడ్డి, ఎం రమణరెడ్డి, పి దేవాకరరెడ్డి పి ప్రభాకరరెడ్డి, తిదితర కొవ్వూరు గైతుల ఆధ్వర్యాన 200 మంది పేదలకు అన్నదానం జరిగింది.

ఏలూరు

స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగాను, ఉత్సాహంగాను జరిగింది జిల్లా కలక్టరు శ్రీ పై. యం సర్దార్ ఖాన్ పోలీసు మైదానంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీసు సూపర్నింటెండెంటు శ్రీ సి జి. సల్లాన్ స్వాగతం చెప్పారు. డి. ఎస్. పి. శ్రీ ఇ. వి. సుబ్బారావు ఆధ్వర్యాన సాయుధ పోలీసులు సైనికవందనం చేశారు.

1960 జూలైలో పెద్ద వరద వచ్చినప్పుడు పూళ్ళు కరణం శ్రీ కోదండరామయ్య ఎంతో ధైర్యంగా పెక్కుమంది ప్రాణాలు కాపాడినందుగుకు గాను బంగారుపతకం జిల్లా కలక్టరు బహూకరించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీఅల్లూరి బాపినీడు, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ నరహరిశెట్టి సూర్యనారాయణ, సి. ఆర్. రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ఈ సందర్భంలో ప్రసంగించారు

థియోసాఫికల్ హయ్యర్ సెకండరీ స్కూలులో శ్రీ వీరమాంచనేని వెంకటనారాయణ, జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ గరిక పాటి జోగయ్యశర్మ, పురపాలక సంఘంలో చెయిర్మన్ శ్రీ సూర్యనారాయణ, ఏలూరు క్లబ్బులో శ్రీ కలిగర సుబ్రహ్మణ్యం జాతీయ పతాకావిష్కరణ చేశారు.

విజయనగరం

విజయనగరంలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీమతి డి. మహాలక్ష్మమ్మ ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త పతాకావిష్కరణచేశారు ఆ తరువాత జరిగిన పిల్లల సమావేశంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీమతి లింగం సీతాదేవి మిఠాయిలు పంచి పెట్టారు.

డాక్టర్ ఎం. మోహనరావు, శ్రీ ఆదుర్తి సూర్యనారాయణమూర్తి, విజయనగరంరోటరికి బ్బు అధ్యక్షు కార్యదర్శులనాయకత్వాన ఇతర సభ్యులు కలిసి పట్టణంలోని పాలకుల కేంద్రాలలోని 2000 స్కూలు పిల్లలకు పాలు పంచిపెట్టారు. డాక్టర్. రెవరెండ్ రోగర్ సి. కన్నన్ (క్షయ నివారణ కేంద్రం) రోటరీ క్లబ్బు తరపున స్థానిక అనుపత్రులలోని రోగులకు పండ్లు పంచిపెట్టారు

జాతీయ గ్రేడ్ యూనియన్ కాంగ్రెసుకిందివున్న పెక్కు కార్మిక సంఘాలవారు సాయంకాలం సమావేశమైనారు ఆంధ్ర శాఖ అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు ఈ సమావేశంలో ఉపన్యసించారు

గాంధీ గ్రామసౌభాగ్యాశ్రమంలో వస్త్రాలు, పిల్లలకు మిఠాయిలు వృద్ధ కాంగ్రెసు సేవకులు శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి పంచారు.

వాణిజ్య మండలిలో మహారాజా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వసంతరావు వెంకటరావు జాతీయ పతాకం ఎగురవేశారు.

నగరంలో వివిధ పండ్లలో కూడా పతాకోత్సవాలతో స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి.

విజయవాడ

14 వ స్వాతంత్ర్యదినోత్సవంఇక్కడ ఉత్సాహంగా జరిగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాలలోను, కార్యాలయాలలోను పతాకోత్సవాలు జరిగాయి. డివిజనల్ రైల్వేఆఫీసులో పోలీసు సూపరింటెండెంటు శ్రీ పరమేశ్వరన్ పతాకోత్సవం చేశారు.

పిల్లలు రంగురంగుల గుడ్డలు ధరించి తిమపారశాలలో పతాకవందనం చేశారు అన్నిచోట్ల పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు భవనాలమీద విరివిగా పతాకాలు ఎగురవేశారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవం నేడు యిక్కడ వైభవంగా జరిగింది. ముఖ్యవీధులన్నిటినీ జాతీయపతాకంతోరణాలతో అలంకరించారు. విద్యార్థులు, పౌరులు, వివిధ పార్టీలవారు ఆత్యుత్సాహంతో ఉత్సవంలో పాల్గొన్నారు.

వివిధప్రభుత్వ కార్యాలయాలపైనా, సంస్థల భవనాలపైనా జాతీయ పతాకాలను ఎగుర వేశారు. రైల్వేసేవను, యితర ప్రభుత్వ కార్యాలయాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు ప్రకాశం, నెహ్రూ, రంగా విగ్రహాలను పురపాలక సంఘం కనులపండువుగా విద్యుద్దీపాలతో అలంకరించింది. ఎస్. ఆర్. ఆర్. అండ్ సి వి ఆర్. ప్రభుత్వ కళాశాలపై జాతీయ పతాకను విద్యుద్దీపాలతో ఎంతో అందంగా అమర్చారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులో పట్టణ కాంగ్రెస్ సంఘం కార్యాలయంవద్ద ఉదయం 6గంటలకు ప్రభాతభేరితో స్వాతంత్ర్యదినోత్సవం ఆరంభమైంది. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు, కాసనసభ్యుడు అయిన శ్రీ మరుపిళ్ళ చిట్టి కాంగ్రెసు కార్యాలయంపై పతాకను ఆవిష్కరించిన అనంతరం కార్యకర్తలు స్వచ్ఛంద సేవకులు, జాతీయ పతాకములతోను- మేళతాళములతోను ఊరేగింపు జరిపారు. వివిధమండల కాంగ్రెసు కార్యాలయాలపైనా ఆయా మండల అధ్యక్షులు శ్రీమతి బొతిన అచ్చాయమ్మ, శ్రీయుతులు పైడిపాటి అప్పలస్వామి, దళవాయి రామస్వామయ్య, బయన వీరరఘవయ్య, పోతినయల్లయ్య, నందిరాజు శివరామకృష్ణయ్య, శిరిపురపు కోటేశ్వరరావు మహమ్మద్ యూసిన్ సాహెబ్, తెలవర్తి లక్ష్మణరావు, నందిగం కనక సీతారామయ్య జండాలను ఎగురవేశారు

కృష్ణలంకలో కాసనసభ్యుడు శ్రీ కొకాని వెంకటరత్నం, రంగా చౌక్ వద్ద జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, మాచవరంలో శ్రీ కుమారపు వీరాస్వామి, విద్యాధరపురం, కొత్తపేట, నెహ్రూనగర్, మల్లికార్జునపేట, పె

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక సంఘ నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమాపానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్ననిధి సేకరణ కమిటీని విత్తరణ కీలుగైన పిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

12-వ తేదీన చేరిన మొత్తం వివరాలు

(12-8-61 న మనియార్డర్ల ద్వారా పంపబడిన రు 1098-85 ల వివరాలు.)

నాయుడు దశరథ రామిరెడ్డి, నెల్లూరు 116-00
పి. నివాస దివాకర్, కర్నూలు 116-00
చెళ్ళ లక్ష్మీకాంతమ్మ, కళ్ళి పాపు, నాగార్జునసాగర్ డామ్ 116-00
బండి ఆత్మకూరు:
బందిపాటి పాపిరెడ్డి 5-00
చెరుళ్ళ గోవిందురెడ్డి 5-00
శ్రీరాము శివరెడ్డి 5-00
అవుతల వెంకటరెడ్డి 5-00
కాళ్ళిరెడ్డి సుబ్బారెడ్డి 5-00
టి. సి. సుబ్బారాయుడు 2-00
పి. వి. కృష్ణారెడ్డి 2-00
పి. బి. శంకరరెడ్డి, విలేజిగైడు 2-00
శ్రీమన్నారాయణరెడ్డి 2-00
బిత్తా వీరనారాయణసెట్టి 2-00
గండా ఓబయ్య 2-00
కూమిడి రాజేశ్వరయ్య 2-00
వీరాపురం తిమ్మారెడ్డి 2-00
దేవు నారాయణరెడ్డి 2-00
వీర్ రెడ్డి రామిరెడ్డి 2-00
చాకటి చిన్న ఎల్లయ్య 1-00
హోటల్ లింగన్న 1-00
కఱ్ఱంబండి పుసేన్ బాగే 1-00
ఏ. సి. వెంకటరెడ్డి 1-00
టెయిలర్ లింగమూర్తి 1-00
పల్లా పుల్లారెడ్డి 1-00
రెడ్డి పుల్లారెడ్డి 1-00
పాతుల ప్రకాశం 1-00
ఫైర్ ఎలక్ట్రిక్ కంపెనీ, ఎలక్ట్రికల్ డీలర్స్, రాజమండ్రి 25-00
కొండలపూడి మల్లారెడ్డి, పాత్తెపాలెం 25-00
పొన్నూరు అదిశేషారెడ్డి మాచెర్ల వారి పాలెం 25-00
హెచ్ వరాబాబు:
సి. తిరువెంగళాచారి 3-00
పి. కోటేశ్వరరావు 5-00
ఎం. వెంకటరమణయ్య 1-00
ఎం. సుబ్బారావు 1-00
ఆర్. దామోదరన్ 1-00
బి. చలపతి 1-00
కె. శంకర్రావు 1-00
బి. నారాయణరావు 1-00
భక్తుడు 1-00
కపన్‌కుమార్ 1-00
ఆదినారాయణచౌదరి 1-00
పాటిల్ 0-50
పి. కమలజాక్షి 2-00
పి. నాగభూషణ్ రావు 1-00
పి. వెంకయ్య 2-00
మాచ్‌ఖండ్:
నుండపాక బుచ్చి సన్యాసయ్య 1-01
రాజ్యలక్ష్మి 1-01
ఒరటం వెంకటరమణయ్య 1-00
జి. బి. గుప్తా 0-50
ఎం. బి. రామమూర్తి 1-00
జామి సత్యనారాయణ 2-16
వి. రామం 1-00
గణేష్ దాస్ 0-50
కె. రాజారావు 0-50
వి. ఎస్. శర్మ 0-50
వి. ఎస్. రామచంద్రరావు 1-00
వి. బి. ఎస్. రాజన్ 1-00
డి. సూర్యనారాయణ 0-50
ఆర్. తిరుపతిరావు 1-00
బృందావన్ పాహూ 1-00
కె. చిట్టిబాబు దొర 0-50
జి. నరసింహులు 0-50
ఎస్. పూజారి 0-50
జి. పి. బెహరా 0-50
సి. హెచ్. బుచ్చయ్య 0-50
ఎ. ధర్మారావు 1-00
కె. కృష్ణమూర్తి 0-50
వై. సత్యనారాయణ 0-50
బొడ్డపు రామమూర్తి 1-00
డి. త్రినాథరావు 1-00
ఎ. సత్యనారాయణ 1-05
మండపాక జగదాంబ, కటకం 1-01
కృష్ణ కుట్ట 0-50
జడ్. పి. హెచ్. స్కూలు, సరవకోట ఉద్యోగులు
ఎస్. డి. ప్రసాదరావు హెడ్ మాస్టర్, పి. ఎస్. శ్రీనివాసరావు, ఏ. బి. ప్రసాదరావు, ఎస్. ఎస్. ప్రసాదరావు, ఎం. రామలింగశర్మ, ఆర్. పాపారావు, డి. కుమారస్వామి, యం. రామారావు, ఎం. బి. ఎస్. శ్రీరామమూర్తి, ఎం. ఆంజనేయులు, ఎం. దేవరాసు, వి. సీతారామయ్య, పి. వి. ప్రసాదరావు, వై. వాగేశ్వరరావు, జె. వి. రమణమూర్తి (తలా రు 1-00)
పి. పీరేశం కమీషన్ ఏజంట్లు స్టాక్ నిజామాబాదు
నీలా లక్ష్మయ్య గుప్తా 5-00
బిత్తా నారాయణ వికిల్ పుచ్చయ్య, జి. గంగారాం, పి. రమేష్, బత్తే లచ్చన్న, కట్టా రాజశేఖర్ 1-00
కొండప్ప, హిందూపూర్, ఎస్. ఏ. కె. స్వామి పురవకొండ, యడికి సత్యనారాయణసెట్టి, జనరల్ మర్చెంటు అండ్ కమీషన్ ఏజంటు, ఆదూని, అంకా రెడ్డినరసింహారెడ్డి, కొట్టాలగ్రామం, సంతకిల్ మాతారెడ్డి వాగరత్నం, సికింద్రాబాదు, ఆదిలక్ష్మి, కె. వెంకట కొండయ్య. దత్తాపురం, పువ్వుల భ్రమరాంబ, విలిసవల్లి, కొసిన కోటమ్మ, జగ్గలిపేట, దరిశి బాలయ్య సుప్పసన్స్, బెస్తవారిపేట, టి. మల్లప్పల సబ్ పోస్టుమాస్టర్, కొండాపురం, వి. మల్లికార్జునరావు, చిలకలపూడి, కొసిన పిల్రాజు. జగన్నాథపేట, ఆకారపు నాగభూషణం శ్రేష్ఠి, జమ్మల మడుగు కిటు బాయ్మ, రంగసాయిపురం, గౌరీ శంకర్ చిట్ ఫండ్ పర్లాకిమిడి, గోకరాజు రంగరాజు, జువ్వలపాలెం, మసేన సీతారామరాజు, (వి. ఎం) కలిసి పూడి, యార్లగడ్డ పెద్ద వెంకటరెడ్డి, రాయమలుమీరు గ్రామం గుర్రం వెంకటేశ్వర్లు, బండ్లమూడి, ఎన్. విశాకుమ్మ. మహబూబ్‌నగర్, జీవనపల్లి, రాజరాజేశ్వరి, కూళ్ల గ్రామం, ఎం. బి. ఎం. దక్షిణామూర్తి, ఖరగ్ పూరి, కొసిన నందమ్మ జగన్నపేట, కొలకోటి సాంబిరెడ్డి, తిరుపూర్, కృష్ణా జిల్లా, మాచిరాజు నాగేశ్వరరావు, పేరాల, ఆకెళ్ల సూర్యనారాయణ, రాయలి, తూర్పుగోదావరిజిల్లా, కొరుమూరి వెంకట చెన్నమల్లు, రాజమండ్రి, జి. పి. గోవిందప్ప, రాయదుర్గం, పి రాజన్‌రాజు, పోడూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఎం. రామచంద్రరావు, వాల్తేరు, పంజా రంగారావు, బల్లిపాడు, జె. ఆదిశేషులు, బళ్ళారి, కరణం కోటేశ్వరరావు, తాడికొండ, మడుసు సుబ్బారావు, గుంటూరు, కొత్తి మాసు సాంబశివరావు, గుంటూరు, కె. సత్యనారాయణయ్య, హిందూపూర్, సి. ధర్మలింగశాస్త్రి, జడ్ పి. హెచ్. స్కూలు, చిల్లపేట, శ్రీకాళం. బాయ్ అండ్ కంపెనీ, గుంటూరు. (తలా రు 5-00)
రామనాథం వెంకటేశ్వర్లు, కొజ, గుంటూరుజిల్లా 1-00
పంజమూరి చినసుబ్బరాయుడు, రాపెర్ల 1-00
దామెర్ల గోపయ్య, మంగళగిరి 1-00
సీపాల వెంకటప్ప మంగళగిరి 1-00
గుంటూరుజిల్లా 1-00
కంటెన:
జి. సాయి భ్రమరాంబ 1-00
జి. గీతామణి 1-00
బి. విశ్వేశ్వరయ్య 2-00
ఐ. అం[illegible]లు ఒంగోలు 4-00
రఘుపా[illegible]ని [illegible]శ్వరరావు, [illegible] శ్రీకాకుళం 3-33
ఎన్. నరసింహారావు పెనుగంచిప్రోలు 3-00
డి. శ్రీనివాసరావు, అవంతిపూర్ 3-00
వడాలి వెంకటవిశ్వనాథం అనంతపూర్ 3-00
ఐ. రాజగోపాలరావు, రాజపోలు 3-00
డా॥ యు. వి. సీతాపతి, రాజాని 3-00
సి హెచ్. వెంకటేశ్వరావు హిందూపూర్ 3-00
వి. జగన్నాథరావు, ఏలూరు 3-00
ఎస్. నారాయణగజేంద్రబిలాస్, హిందూపూర్ 3-00
నూనె సుబ్బమ్మ, మాసపేట, కడపజిల్లా 2-50
ఎ. వి. రాఘవరావు వుయ్యూరు 2-50
బసిరెడ్డిసుబ్బారెడ్డి, నల్లపురెడ్డిపల్లి 1-16
ఎస్. వీరభద్రయ్య ,, 1-16
ది షాపు ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు 2-16
తిరిగోపుల శంకరయ్యనాయుడు, ఎలక్ట్రిసిటిబోర్డు, కడపజిల్లా 2-10
మద్దుల రామచంద్రమూర్తి భట్టిప్రోలు 2-00
టి. సుబ్బారావు, దుగ్గిరాల, కె. విశాలం, పుల్లలచెరువు కర్నూలుజిల్లా, అనిసెట్టి భాయాపోతేశ్వరరావు, మిడసంద, పశ్చిమ గోదావరిజిల్లా. కల్లూరి పెద్ద వెంకటప్పసెట్టి, పురవకొండ; సి. రామయ్యసెట్టి, ధోన్; కె. నారాయణరెడ్డి, కర్నూలు; ఎం. కె. మూర్తి, అడ్డా; బొన్నలగడ్డ సుబ్బరాయుడు, మూలసాగరం, నందాల్; చిల్లాకుర నరసరెడ్డి, ముదివరిపాలెం; ఎస్. ఎస్. ప్రసాదరావు, జయపూర్; వప్పంగి సత్యనారాయణ, జయపూర్; పోడూరి వెంకటరమణరావు, రాజమండ్రి; బి. గంపస్వామి, పెదబొండపల్లి; బి. రామన్న, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర దేవాలయ కమిటీ ప్రెసిడెంటు, మాసపేట; చటరాసి కోటమ్మ, కంబాలపుచ్చు; ఏగి వీరాస్వామి, తుమ్మపేట; అలపాటి హేమ వెంకటసుబ్బారావు, నడింపల్లి; ఆకూరి పోతరాజు, మువ్వ, కృష్ణజిల్లా; ఎం. లక్ష్మీకాంతిమ్మ, అనంతపురం (తలా రు 2-00)
ఇరికపల్లి రాజయ్య, మానుకోట 1-00
చోడవరపు శేషయ్య, మానుకోట 1-00
మీసాల నారాయణమ్మ 1-00
మిర్తిపోటి సూరమ్మ 1-00
(అడ్రసు స్పష్టంగా లేదు)
మునిపల్లి వెంకటేశ్వర్లు 1-00
వెంకట బలరామకృష్ణ 1-00
తాతారెడ్డి, రాములపాలెం 1-53
పుత్తినూరు నరహరి, నదికైరువాడి 1-50
ఎం. ఉసేవయ్య, కర్నూలు 1-50
వడ్డిన మల్లప్ప, బళ్లారి 1-50
గ్రంథి వీర్రాజు, చాగల్లు 1-25
జె. వీరన్న, తిమ్మనచెర్లి 1-16
పూన అమాత్యరావు నరసన్న పేట 1-16
డి. నాగన్న, గూటి 1-16
లింగాల రామారావు, కేసరపల్లి 1-16
వి. వి. సుబ్బారాయుడు బండి ఆత్మకూరు 1-15
మండాది గోపాలస్వామి పార్వతీపురం 1-10
తిండ్రోతు అప్పలనాయుడు ముఖలింగపురం 1-09
మండి లక్ష్మయ్య, నర్సీపురం 1-05
భానూరి శకుంతలమ్మ 1-03
పసలపూడి సత్యనారాయణ ముమ్మిడివరం 1-01
న్యూ జగన్మోహిని కేశవస్వామిబాయిల్డ్ రాగెస్ అండ్ ఆయిల్ మిల్స్, పసలపూడి సత్యనారాయణ, తిరుపతులు, ముక్తేశ్వరం 1-01
ఎడిబె చక్రపాణిరావు కందియుప్ప 1-01
వలాటి గౌరమ్మ, ఖదక్ పురపిధి కర్నూలు 1-00
చిత్యాల బెదపుల్లయ్య, మురకూడి; కొప్పూగు పులారెడ్డి, సంబటూరు, కమలాపురం; పేదూరి నరసింగరావు, దొంగరగర; టి. నటరాజన్‌పిళ్లై, బండి ఆత్మకూర్; పాటూరు సుబ్రహ్మణ్యం, తాడేపల్లి; వాయి పుల్లారెడ్డి, తాడిపత్రి; జి. రామచంద్రయ్య, లాయ్యకన్నపల్లి; జి. గరువయ్య, ఎల్లర్తి, కర్నూలు; కె. సాధు పాపయ్యరెడ్డి, ముటుకూరుగ్రామం; బజ్జూరి మునిహరి, వర్షపేట; బొమ్మిశెట్టి సుబ్బయ్య, కొప్పూరు; కె. సన్యాసిరాజు, అలమండ; చుండూరు శ్రీరాములుసెట్టి, కొప్పూరు; బి. శేషాచలం, పులగుటూరు; మందలపు చిన్నబ్బి, కందుకూరు; డా॥ ఎం. బసలింగయ్య, ఎల్లర్తి; కొకరపరి సీతారామయ్య, స్వర్ణ; బద్దెంపూడి రంగనాయకులు, బద్దెంపూడి (గ్రామం); మల్లారపు మల్లికార్జునరావు, ఏలూరు; వి. సన్యాసిరావు, కైకరం; ఆనందరావు, వి., ఏలూరు; కొత్తమధు రామయ్యసెట్టి అండ్ సన్స్, బి. కొత్తకోటగార్లసుబ్రమణ్యసెట్టి, బి. కొత్తకోట; బి. అచ్యుతరామరాజు, రాజమండ్రి; దంతులూరి కృష్ణంరాజు, అమనగుంటపూరు గోపాలస్, అనంతపురం; దంతాల పద్మమ్మ, రాజమండ్రి; బూసిని నాగిమలయ్య, రాజోలు; బి. లక్ష్మీనారాయణ, పుంగనూరు; నూరపనేని సాంబశివరావు, గరికపాడు; గోనుగుంట్ల వీరభద్రయ్య, అనంతపురం; ఎం. మల్లమ్మ బాతులపల్లి; చెంగ మువయ్య, జెంకటగిరి టౌన్; ఎం. డి. ఎస్. ఎల్. కె. మరన్‌సింగ్, గాయమూర్; బొల్లి సెట్టి బి నోదలావు, గుంటూరు; అనంత ప్లాంటర్స్ కాఫీవర్క్స్, గుంటూరు, (తలా రు 1-00)
వి. వి. నారాయణమూర్తి, దండిగుంట 0-51
పి. సుబ్రహ్మణ్యన్, హిందూపూరి 0-50
వి, రామాంజనేయులు, హిందూపురం 0-50

నేటి విరాళాలు

మద్రాసు, ఆగస్టు 16: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

కామిశెట్టి బాలశంకరయ్య, గోల్డ్ మర్చెంట్, రాజంపేట 10-00
వడ్డాది ఈశ్వరప్రసాద్, వేగాయమ్మపేట 10-00
కూచి వెంకట సుబ్బారావు, ముంగండ 5-05
యస్. యస్. మూర్తి, కడ్మ, జెడ్చెర్లూర్ 5-00
వాక వంకటేశ్వర రెడ్డి, సూర్యాపేట, కాకినాడ 5-00
జె. సూర్యనారాయణ, రెంటచింతల 3-00
కె. వెంకటరత్నం, రాజోలు 2-00
రాధేశ్యాం, కేఎఫ్ మనోహర్, నిజామాబాద్ 2-50
యు కృష్ణారావు, కొవంగూడెం 1-00
యస్. వెంకట సూర్యనారాయణన్, ముంగండ 1-00
తోకచిమ్మ పరమేశ్వరరావు, ప్రత్తిపాడు 1-00
ఎ. విష్ణురెడ్డి, వామ్రగు 1-00
బల్ల తిమ్మయ్య, పిన పెల్లి, బొబ్బిలి 1-00
శ్రీమతి గాంధీ, ఇర్విన్ రోడ్, న్యూఢిల్లీ 25-00
శ్రీమతి లక్ష్మీనరసమ్మ ఇర్విన్ రోడ్డు, న్యూఢిల్లీ 5-00
శ్రీమతి కంచిభొట్ల సోమిదేవమ్మ కొరుమంచి 3-00
శ్రీమతి కంచిభొట్ల జయలక్ష్మమ్మ కొరుమంచి 3-00
శ్రీమతి ఎద్దనపూడి అన్నపూర్ణ మద్రాసు 1-00
ఎద్దనపూడి సీతారామ 1-00
శ్రీమతి గంటి శేషమ్మ మదాసు 5-00
నిమధన చంద్రశేఖరశాస్త్రిగారు కాళహస్తి 1-00
బి. ఆర్. సోమసుందరం కంపోజిటర్, ఆంధ్రపత్రిక, మద్రాసు 1-01
మెహిద్దీనవాజ్ జంగ్ బహదూర్ నవాబ్, గుజరాత్ గవర్నర్ 100-00
గొట్టిపాటి బ్రహ్మయ్య ఎం. యల్. సి 58-00
ప్రగడ కోటయ్య, ఎం.ఎల్.ఎ 51-00
కె. ఆదికేశవులునాయుడు ఎం. ఎల్. సి 10-00
పెంటల దొరప్ప, అనుపల్లి కళ్యాణదుర్గ్ 10-00
ఒక భక్తుడు, నెల్లూరు 20-00
కె. శ్యామప్రసాద్ రెప్రజెంటేటివ్, ఆస్బెస్టాస్ సీమెంట్ లిమిటెడ్ బోదనూర్ 5-00
జి. వెంకటరెడ్డి, శ్రీ వాగ్దేవీస్వామి దేవస్థానం ట్రస్టీ పులిమద్ది గ్రామం, నంద్యాల తాలూకా 116-00

నేడు 16-8-61 మనియార్డర్ల ద్వారా అందిన మొత్తం 775-67. వీటి వివరాలు రేపు ప్రకటింపబడును.

నేటి మొత్తం	1,238-23
పాత మొత్తం	32,541-39
వెరసి	33,779-62

రాష్ట్రపతి ఆరోగ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 15: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఆరోగ్యం నిన్నటికన్నా బాగా నయమని, రోజు తా వారి ఆరోగ్యపరిస్థితి సంతృప్తికరంగా వున్నదని రాష్ట్రపతి ప్రెస్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. నందా వెల్లడించారు.

ముఖ్య గమనిక

నిధికి మనిఆర్డర్ల ద్వారా విరాళాలను ఈ చిరునామాకే పంపాలి:

శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి ఉద్ధరణ నిధి,
C/o ఆంధ్రపత్రిక,
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

***

కవర్లలో డబ్బుపెట్టి పంపవద్దనికూడా మనవి: ఇది తపాలా శాఖ నియమాలకు విరుద్ధం: పైగా సక్రమంగా అందకపోయే ప్రమాదంకూడా ఉన్నది.

అవిచ్ఛిన్న ఐకమత్య సాధన

(1 వ పేజీ తరువాయి)

ప్రజలంతా ఒకే కుటుంబ సభ్యులలా నివసించాలనే విషయం గుర్తుంచుకోవాలి. సహనభావాన్నీ ఐకమత్యాన్నీ పెంపొందించుకోవాలి. మన మధ్య అవగాహాలు అడ్డుగోడలు సృష్టించే సమస్తాన్నీ కూలద్రోయాలి. 44 కోట్లమంది ప్రజలను సనాతన యుగంనుండి ఆధునిక యుగ ప్రగతి గామాలుగా చేసే బృహత్కార్య క్రమానికి మనం పూనుకున్నాం. ప్రపంచంలోని మరే జాతికీ ఇలాంటి సమస్య ఎదురుకాలేదు. ప్రజలు భాషా, రాష్ట్ర, మత వివాదాలవంటి చిలిపి విషయాలలో తమ శక్తి సామర్థ్యాలను వృధాచేస్తే మనమీ మహత్కార్యాని సాధించలేము.

ప్రజలలో సుఖలాలసత్వం పెరుగుతున్నది ఎంతో కష్టపడిన పని చేయుటలన భవిష్యత్తులో భారతీ అనేక కష్టాల పెగుర్కొనవలసి ఉంటుంది. నిజానికి కష్టాల పెగుర్కొనటమే ప్రగతికి చిహ్నం. కష్టాలు లేకపోతే మన జాతిలో సోమరితనం పెరుగుతుంది. సుఖలాల సత్వాని కలవాటుపడిన ధనవంతులబిడ్డలు ఎందుకూ పనికిరాకుండా పోతుండటమే ఇందుకు నిదర్శనం.

భారతదేశంలోని ప్రజలందరిమధ్యా వారి మతవిశ్వాసాలేమైనా సరే-సమైక్యతను పెంపొందించటమే మన ముందున్న ప్రధానసమస్య.

భారతదేశంలో అనేకమతాలు ఉద్భవించాయి. మరికొన్నిమతాలు ఇతర దేశాలనుండి వచ్చాయి. అయితే అవన్నీ భారతదేశపు మతాలే అయ్యాయి. వాటన్నింటినీ మనం గౌరవించాలి. ఇతరుల మతాలపట్ల గౌరవాదరాలు ప్రదర్శించటం మనకి నాటిది కాదు. ఆశోకుడి కాలంనుండి వస్తున్న సనాతన సంప్రదాయం ఇది. అనాడుదాయిన శిలాస్తంభాలపై వ్రాసిన ఈ పలుకులు ఈ నాటికీ నిలిచిఉన్నాయి. ఈ వారసత్వ సంప్రదాయాన్ని విడనాడి మనం ఈ నాడు కులమత వరాలపేర్లతో వివాదాలను సృష్టించి వెనుకటి యుగానికి తరలిపోవాలా?

పంజాబీసుబాకు హిందీ రక్షాసమితి వ్యతిరేకత్వం

మాస్టర్ తారాసింగ్ దీక్షకు పోటీగా రామేశ్వరానంద్ ప్రాయోపవేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 16:

పంజాబీసుబాకోసం మాస్టర్ తారాసింగ్ ప్రారంభించిన నిరాహారదీక్షకు ప్రతిగా ఆసుబా ఏర్పడకుండా చేయటానికి పంజాబ్ హిందీ రక్షాసమితి అధ్యక్షుడు స్వామి రామేశ్వరానంద్ నేటి వుదయం 8 గంటలకు ఇక్కడ నిరాహారదీక్ష ప్రారంభించారు.

దేశంలో హిందూ సిక్కు సమైక్యతను పెంపొందించటంకూడా తమలక్ష్యమని స్వామిజీ అన్నారు. స్వామిజీకి 71 ఏండ్లు. పాత ఢిల్లీలోని ఆర్య సమాజ మందిరంలో ఏ రీదీక్షను సాగిస్తున్నారు.

దీక్షను వహించటానికి ముందు స్వామిజీ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, పంజాబును ఇంకా చీలదీయాలనే మాస్టర్ తారాసింగ్ పట్టుదలకు నిరసనగానే తామీ దీక్షకు పూనుకొంటున్నట్లు చెప్పారు.

స్వామి రామేశ్వరానంద్ పేరుగాంచిన ఆర్యసమాజనాయకుడు. తమ గురువు ఆశీర్వాదాన్ని, యజ్ఞం నిర్వహిస్తున్న ఇతర సన్యాసుల ఆశీర్వాదాన్ని పొందిన పిదప స్వామిజీ తమ నిరాహారదీక్షను రెండు వేలమంది స్త్రీ పురుషుల సమక్షంలో ప్రారంభించారు. సమాజ్ మందిరం హాలులో దీక్షను సాగిస్తారు. దీక్షాకాలంలో మంచి నీరు మాత్రం సేవిస్తారు.

స్వామి ఆనంద్ స్వయంగా యజ్ఞంలో పాల్గొన్నారు. ఎత్తయిన వేదికపై ఆసీనులైనంతనే అనుచరులు ఆయనను పూలమాలలతో నింపారు. ఆయన వెనుక మహర్షి దయానంద్ చిత్రపటం పెద్దది ఒకటివుంచారు.

ఏవ్యక్తిపైగాని, వర్గంపైగాని ద్వేషంతో తాము ఈదీక్షకు దిగలేదని, పంజాబ్-విభజనకోరే తారాసింగ్ మనస్తత్వానికి నిరసనగానే పూనామని, స్వామి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ఇలా వివరించారు:

"మాస్టర్ తారాసింగ్ తనకోర్కెను సాధించుకోలేకనే, హిందువులు ఆరాధించే పంజాబీసుబాలో జీవించడం దుర్లభం అవుతుంది. పంజాబ్ అనేది హిందువులు, సిక్కులు ఉభయులు వారి సత్వంద్వారా నిర్మించుకున్నట్టిది. ఇరువర్గాలు ప్రశాంతజీవనం సాగించేహక్కు కలిగివున్నారు. పంజాబ్ హిందువులు ఇంతవరకు ప్రభుత్వం తిమపట్ల చూపే సవతితల్లి ధోరణిని సహించివున్నారు. కాని ఇక సహించబోరు. తారాసింగ్‌గనుక పంజాబ్ విభజనకు ప్రాణాలొడ్డితే, పంజాబ్ వికృతిని కొపాడటానికి ఇతరులుకూడా ప్రాణత్యాగం చేయ సంసిద్ధులుగా వున్నారు.

"నేను మరణించినా లేక నన్ను ఇక్కడినుంచి బలవంతంగా గెంటివేసినా, నాస్థానం అక్రమించి దీక్షకొనసాగించే బాధ్యత స్వామి ఆనంద్ భిక్షూజీది."

బెర్లిన్ స్థితి: రష్యన్ సేనానికి పాశ్చాత్య సేనానుల నిరసన

పశ్చిమ బెర్లిన్‌కు సరుకు రవాణా మార్గాలు బంద్ కాగలవని తూర్పుజర్మనీ హెచ్చరిక

బెర్లిన్ (తూర్పుభాగం), ఆగస్టు 16:

అంతర్జర్మనీ వ్యాపారఒడంబడికను పశ్చిమజర్మనీ ఏకనిర్ణయం ద్వారా త్రోసిపుచ్చేటట్లయితే, పశ్చిమజర్మనీనుంచి పడమటి బెర్లిన్‌కు సరుకులరవాణాను జరగనిచ్చేదిలేదని తూర్పు జర్మనీ రాత్రి హెచ్చరించింది.

బెర్లిన్ నగరం తూర్పు, పడమర భాగాలమధ్య సరిహద్దును తూర్పుజర్మనీ మూసివేసినందుకు ప్రతీకారంగా పశ్చిమ జర్మనీ ఈ వ్యాపార ఒడంబడికను రద్దుచేయ తలుస్తున్నట్లు వార్తలు ప్రచురమైనాయి. వాటిని పురస్కరించుకొనే తూర్పు జర్మనీ ఈ హెచ్చరిక చేసింది.

పశ్చిమ జర్మనీతో వ్యాపారం లేకుండా పోయినందున తనకు వచ్చే నష్టమేమీ లేదని కూడా తూర్పు జర్మనీ ప్రభుత్వం చేసిన ప్రకటనలో పేర్కొనబడింది. అయితే నాల్గు రాజ్యాల ఒప్పందంప్రకారం పాశ్చాత్య రాజ్యాలకు గల 'రవాణా' హక్కులు ఏమవుతాయో ఈ ప్రకటనలో ఏమీ లేదు

(పశ్చిమ జర్మనీ నుంచి పడమటి బెర్లిన్‌కు గల మార్గాలన్నీ తూర్పు జర్మనీ (ప్రాంతంగుండా వెడతాయి)

రష్యా సేనానికి నిరసనపత్రం

ఇది ఇట్లా వుండగా, బెర్లిన్‌లోని పాశ్చాత్య సేనానులు ముగ్గురూ, సోవియట్ సేనానికి నిన్న ఒక నిరసనపత్రం సమర్పించారు. తమకు ప్రభుత్వాల ఉత్తరువుల మేరకు అందచేసిన ఈ పత్రంలో వారు, తూర్పుజర్మనీ, బెర్లిన్ రెండు భాగాలమధ్య సరిహద్దును మూసివేయటం నాలుగురాజ్యాల ఒప్పందానికి విరుద్ధమైన 'అక్రమచర్య' అని పేర్కొన్నారు. ఈ రీత్యా తూర్పు జర్మనీ ప్రభుత్వం ప్రజాభిమతాన్ని నిర్లక్ష్యం చేసి, ఉభయ ప్రాంతాలమధ్యా రాకపోకలకు నిరంకుశంగా అవరోధాన్ని ఏర్పరిచిందన్నారు.

ఈ 'అక్రమ చర్య'లద్వారా, నాల్గు రాజ్యాల ఒప్పందానికి విరుద్ధంగా ఏర్పడిన సైనిక దళాలూ, ఇతర దళాలూ బెర్లిన్ తూర్పు భాగాన్ని ఒక సైనిక శిబిరంగా మార్చి వేశాయని కూడా అందులో పేర్కొన్నారు.

పోతే పడమటి బెర్లిన్ అధికారులు తమ 13 వేల పోలీసు బలగాన్ని సర్వ సన్నద్ధతలో వుంచారు. తూర్పు బెర్లిన్ పోలీసులు బ్రాన్‌డెన్‌బర్గ్ గేటువద్ద ముళ్ల తీగెలతో అవరోధాలు ఏర్పరచారు.

(ప్రధానమార్గాలనే కొన్ని ముఖ్యం సరిహద్దు అంతేనీ. మూసివేస్తారనే వదంతులైతే వ్యాపించాయిగాని, అందుకు సన్నాహాలేమీ కనిపించలేదు. కార్లు ఇంకా ఒక భాగంనుంచి మరోభాగానికి వెడుతూనే వున్నాయి.

[illegible]

బారీ అండ్రీ స్కిర్మోస్ మెస్సన్ సే మాస్కోనుంచి తిరిగి వచ్చినతర్వాతి, ప్రధాని అడెనోవర్ నూ, విదేశాంగ మంత్రి బ్రాంటానోనీ కలుసుకోదలిచినట్లు తెలియజేశారు. ఈ సమావేశాలు ఇవ్వాళ లేదట్లో జరగవచ్చునని అనుకొంటున్నారు.

కమ్యూనిజం ఓటమి

ఈనాటి తూర్పు జర్మనీ పరిస్థితే, ప్రపంచంలో కమ్యూనిజం ఎన్నటికీ గెలుపొందదనేందుకూ, యూరపులో అది ఓటమి పొందిందనెందుకూ ప్రజల నిదర్శనమనిఅమెరికావిదేశాంగ సహాయ మంత్రి చెస్టర్ బౌల్స్ వాషింగ్టన్‌లో ఒక చోట ఉపన్యసిస్తూ అన్నారు.

కమ్యూనిస్టుల అధీనంలో వున్న తూర్పు జర్మనీనుంచి రోజూ వేలాది మంది ప్రజ స్వతంత్రమూ, సుస్థిరమూ, సుసంపన్నమూ అయిన పశ్చిమ జర్మనీకి వలస వెడుతూండటమే ఈ సత్యాన్ని చాటుతున్నదని ఆయన అన్నారు.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత అమెరికాకు ఎదురైన అత్యంత ప్రమాదకరమైన సవాల్ ఈనాటి బెర్లిన్‌పంక్షభేమేనని శ్రీ బౌల్స్ అన్నారు. ఈ సవాల్‌ను ఎదుర్కొనటానికి ఒక్కటే మార్గమున్నదనీ, అది పడమటి బెర్లిన్ ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనటమేనని, ఇప్పుడు ఆ పని చేయకపోతే ప్రపంచంలో ఇంకెక్కడా ప్రజలు అమెరికాను విశ్వసించరనీ ఆయన అన్నారు.

డా॥ కె. ఎల్ రావు లోక్‌సభకు పోటీ?

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 13: కేంద్రజల విద్యుత్ సంఘసభ్యుడు, ప్రముఖ ఇంజనీరు అయిన డా॥ కె. ఎల్. రావు వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా విజయవాడ నియోజకవర్గంనుండి లోక్‌సభకు పోటీ చేయవచ్చునని తెలుస్తున్నది. అయితే ఆయన కాంగ్రెసు టికెట్ కోసం దరఖాస్తు పెట్టలేదుకాని పోటీ చేసేందుకు ఆయన అంగీకరిస్తే, కాంగ్రెసు అభ్యర్థిత్వం లభ్యంకోవ[illegible]

ప్రజానురాగం, ఆత్మ సంతృప్తి ప్రధానం; ప్రమోషన్లు కాదు

ఇంజనీర్లకు శ్రీ వెంకటకృష్ణయ్యర్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 14: ఇంజనీర్లు తమ విధులకు ప్రజానురాగం, ఆత్మ సంతృప్తి కొలబద్దగా పెట్టుకోవాలేగాని జీతాలు, ప్రమోషన్లతో ముడిపెట్టరాదని మొన్న సాయంకాలం ఇక్కడ మ్యూజియం హాలులో పబ్లిక్ వర్క్స్‌శాఖ ఆంధ్ర ఇంజనీర్ల సంఘం ఆరవ వార్షికోత్సవ సభను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహా ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ హెచ్చరించారు.

వర్క్స్ రిజిస్టర్లను పూర్తిచేయడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విరసిస్తూ, ఇందువల్ల యిదివరలో ఉద్యోగాలు పోయేపర్యంతం వచ్చేదనీ, యిప్పుడా నిబంధనను అమలుచేస్తే 99% ఇంజనీర్లు ఉద్యోగాలు వదలుకోవలసి వస్తుందన్నారు. మూడేళ్లిపర్యంతం యీ రిజిస్టర్లను ప్రాయనిపక్షంలో డివిజను లున్నాయనీ, దీనివల్ల ఎంతో పని, ఎంత ఖర్చు

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ శ్రావణ శు॥ షష్ఠి 1961 సం॥ ఆగస్టు 17 గురువారం శు॥ షష్ఠి తె. 4-9; చిత్రా ప. 3-12; వర్జ్యం రా. 9-5 ల 10-46 కు. శు॥ సప్తమి ఆగస్టు 18 శుక్రవారం శు॥ సప్తమి తె. 4-28; స్వాతి సా. 4-31; వర్జ్యం రా. 10 15 ల 11-52 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర దుష్ప్రియము తన మనంబున కగు
పొరులకు నవి పేయుదునిది
పరాయణము పరమధర్మపథములు సెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ శ్రావణ శు॥ షష్ఠి
గురువారం

బెర్లిన్

తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ జర్మనీకి జనం వలసరావడం ఇది క్రొత్తకాదు. రెండు జర్మనీలు అన్నవి ఏర్పడినదగ్గర నుంచీ ఇట్లా జరుగుతూనే వుంది. అయితే బెర్లిన్ వ్యవహారాన్ని గురించి, జర్మనీ సమస్య గురించి అగ్రరాజ్యాల మధ్య తిరిగి వాదోపవాదాలు ప్రారంభమై అవి తీవ్రతరం అవుతున్నకొద్దీ ఈ జనంవలస అధికమైపోయింది. పూర్వం వలసపోతున్న జనం రోజువారీ సంఖ్యతో పోల్చి చూస్తే, ఇప్పుడు తూర్పుజర్మనీని వదిలి పశ్చిమ జర్మనీలోను, తూర్పు బెర్లిన్ వదిలి పశ్చిమ బెర్లిన్‌లోను ప్రవేశిస్తున్న జనం సంఖ్య అధికమై కన్పిస్తున్నది.

ఇది ఇట్లా జరగడం తూర్పు జర్మనీకి ఇష్టంలేదు. ఇందుకు రెండు ముఖ్య కారణాలు వున్నాయి. (1) జనం ఇట్లా తూర్పుజర్మనీని వదిలిపోతూ వుంటే అక్కడ తాము సాధిస్తున్న అభివృద్ధినిగురించి, అందువల్ల ప్రజలు పొందుతున్న సౌఖ్యాన్ని గురించి కమ్యూనిస్టులు చెబుతున్న కబుర్లు అబద్ధాలయి పోతాయి (2) ఈ వలసపోవడం ఇట్లా ఇంతఎత్తున ముందుగూడా కొనసాగే పక్షంలో తూర్పుజర్మనీలో పరిశ్రమలను నడిపించేందుకు పొలాల్లో పనిచేసేందుకు కార్మికులు, కర్షకులు తక్కువఅయి పోతారు.

అంతేగాక, పశ్చిమజర్మనీలోను, పశ్చిమ బెర్లిన్‌లోను కార్మికుల వేతనాలు అధికంగా వుంటున్నందువల్ల, జీవనం సుఖతరంగా వుంటున్నందువల్ల తూర్పుజర్మనీనుంచి నిపుణులయిన, సాంకేతికవిజ్ఞానం బాగా కల్గిన వారు పారిపోయి వస్తున్నారు. ఇందువల్ల తూర్పు జర్మనీ పరిశ్రమలు దెబ్బతినగల అవకాశం పూర్తిగా వుంది. ఆ కారణంచేతనే ఇప్పుడు తూర్పుజర్మనీ ఈవలస వెళ్ళే జనాన్ని అటకాయించడానికి సైన్యాన్ని, పోలీసుబలాన్ని వినియోగించి వారి ప్రయాణాలకు ఆటంకాన్ని కల్గిస్తున్నది.

ఇందులో పశ్చిమ జర్మనీ భయపడవలసిన అంశాలు కూడా కొన్నివున్నాయి. తూర్పు జర్మనీ కమ్యూనిస్టుల చేతుల్లో వుంది. అక్కడ గనుక జనాభా అంతా ఈ విధమైన వలసలవల్ల తగ్గిపోతే (ఇందువల్ల పశ్చిమ జర్మనీలో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలలో పనిచేయడానికి మనుష్యులు లభించే మాట నిజమే అయినా) తూర్పు జర్మనీ కమ్యూనిస్టు వార్సా ఒప్పందం దేశాలలో నుంచి జనాన్నిరప్పించి, వారికి తూర్పు జర్మనీలో ఆశ్రయం కల్పించవచ్చు. ఇప్పుడుపోలేదు, చెకోస్లవేకియా మొదలైన దేశాలలో జర్మన్‌లు చాలా మంది వున్నారు. వారికి తూర్పు జర్మనీలో అధినివేశాలు ఏర్పాటు చేయవచ్చు. ఇది స్వతంత్రరాజ్యాలకు సమ్మతం అయ్యే విషయం కాదు. ముఖ్యంగా పశ్చిమ జర్మనీకి కూడా ఇది ఇట్లా జరగడం ఇష్టం లేదు.

అందువల్ల ఈ వలసను ఏదో ఒక పద్ధతిలో హద్దులలో పెట్టుకోనిపక్షంలో, జర్మని సమస్య ఇప్పటికన్నా తీవ్రతరం అవుతుంది. అట్లా అని తూర్పుజర్మనీ నుంచి వస్తున్న జనానికి ఆశ్రయం ఇవ్వక, వారిని తూర్పు జర్మనీ నుంచి ఇవతలకు రానీయని పద్ధతులను అనుసరించే పక్షంలో అక్కడి జనం విసిగి, 1953 లో లాగా తూర్పుజర్మనీలో తిరిగి తిరుగుబాటుకు సన్నద్ధులు కావచ్చు; తిరుగుబాటు చేయవచ్చు. కాని అందువల్ల, ఈ సమస్య పరిష్కారం కాదు. 1953 లో పరిష్కారంకాలేదు. రష్యా చేయిచేసుకొని అప్పుడు ఆ విప్లవాన్ని అణిచివేసింది. పశ్చిమ రాజ్యాలు కల్పించుకోలేదు. కల్పించుకుంటే యుద్ధమే సని అందరికీ తెలుసు. ఇప్పుడు కూడా పరిస్థితి అందుకు భిన్నం ఏమీ కాదు. కాబట్టి ఈసమస్య ఏవిధంగా చూసినా జటిలంగా వుంది.

ఇప్పుడు తూర్పు బెర్లిన్‌లో కమ్యూనిస్టులకు సహాయంగా రష్యా సైన్యాలు నిలుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటు పశ్చిమ బెర్లిన్‌లోని పాశ్చాత్య రాజ్యాల సైన్యాలు కూడా సర్వసన్నద్ధం అవుతున్నాయి. అయితే, ఇక్కడ యుద్ధానికి దారితీస్తున్న పరిస్థితి ఏమీ లేదు. తూర్పు జర్మన్ అధికారులు పాశ్చాత్య రాజ్యాల హక్కులకు, వారి సైన్యం, మనుష్యుల రాకపోకలకు ఆటంకాలు ఏమీ కల్పించడం లేదు. తూర్పు జర్మనీనుంచి పశ్చిమ జర్మనీలో, లేక తూర్పు బెర్లిన్ నుంచి పశ్చిమ బెర్లిన్‌లో ప్రవేశిస్తున్న వ్యక్తులను మాత్రమే అరికట్టుతున్నది. అయితే ఇది తీవ్రవిద్రేకాలకు సంబంధించిన విషయం గనుక అటు నాయకులు, ఇటు నాయకులు కూడా జాగ్రత్తతో వ్యవహరించవలసి వుంటుంది. ఈ వలస సమస్యను ఏదో పద్ధతిలో పరిష్కారం చేసుకోవలసివుంటుంది. ఇందుకు అటు తూర్పు జర్మనీ, ఇటు పశ్చిమ జర్మనీ ప్రతినిధులు, అగ్రరాజ్యాల ప్రతినిధులు కూర్చొని ఒక కొటాపద్ధతిని, రెండు వైపులకు పనికివచ్చే విధంగా (ఎందుచేతనంటే పశ్చిమ జర్మనీనుంచి తూర్పు జర్మనీకికూడా జనం వలస రావడంవుంది) ఏర్పాటు చేసుకొనడం మంచింది. అట్లా కానిపక్షంలో అసలే జటిలంగా వున్న జర్మన్, బెర్లిన్ సమస్యలు మరీ జటిలం అయిపోయే ప్రమాదం వుంది.

మద్రాసుకు ముఖ్యమంత్రి, పబ్లిక్‌వర్క్స్ మంత్రి రాక

మద్రాసు, ఆగస్టు 16: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేటి ఉదయం విమానంలో హైదరాబాదునుంచి ఇక్కడికి వచ్చారు. చిత్తూరుకు ప్రయాణమై వెళ్ళేముందు, మధ్యాహ్నం, అడయారుకు వెళ్లి ఆంధ్రపత్రిక సంపాదకులు శాసన పరిషత్ సభ్యులు అయిన శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారిని కలుసుకుని గంటసేపు మాట్లాడారు. పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి రేపు తిరిగి మద్రాసు వస్తారు.

సంపాదకీయం

పార్లమెంట్ కాంగ్రెసుపార్టీ ఉపనాయకుని సమస్య

రాజకీయ ప్రతినిధి

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యవర్గం పార్టీ ఉపనాయకపదవిని ఇంతగా తక్కువచేస్తుందని, రాజకీయ పరిశీలకులలో నిత్యశేరికీతులుకూడా వూహించలేదు. పార్టీ సర్వసభ్య సమావేశంలో ఏదో కొంత విమర్శతర్వాత కార్యవర్గ సూచనను ఆమోదించడం సంభవిస్తే, ఈ పదవికోసమని శ్రీ మొరార్జీదేశాయ్‌లేదా శ్రీ జగ్జీవనరాం పోటీపడడం అనవసరం. నిజం చెప్పాలంటే, పార్టీలో అతి తక్కువవారుకూడా ఈ పదవీస్వీకరణకు తిటపటాయించవచ్చు.

కిందటి పార్లమెంటు సమావేశంలో పార్టీ ఉపనాయకుని ఎన్నిక గురించి ఏర్పడిన తీవ్రవాదంవల్ల కార్యవర్గం కిష్టమైన సమస్యనే ఎదుర్కొన్నది కాని, దాని పరిష్కారప్రయత్నంలో హాస్యాస్పదమైన ధోరణిని అవలంబించింది. ఇద్దరు ఉపనాయకులు వుండాలని అది చేసిన నిర్ణయాన్ని అర్థం చేసుకోవచ్చుకాని, పార్టీ నాయకులు లేనప్పుడు ఆయన బాధ్యతలను పీఠిద్దరూ నిర్వహించవలసడం, శాసనసభకు ఉపసభాపతిని ఎన్నుకొని, సభాపతి లేనప్పుడు ఆయన సభ్యాన్యతుతి వహించవలని చెప్పినట్లుగా వుంది. ఇకతకంలె అసలీ పదవిని రద్దుచేసే బాగుండేది.

కిందటి పార్లమెంటుసమావేశాల్లో, పార్టీలోని అగ్రనాయకులు ఇద్దరు ఈ పదవికి పోటీలో బలబలాలు తేల్చుకోదలచారు. అప్పటి పరిస్థితుల్లో శ్రీ నెహ్రూ తన అభిప్రాయాన్ని ఈషన్మాత్రమైనా సూచించక పోవడంతో దీనికి మరింత క్లిష్టరూపం ఏర్పడింది. పదవులనుంచి రక్షణ సమస్యకు అంతగా చివరకు ప్రత్యర్థులిద్దరూ శ్రద్ధ చూపలేదని అంగీకరించారు.

వదలు అనేవి తప్పనిసరి అని, వాని వల్ల భూసారం పెరగవచ్చునే నమ్మకం బహుశా విశేషంగా వుంటున్నందున కాబోలు, ఆనకట్టల డిజైనుల తయారీలో వరదల నివారణ చర్యలకు తక్కువ ప్రాధాన్యమిస్తూవచ్చారు. కొన్ని ప్రాజెక్టులకు ఆరంభదశలో వరద నీరును ఒక్కటే అవకాశమిచ్చారు కాని అతర్వాత ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి అవసరాలకు వీనిని కొదవడం జరిగింది.

అదనపు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సౌకర్యాలకోసమని, వరదల రక్షణను ఎంతగా కాదన్నాదీ, హీరాకుడ్ ఆనకట్ట పథకంలో సుస్పష్టమైంది. మట్టంనుంచి రిజర్వాయరు ఎత్తు 630 అడుగులు. ఇందులో 590 అడుగులు ఇరిగేషనుకు, విద్యుచ్ఛక్తికి అని అదిలో ఉద్దేశించారు. కాని అతర్వాతి ఒక పవర్ హౌస్‌ను నిర్మింపడలచి, వరదనీటికి మిగిల్చే మట్టాన్ని 40 అడుగులనుంచి 32 అడుగులకు తగ్గించారు. ఈ పవర్ హౌస్ విస్తరణకుగాను దానిలో మరొక అయిదు అడుగులను కూడా ఈ మధ్యనే తగ్గించారు.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

రాష్ట్రంలో హత్యా నేరాల పెరుగుదల

పంచాయతీ ఎన్నికలు కొంత కారణమని ముఖ్యమంత్రి భావం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 16: పంచాయతీ ఎన్నికల ఫలితముగా కక్షలు ఏర్పడి హత్యలు ఎక్కువ అవుటకు కారణముగా వున్నదని మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు శాసన పరిషత్‌లో చెప్పారు.

శ్రీ పి. ఎస్. రామమూర్తి ప్రశ్నకు లిఖితముగా సమాధానమిస్తూ హత్యలు మునుపటి తిమ్మనేరాలు తగ్గుముఖములో వున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. 1960 జనవరి 1 నుండి జూలై 31 వరకు 491 హత్యలు జరిగాయనీ ఆకితిము సంవత్సరం ఇదే కాలంలో 440 హత్యలే సమోదు అయ్యాయనీ చెప్పారు.

"హత్యల పెరుగుదలను అరికట్టటం సాధ్యముగాదు. చాల హత్యలు అకస్మాత్తుగా వచ్చే పోట్లాటలు, స్త్రీ కోసమో, ధనముకోసమో జరుగుతూ వుండటమే కారణము. పంచాయతీఎన్నికలవలనకూడా కక్షలు ఏర్పడి హత్యలు అధికము అవుటకు అవకాశము ఏర్పడింది. కక్షలు ఏర్పడిన ప్రాంతములో సామరస్య సాధనకు వెంటనే చర్యలు తీసుకుంటున్నారు." అని ముఖ్యమంత్రి సమాధానములో తెలియజేశారు.

పంచాయతీ సొమ్ము చెలింపులో జాప్యం

ఖమ్మంజిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు చిక్కు

ఖమ్మం, ఆగస్టు 14: గ్రామ పంచాయతీలకు ప్రభుత్వంనుంచి రావలసిన లోకల్ సెస్సు వాటాధనం, 1960-61 తాలూకుది, సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఈ జిల్లాలో ఇంకా అందలేదనీ, ఇది సకాలానికి అందుతూ వుండక పోవడంవల్ల గ్రామపంచాయతీల నిర్మాణ కార్యక్రమాలు చురుకుగా కొనసాగించే వీలులేకుండా పోతున్నదనీ ప్రముఖ గ్రామ పంచాయతీ అధ్యక్షులు ద్వారా తెలియవస్తున్నది. ఆలస్యానికి కారణం ఏమిటో ఎవ్వరూ విడమరిచి చెప్పడం లేదట.

ఇదే విధంగా ఈ జిల్లాలోని కొన్ని గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం అందవలసిన జనాభా నిష్పత్తి (తలసరిని 25 నయాపైసల) గ్రాంటుకూడా ఇప్పటి వరకు అందలేదట. స్వ. వి.)

అమెరికన్ హెలికాప్టర్ విమానాల కొనుగోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: భారతదేశం అమెరికావద్ద హెలికాప్టర్ విమానాలు కొన్నదని రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. ఎన్ని కొన్నదీ మాత్రం రక్షణమంత్రి తెలియజేయలేదు.

జయప్రదంగాజరుగుతున్న హానోవర్ ప్రదర్శనలు

ఈ ఏడాది హానోవర్‌లో 10 రోజుల పాటు జరిగిన వస్తుప్రదర్శన ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఎలా వున్నదీ మళ్ళీ ఒకసారి ఋజువుచేసింది సాంకేతికంగా ప్రపంచంలో ఎంత అభివృద్ధి సాధిస్తున్నదీ కళ్ళకు కట్టినట్లయింది. 5120 మంది ఉత్పత్తిదారులు తమ సరుకులు, వస్తువులు ఈ ప్రదర్శనకు పంపారు. వీరిలో 1015 మంది విదేశాలకు చెందినవారు. చేతిగడియారాలు, విద్యుత్పరికరాలు, కళ్ళజోళ్లు సహా సమస్తమయినవి ఈ ప్రదర్శనలో ఉంచారు.

ప్రేక్షకులను ఈసారిప్రదర్శనమరింత ఎక్కువగా ఆకర్షించింది. అంతేగాదు; ఆసెకమంది కొనుగోలుదారులు. అంటే వర్తకులు-కూడా వచ్చారు. 30 దేశాల నుంచి 47 ప్రతినిధివర్గాలవచ్చి వాణిజ్య వస్తుప్రదర్శనలో పాల్గొన్నాయి చాలా సందర్భాలలో మంత్రులు లేదా ప్రముఖ రాజకీయవేత్తలు ఆయా ప్రతినిధివర్గాలకు అధ్వర్యం వహించారు.

ఇక డ్యూయిస్‌మార్క్ విలువ ఎక్కువ కావడంవల్ల, దాని ఫలితాల పట్ల, భిన్నాభిప్రాయాలు వెలుబుచ్చడం జరిగింది. ఇది వివిధశాఖల మధ్య పోటీ వున్నందునా, ప్రదర్శనలో పలువర్గాలు వుండనందున తెప్పనిసరిఅయింది. జర్మన్ సరుకులపట్ల విదేశాలలో ఆసక్తి వున్నట్లు, మంచిగిరాకీకూడా వున్నట్లు, అడకొలలనుంచివచ్చిన ప్రేక్షకులు తెలిపారు. ఇక ఈ ప్రదర్శన కాలంలో సంప్రతింపులు, చేరికారాలు, చాలా గట్టిగా మంచిపాటితో సాగాయి. అయితే ఈ డ్యూయిస్ మార్క్ విలువ హెచ్చింపుకు అసమ్మతి తెలిపిన పరిశ్రమలలో పేర్కొనదగినవి ఇవి: గడియారాలు, లోహాలు, రేడియో-టెలివిజన్, ఆభరణాలు, పరికరాలు.

అసలు ఈ ప్రదర్శన మొదటిరోజు నుంచే అమ్మకాలకు సంబంధించిన చర్చలు జోరుగా సాగాయి. చివరిదాకా పరిస్థితి ఇలాగే వున్నది. అయితే ధరలు మాత్రం నిలకడగానే వుండటం ఒక విశేషత. ఏవో బహుకొద్ది వస్తువులకే ధరలు పెరిగాయి. కాని ఆఫీసు పరికరాల ధరలు తగ్గాయి, బట్వాడాకాలంగురించి ఎక్కువ పట్టుదల వహించడం ఈ చేరసాంలలో గమనార్హం. కొందరు విదేశీ వర్తకులు బాగా లాభం పొందారంటే, అందుకు కారణం వారు త్వరలో సరకు బట్వాడా చేయగలమని హామీ లివ్వడమే. యంత్రాలు, పరికరాలు, తాళాలు, ఫిట్టింగులు, మెదళ్లనవాటి విషయంలో ఇది ఋజువయింది.

ఇదివరకు మోస్తరుగానే ఈ ఏడు కూడా విదేశీ ప్రేక్షకులు చాలామంది వచ్చారు. 95 దేశాలనుంచి కనుగోలుదారులు వచ్చారు. నెదర్లాండ్స్, డెన్మార్క్, ఫ్రాన్సు, స్వీడన్, బెల్జియం, ఆస్ట్రియాలు ఈ సందర్భంలో ప్రత్యేకించి చెప్పదగినవి.

విదేశీ ప్రేక్షకులు కనబరచిన ఆసక్తి పట్ల జర్మన్ వస్తుప్రదర్శకులు సంతృప్తి కనబరచినా, మధ్య, దక్షిణ, అమెరికన్ దేశాలలోని వాణిజ్యవర్గాలవారు అంతగా పాల్గొనలేదని గడియారాలు, లోహాలు, ఆభరణాలు, వీటికి సంబంధించిన జర్మన్ పారిశ్రామికవేత్తలు భావించారు. దిగుమతి లైసెన్సులు చాలినన్ని ఇవ్వకపోవడంవల్లను, కోటా పద్ధతి చిక్కులవల్లను, ఇలా జరిగి వుండవచ్చని అనుకున్నారు.

మార్కెట్ పరిశోధన సమితి దర్యాప్తుల ఫలితంగా, ఈ ప్రదర్శనకువచ్చిన ప్రేక్షకులలో 80 వంతులమంది యూరప్‌లోనుంచి, 20 వంతులమంది ఇతర దేశాలనుంచి, వచ్చినట్లు తేలింది. ఈ విదేశీ ప్రేక్షకులలో 75 శాతంకొన్ని ప్రత్యేకమయిన సరుకుల, వస్తువులపట్ల ఆసక్తి కనబరచారు. తతిమావారు అన్నిటినీ పూరికే చూసినట్లుగా తిరిగారు. ఈ వచ్చినవాళ్ళలో పదమందికిపైగా పాతిరేరగాళ్లే.

హానోవర్ వస్తుప్రదర్శనలో స్థలం కోసం విదేశీసంస్థలు బాగా పోటీపడుతున్నట్లు నిర్ధారణఅయింది. అందుకనే వచ్చేసంవత్సరం స్థలవిస్తరణ పథకాలు సిద్ధమయాయి. అప్పుడే దరఖాస్తులుకూడా వచ్చిపడుతున్నాయి.

సైన్సు, ఇంజనీరింగు. ఈ రెండింటి ప్రతినిధుల సమావేశస్థలంగా హానోవర్ ప్రదర్శన మరొకసారి పేరుతెచ్చుకుంది. ఇది సాంకేతికాభివృద్ధి, ఆకర్షణీయమైన వస్తువులు మూలంగా జరిగేదే కాదు.

ఈ సమావేశాలలో పాల్గొన్నవారు వాణిజ్య విషయాలు చేరాలు, గురించే కాక, సమయం, వృథాకాకుండా పరిశ్రమలను ఎలా ఆధునికీకరణం చేయడమా అనికూడా తీవ్రంగా చర్చించారు. వివిధ యంత్రాలు, పరికరాలు, వగయిరా శ్రద్ధగా పరిశీలించారు. మెకానికల్ ఇంజనీరింగు, ఎలక్ట్రికల్, ఆఫీసు పరికరాలు, పనిముట్లు, వీటి ప్రదర్శనల విషయంలో ఇది ప్రత్యేకించి గమనించవచ్చు, ఇంతకూ ఈ ఏటి ప్రదర్శన అత్యుత్తమైనదని, ఇటీవలి కాలంలో ఇటువంటిది నిర్వహించలేదని గడియారాలు, పనిముట్లు, ఆఫీసు పరికరాలు, తాలూకు పరిశ్రమలు తమ నివేదికలలో పేర్కొన్నాయి.

నార్త్ అమెరికన్ ఎకనమిక్ కాంగ్రెసు అమెరికా, కెనడాలనుంచి 180 మంది నిపుణులను, యూరప్ నుంచి ఆసక్తిగల 150 మందిని ముఖ్యంగా పశ్చిమ జర్మనీనుంచి తీసుకొచ్చింది. ఉత్తర అమెరికా-యూరప్‌లకు సంబంధించిన ఉమ్మడి ఆర్థిక సమస్యలపై ఎక్కువగా వీరు చర్చలు జరిపారు. మే 5, 6, లలో పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రి, శ్రీ హాల్డైస్, కెనడా రాయబారి శ్రీ రీడ్, ప్రభృతులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారంటే దీని ప్రాముఖ్యం తెలుసుకోవచ్చు. ఉత్తర అమెరికా-ఐరోపాల మధ్య ఇతోధిక ఆర్థిక సహకారంకోసం చేయబడిన ప్రతిపాదనలు, ప్రసంగాలు, ముమ్మరంగు కార్యరూపం దాల్చగలవని ఆశించవచ్చు.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

దేశభాష లన్నిటికి దేవనాగరి లిపి

ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రశంస

హైదరాబాదు, ఆగస్టు 14: దేశభాషలన్నింటికీ దేవనాగరి లిపి పెడితే దేశంలోని ఒకరి భాషను మరొకరు నేర్చుకోవడానికి, దేశైక్యత పెంపొందడానికి తోడ్పడగలదని ముఖ్యమంత్రులు సభవారు దేవనాగరి లిపిని పెటాలని తీర్మానించారని ఇది సముచితమైన నిర్ణయమేనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఇవాళ పత్రికావిలేకరులతో అన్నారు.

ముద్రణా లేఖిని, అచ్చు మున్నగు ఇతర సమస్యలకుకూడా ఇంగువల్ల కొత్త పరిశోధనలకు, అభివృద్ధికి కొన్ని సౌలభ్యము సంభవమని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ విషయమై ఒక ప్రకటనచేస్తూ దేశభాషలన్నింటికి ఒకలిపి వుండాలని అది దేవనాగరి కావాలని ముఖ్యమంత్రులసభలో చేసిన నిర్ణయం వింతగా వున్నదనీ, భాషాదివాదులను తగ్గించుటకు ఒదులు ఈ నిర్ణయం మరింత వాటిని రెచ్చగొట్టగలదనీ తమ అభిప్రాయ మన్నారు. భారతదేశము యొక్క ఔన్నత్యము 'వైవిధ్యములో ఏకత్వము గోచరిమ కొనుటమేనని' శ్రీ అరవిందఘోష్ చెప్పినమాటను గమనించాలన్నారు

నాగేశ్వర శిశువిహార్

మొదటి అంతస్థు ఆవిష్కరణోత్సవం

మద్రాసు, ఆగస్టు 15: 'నాగేశ్వరపురం (మైలాపూర్)లోని 'నాగేశ్వర శిశువిహార్' భవనంలోని మొదటి అంతస్థును నేటిఉదయం 9 గంటలకు శ్రీమతి కొమాక్షమ్మగారు ఆవిష్కరించారు.

నాగేశ్వర శిశువిహార్‌ను 5 విశ్వ క్షేత్రం శ్రీమతి కాశీనాథుని రామాయమ్మగారి భూరివిగా 5 రు. 5000 తోనూ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారిచ్చిన నిధితోనూ నాపించారు. నేడు శిశువిహార్‌లో 1, 2, 3 తరగతులు ప్రారంభించారు. 150 మంది పిల్లలు ఇక్కడ చదువు నేర్చుకుంటున్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనాలను కూడా ఏర్పాటుచేశారు.

ఈ మొదటి అంతస్తు నిర్మాణానికి మెస్సర్స్ అమ్మతాంజన్ (లిమిటెడ్) వారు రు. 5000 విరాళాలిచ్చారు. మరో అంత నిధినికేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు ఇచ్చింది. ఆంధ్రమహిళా సభ ఆవరణలో పతాకవందనం జరిగాక ఆవిష్కరణోత్సవం జరిగింది.

ఎస్. కె. పి. డి. పాఠశాలలో స్వాతంత్ర్యోత్సవం

మద్రాసు, ఆగస్టు 15: శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థాన యాజమాన్య మండలి బాలుర ప్రాథమిక పాఠశాలయందు (శ్రీ పల్లా అపరంజిశ్రేష్టి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. అధ్యక్షులు జాతీయపతాక వందన చేశారు. కిశోర వీరులు వందన సమర్పణ గావించారు. ఐకమత్యము, సంఘీభావము, సమానము, క్రమశిక్షణ మున్నగు విషయములను గురించి అధ్యక్షులు ప్రసంగించారు. జాతీయ గీతముతో సభముగిసింది.

మద్రాసు వార్తలు:

నవంబరు 15 కల్లా కాంగ్రెసు అభ్యర్థుల జాబితా వెల్లడి

మద్రాస్, ఆగస్టు 13: వచ్చే ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితా నవంబరు 15 కల్లా పూర్తి అవుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు సూచించారు.

వివిధ రాష్ట్రాలనుండి జాబితాలు సెప్టెంబరు 15 కు చేరగలవనీ వాని పరిశీలనకు రెండువారాలు పట్టవచ్చునని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ జాబితాలు పంపాయని తెలియజేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 25 న పశ్చిమ బెంగాల్ అభ్యర్థుల జాబితాను పరిశీలించుటకు సమావేశమవుతుందని చెప్పారు. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను మధుర సమావేశములో ఆమోదిస్తారని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

తమిళనాడు నుంచి 500 దరఖాస్తులు

సాధారణ ఎన్నికల్లో మద్రాసు రాష్ట్రములోని 206 శాసనసభ, 41 పార్లమెంటు స్థానాలకు పోటీచేసే నిమిత్తము దాదాపు 500 దరఖాస్తులు కాంగ్రెసుటిక్కెట్లకోసముఅందాయి.

తమిళనాడు కాంగ్రెసు ఎన్నికల సంఘం నేడు ఇక్కడ శ్రీ ఓ. వి. అలగేశన్ అధ్యక్షతన సమావేశమై ఆగస్టు 23 న మద్రాసులో జిల్లా పర్యవేక్షకుల సమావేశము జరపాలని నిశ్చయించారు. సెప్టెంబరు 1 నుంచి 15 వరకు పర్యవేక్షకులు వివిధ నియోజకవర్గాలలో పర్యటించి మండల కాంగ్రెసు సంఘాల అభిప్రాయాలను తెలుసుకుంటారు.

రష్యన్ పత్రికా రచయితలకు విందు

భారత ప్రభుత్వ డిప్యూటీ ప్రిన్సిపల్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసరు శ్రీ సురిందర్ సింగ్ శనివారంరాత్రి రష్యన్ పత్రికా రచయితలు (సోవియటులు పెదాన్యూక్ (యూక్రేనియన్ జర్నలిస్టుల సమితి అధ్యక్షుడు), శ్రీ వి. ఎస్. బోర్ కూర్కావ్ (సోవిత్ స్కాయా పెచాట్ పత్రిక సంపాదకుడు) గౌరవార్థము విందు చేశారు. విందుకు వచ్చిన వారిలో సమగములోని పత్రికా రచయితలు, ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వున్నారు.

లోక్‌సభకు సుబ్రహ్మణ్యం దరఖాస్తు

కోయంబుత్తూరు జిల్లాలోని అయిదు పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఏదో ఒకదానినుండి లోక్‌సభకు పోటీచేయవలచినట్టు మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలిపినాడు కాంగ్రెసుకు దరఖాస్తు పంపారు. ఈ అయిదు స్థానాలకు 11 మంది దరఖాస్తులు పంపినట్లు కోయంబుత్తూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

లేఖలు

ఎస్. ఎస్. ఎల్. సి తెలుగు పద్యములు

ఆర్యా, 1961-62 సం॥ల ఎస్. ఎస్. ఎల్. సి తెలుగు పార్యగ్రంథమున "పరిదేవనము" అను పాఠమునందు కంఠస్థము చేయవలసిన పద్యములేవియో తెలియుట లేదు. పరిదేవనమునందు 5, 6 పద్యములు కంఠస్థము చేయవలెనని పాఠ్యగ్రంథము ముందరనున్నది. మరల పాఠ్యగ్రంథమందు 8, 9 పద్యములు కంఠస్థము చేయవలెనని యున్నది. అవి రెండును కలిపి 8వ పంక్తులు 5, 6 పద్యములు కలిపి 8 పంక్తులు కాని కంఠస్థము చేయవలసిన పద్యములు యను పటికయందు 12 పంక్తులని వ్రాసిరి. అందుచే దీనిసుతీంచి మాకు వెంటనే "పరిదేవనము" నందలి కంఠస్థము చేయవలసిన పద్యములు లేవియో పేరుగా తెలియజేయమని మనవిచేయుచున్నాను.

(వెంటపాడు) కోట్ల వెంకట్రావు.

* * *

కొత్తచెరువు సమితి ఉపాధ్యాయులు

ఆర్యా, కొత్తచెరువు పంచాయితీ సమితి యేర్పడి దాదాపు ఒక సంవత్సర కాలమైనది. నాటినుండి ఉపాధ్యాయులకు సరిగా నెలనెలజీతములు అందలేదు. యిప్పుడు వారికి 5 6 నెలలనుండి బొత్తిగా జీతములు అందక వారి కుటుంబములు అల్లాడి పోవుచున్నవి. ఇంకను ఆగస్టు, సెప్టెంబరు నెలలలో కూడ వారికి జీతములు వచ్చునూహచనలు కనుపించలేదు. ఉపాధ్యాయులకు ఉత్సాహము బొత్తిగా సన్నించిపోయి స్కూళ్ళలో విద్యప్రస్తుంభించే పరిస్థితి యేర్పడినది.

ఈ విషయము ఇటుండగా దుర్భిక్ష కాలములో ఆధిక మానమన్నట్లు ఈ సమితివారు పిచ్చుకులేకుండ ఉపాధ్యాయులను ఈ మూలనుండి ఇంకొక మూలకు ట్రాన్స్ఫరు చేయుచున్నారు. వారి చేతులలో ఒకనయాపైసా కూడ లేని సందర్భములో వారి కుటుంబములు మార్పు చేసిన చోటికి తీసుకొనిపోవుటకు సాధ్యపడక, వారు ఒకచోట వారి ఆలుబిడ్డలు ఒకచోట అష్టకష్టముల పాలవుచున్నారు. ఈ విషయముపై అధికారులు బొత్తిగా గమనించిన పాపాన పోలేదు. కాబట్టి ప్రభుత్వమువారు ఈ సమితి ఉపాధ్యాయుల కడగండ్లను బాపుటకు కృషి చేయుదురని హృదయపూర్వకముగా కోరుచున్నాను.

(తిలమర్ల)—సి. తిమ్మారెడ్డి

* * *

ఇప్పుడే శిసు వసూళ్లు

ఆర్యా, శిస్తువసూళ్లు విషయంగా రెవిన్యూ అధికారులు అనుసరిస్తున్న విధానము విడ్డూరంగా తోస్తున్నది. 1370 వ ఫసలీ వసూళ్లు సకాలములో డిసెంబరులోచేయక జూలై ఆగస్టు నెలల్లో తీవ్రచర్యలతో వసూలుకు దిగడం చాలా శోచనీయం 1370 గడచినా మరో 4 నెలలకు 1371 వ ఫసలీ వసూళ్ళకు వస్తూ వుండగా, శిసు వసూళ్లు ఈనెలలో జరగడం చిత్రతిలోనే వుండడమో. వర్షాభావంతో తికమకలుపడే రైతుకు, పైగా ఈప్రాంతాలలో 0-3-0 కూడా ఫలితం అబ్బని రైతుకు, శిస్తుమాఫీలు వగైరా సౌకర్యాలు కల్గించడానికి జాగుచేస్తూ, రిమినవసతో సేగావచ్చు, తీరా పంటలు పే



బందరు నేషనల్ కాలేజి స్వర్ణోత్సవ సందర్భంలో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ఉపన్యసిస్తున్నారు.

జాతీయభావం ఐకమత్యాభివృద్ధి స్వాతంత్ర్యానికి శ్రీరామరక్ష

ప్రజానీకానికి నాయకుల ఉద్బోధ: ఆసేతు హిమాచలము వైభవంగా స్వాతంత్ర్యోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 15:

స్వాతంత్ర్యదినోత్సవ 14 వ వార్షికోత్సవం నేడు ప్రభాత భేరీలు, ఉత్సవాలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడోత్సవాలు, సభలు మున్నగు కార్యక్రమాలు మహోత్సాహంగా దేశమంతటా జరిగింది.

అంకాలేశ్వర్, కాంబేలలో నూనెఉత్పత్తికూడ నేడే ప్రారంభమైంది.

దేశంలోని అనేక ప్రాంతాలలో వాన కురిసినా ప్రజలు వేలాదిగా ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగిన ప్రధాన ఉత్సవంలో ఎఱ్ఱకోటపై ప్రధాని నెహ్రూ జాతీయ పతాకను వేలాదిప్రజ జయజయ ధ్వానాలు చేస్తుండగ ఆవిష్కరించారు.

జోధ్పూర్ వాన కురుస్తున్నా అక్కడ చేరిన బ్రహ్మాండమైన ప్రజానీకాన్ని పుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి జాతీయ సమైక్యతావశ్యకతను ఉద్బోధించారు.

సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ ఇచ్చిన విందుకు దాదాపు 2000 మంది అతిథులు హాజరైనారు.

అమృత్‌సర్‌లో

మాస్టర్ తారాసింగ్ పంజాబీ సుబా సముపార్జనార్థం ఆమరణదీక్ష ప్రారంభించిన అమృత్‌సర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన ఒకసమావేశంలో ప్రసంగిస్తూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ ఏ పరిస్థితిలోనైనా శాంతి భద్రతల సంరక్షణకు ప్రభుత్వం నిశ్చయించిందని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజాలకూ, ఆస్తిపాస్తులకు సంఘ విద్రోహశక్తులు హాని కలిగించకుండా ప్రభుత్వం నిరోధించగలదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శ్రీనగర్‌లో కాశ్మీర్ సైనికులు, పోలీసులు, జాతీయ విద్యార్థిదళాలు సమర్పించిన సైనికవందనాన్ని కాశ్మీర్ యువరాజు కరణ్‌సింగ్ స్వీకరించారు. జాతీయ సమైక్యతా, భావసమైక్యతలకొరకు కృషిచేయవలసిందిగా శ్రీకరన్ సింగ్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. సాయుధ దళాల సేవలను ప్రస్తుతించి శ్రీ కరన్ సింగ్ భారత్ శాంతి మార్గాలనుసరించటం ఆ దేశపు బలహీనత అనుకోవటం పొరపాటని అన్నారు. అవసరపరిస్థితిలో దేశరక్షణకు జాతిమొత్తం ఒకటిగా నిలువబడగలదని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా॥బూర్గుల రామకృష్ణరావు నేడు లక్నోలోని రాజ్ భవన్‌లో ముఖ్యమంత్రి సి. బి. గుప్తా, తదితర మంత్రుల సమక్షంలో జాతీయ పతాకను ఎగురవేశారు.

విశ్వకవి రవీంద్రుని స్మారకచిహ్నం లక్నోలో నిర్మిస్తున్న రవీంద్ర రంగశాలకు నేడు మాజీముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ శంకుస్థాపన జరిపారు. 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఎర్ కండిషన్ రంగశాల దేశంలోని ఇలాంటిరంగశాలలోల్లో పెద్దది.

బీహారులో

బీహారు రాష్ట్రవిధానసభ రాజధాని రాంచీలో రాజ్యపాల్ డా॥ జాకీర్ హుసేన్ నేడు పతాకోత్సవం జరిపారు. ఈ ఉత్సవంలో పాతికవేల మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే యుగయుగాలుగా భారతదేశం ప్రపంచానికిస్తున్న సందేశమనీ, ఆ లక్ష్యాన్ని సాధించటానికి భారతీయులు విభేదాలు విస్మరించి తీవ్రంగా కృషిచేయాలనీ ఆయన ఉద్బోధించారు.

అస్సాంలో

షిలాంగ్‌లోని గారిసన్ గ్రౌండ్స్‌లో వేలాది ప్రజల సమక్షాన అస్సాం గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనివాస్ పతాకావిష్కరణ జరిపారు. సంప్రదాయసిద్ధమైన రంగురంగుల దుస్తులను, ఆభరణాలను ధరించిన వేలాది కొండజాతుల ప్రజలుకూడ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

అతిరువాత రాజ్ భవన్‌లో గవర్నర్ ఇచ్చిన విందుకు ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహాతోసహా అనేక ప్రభుత్వోన్నతాధికారులు హాజరైనారు.

మద్రాస్‌లో

చారిత్రాత్మకమైన సెంట్ జార్జి కోటలో మద్రాస్ గవర్నర్ శ్రీ విష్ణు రామ్‌మేధీ పతాకావిష్కరణ గావించారు. ప్రస్తుతం మద్రాస్‌లో ఉన్న కేరళ గవర్నర్ శ్రీ వి.వి. గిరి, హైకోర్టు న్యాయమూర్తులు, మద్రాస్ మంత్రులు, దౌత్య ప్రతినిధులు పతాకోత్సవానికి హాజరైనారు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం క్రింద మద్రాస్ రాష్ట్రంలోని ఆరు నగరాలలో నేటినుండీ ఇన్సూరు కొనబడిన వ్యక్తుల కుటుంబాలకు ఉచిత వైద్యసహాయం లభిస్తుంది. ఇందువల్ల 17000 మంది కుటుంబీలకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

మైసూరులో

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజ ఒడయార్ నేటిఉదయం బెంగుళూరులో పతాకోత్సవం జరిపారు. ఏకాగ్రచిత్తంతో త్యాగనిరతితో ప్రజలు కష్టపడి పనిచేయాలని గవర్నర్ ఉద్బోధించారు.

కేరళలో

భారీగా వానకురుస్తున్నా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రజలు

హైదరాబాదులో స్వాతంత్ర్యోత్సవం

పోలీసు ఉద్యోగులకు పతాక ప్రధానం

హైదరాబాదు, ఆగస్టు 16 :

ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరంలో నిన్న అన్నిరకాల ప్రజలు, వివిధ రాజకీయపార్టీలు, విద్యాసంస్థలు, అధికారులు అత్యంతఉత్సాహంతో స్వాతంత్ర్యదినోత్సవాలు జరుపుకున్నారు. సూర్యోదయమయ్యేటప్పటికి రాజధానీనగరం శోభాయమానంగా అలంకరింపబడి, అన్నిప్రాంతాలలోను ముఖ్యమైనచౌకీలలో జాతీయ జెండాలు రెపరెపలాడుతున్నవి. వివిధస్థలాలలో జరిగిన స్వాతంత్ర్యోత్సవసభలలో వివిధ రాజకీయపార్టీల నాయకులు ప్రసంగించారు.

సికిందరాబాద్ పెరేడ్ మైదానాల్లో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య సాయుధదళాల సైనిక వందనం స్వీకరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వల్లంరాజు 'గాంధీభవన్'పై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మేయర్ పేదిప్రకాశ్ దుసాజ్ పురపాలకసంఘం కార్యాలయ ఆవరణలోను, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో ఉపాధ్యక్షుడు శ్రీ డి. యస్. రెడ్డి జాతీయపతాకాన్ని ఎగురవేశారు.

సికింద్రాబాద్ కవాతుమైదానంలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సైనికాభివందనము స్వీకరించారు. ఈ సైనికవిన్యాస ప్రదర్శనమును చూడటానికి వేలాది ప్రజలు వచ్చి బాగా వర్షము కురుస్తున్నా ఆసక్తిగలవారుగా చివరివరకు ప్రదర్శనలను చూశారు. నగరములో మరియు ఇతర నగర ప్రముఖులు అనేకచోట్ల పతాకోత్సవాలను చేశారు. పాఠశాలల్లో అనేకచోట్ల పతాక వందనాలు జరిగాయి. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

సికింద్రాబాద్‌లో సైనిక విన్యాస ప్రదర్శనము జరిగినచోట తెల్లవారి నప్పటినుంచీ జనము చేరవచ్చారు. ఈ పుష్పవానికి వచ్చిన ప్రముఖులలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, ఉపముఖ్యమంత్రులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీమతి మరియమ్మ బేగం, కల్లూరి చంద్రమౌళి, మేయర్ పేదిప్రకాశ్ దుసాజ్ ప్రభృతులు వచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు ప్రాణాలు సర్పించి త్యాగాలుచేసి కృషి చేసిన ఫలితంగా ఈ నాడు దాస్యశృంఖలాలు తెగిపోయి దేశము అభ్యుదయ పథానికి పోతోందని, ఐతే ఈ ప్రగతి మందగమనంగా వుందని కొందరు భావించవచ్చునాని రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం పాధిస్తున్న విజయాలు మాస్తే, దేశం సక్రమ మార్గాన్నే పురోగమిస్తోందని చెప్పవచ్చునని అన్నారు.

దేశంకోసం చేసిన త్యాగాన్ని దృష్టిలో వుంచుకొని ఆదే విధమైనటువంటి దీక్ష, ఉత్సాహము, శ్రద్ధ, భక్తి తాత్పర్యాలు ప్రదర్శించి దేశాభ్యున్నతికి ముఖ్యముగా యువకులు ముందుకు రావాలన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తమ పోటీ పెద్ద వాళ్ళకు భారతదేశం సాధించిన అభివృద్ధి తృప్తికరముగానే వున్నదని, అయితే వున్న కష్టాలు ఒక్క రోజులో తీరిపోవని అన్నారు.

పంజాగుట్ట కార్మిక వాడలో...

ఆలూరి ఉద్బోధ

జాతి మత భాషాభేదాలను మరచి భారత స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసిన భారతీయులు కులమత భాషా భేదాలనుగూర్చి వివాదపడటం పోవలియం. భారతీయుల మందరం ఒక్కరమే అనే విశాలభావం భారతీయులందరిలో కల్గినప్పుడే దేశం సర్వంగా పురోగమిస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవ్వాళ ఉదయం పంజాగుట్ట కార్మికవాడలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ఉద్బోధించారు.

శ్రీ సత్యనారాయణరాజు ఇంకా ఇలా చెప్పారు : "స్వరాజ్యం నిమిత్తం మనం చేసిన యుద్ధంలో మనం ప్రతిష్ఠించుకున్నది జాతీయజెండా. దాని కోసమే స్వాతంత్ర్య పోరాటాలు జరిపాము. అఖండమైన త్యాగాలుచేశాము. ఇది శాంతికోసం మనం చేస్తున్న కృషి. చూసే ఒక్క మనజాతికే గాక యావత్ ప్రపంచానికి కూడా అది అంతర్జాతీయ పతాకం అవుతుందా అన్నట్లు అనిపిస్తుంది. ప్రపంచ శాంతి కోసం కృషిచేసే మనకు స్వల్పమైన విభేదాలు వుండరాదు. దేశంలో ప్రజలంతా ఏకోన్ముఖంగా దేశ ఐక్యతకు పాటుపడాలి. అవసరమైతే మన ప్రాణాలనైనా బలియిచ్చి మన జాతీయజెండా యొక్క గౌరవ మర్యాదలను రక్షించాలి"

రాజభవన్‌లో

రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఏచార్, ఆయన సతీమణి శ్రీమతి లలితాఏచార్ ఆధ్వర్యమున స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి. రాజభవన్ బాలబాలికలకు విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి శ్రీమతి లలితాఏచారి పిల్లలకు బహుమతులు, మిఠాయిలు పంచిపెట్టారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గవర్నర్ శ్రీ ఏచార్ 'న్యూ రాక్ గార్డెన్స్'లో రెండుముక్కలు పాటారు.

స్వార్థరహిత కృషి: పళ్ళంరాజు ఉద్బోధ

"ఎన్నో త్యాగాలుచేసి కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని రక్షించుకుని మనదేశం ఉన్నతి పథాన పురోగమనం సాగించడానికి పిన్నలు పెద్దలు దేశభక్తితో స్వార్థరహిత దృక్పథంతో కృషి చేయడానికి ఈ స్వాతంత్ర్య దినోత్సవంనాడు మళ్ళీ ఒకసారి దీక్షబూనాలి" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు ఇవ్వాళ ఉదయం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయ భవనం వున్న గాంధీ భవనంపై జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ చెప్పారు.

ఈ పతాకోత్సవానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీమతి మరియమ్మ బేగం, కల్లూరి చంద్రమౌళి, మేయర్ పేదిప్రకాశ్ దుసాజ్ ప్రభృతులు వచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వీరులు ప్రాణాలు సర్పించి త్యాగాలుచేసి కృషి చేసిన ఫలితంగా ఈ నాడు దాస్యశృంఖలాలు తెగిపోయి దేశము అభ్యుదయ పథానికి పోతోందని, ఐతే ఈ ప్రగతి మందగమనంగా వుందని కొందరు భావించవచ్చునాని రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు మాస్తే, దేశం సక్రమ మార్గాన్నే పురోగమిస్తోందని చెప్పవచ్చునని అన్నారు.

దేశంకోసం చేసిన త్యాగాన్ని దృష్టిలో వుంచుకొని అదే విధమైనటువంటి దీక్ష, ఉత్సాహము, శ్రద్ధ, భక్తి తాత్పర్యాలు ప్రదర్శించి దేశాభ్యున్నతికి ముఖ్యముగా యువకులు ముందుకు రావాలన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తమ పోటీ పెద్ద వాళ్ళకు భారతదేశం సాధించిన అభివృద్ధి తృప్తికరముగానే వున్నదని, అయితే వున్న కష్టాలు ఒక్క రోజులో తీరిపోవని అన్నారు.

పంజాగుట్ట కార్మిక వాడలో...

ఆలూరి ఉద్బోధ

జాతి మత భాషాభేదాలను మరచి భారత స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసిన భారతీయులు కులమత భాషా భేదాలనుగూర్చి వివాదపడటం పోవలియం. భారతీయుల మందరం ఒక్కరమే అనే విశాలభావం భారతీయులందరిలో కల్గినప్పుడే దేశం సర్వంగా పురోగమిస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవ్వాళ ఉదయం పంజాగుట్ట కార్మికవాడలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ ఉద్బోధించారు.

శ్రీ సత్యనారాయణరాజు ఇంకా ఇలా చెప్పారు : "స్వరాజ్యం నిమిత్తం మనం చేసిన యుద్ధంలో మనం ప్రతిష్ఠించుకున్నది జాతీయజెండా. దాని కోసమే స్వాతంత్ర్య పోరాటాలు జరిపాము. అఖండమైన త్యాగాలుచేశాము. ఇది శాంతికోసం మనం చేస్తున్న కృషి. చూసే ఒక్క మనజాతికే గాక యావత్ ప్రపంచానికి కూడా అది అంతర్జాతీయ పతాకం అవుతుందా అన్నట్లు అనిపిస్తుంది. ప్రపంచ శాంతి కోసం కృషిచేసే మనకు స్వల్పమైన విభేదాలు వుండరాదు. దేశంలో ప్రజలంతా ఏకోన్ముఖంగా దేశ ఐక్యతకు పాటుపడాలి. అవసరమైతే మన ప్రాణాలనైనా బలియిచ్చి మన జాతీయజెండా యొక్క గౌరవ మర్యాదలను రక్షించాలి"

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం

భారత్ పట్ల స్నేహవిరుద్ధ చర్యగా పరిగణించ నెహ్రూ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14 :

పాకిస్తాన్‌కు అమెరికా అదేపనిగా ఆయుధాలివ్వడం, భారత దేశంపట్ల స్నేహ విరుద్ధమైన చర్య అని అంగీకరించడానికి ప్రధానమంత్రి తిరస్కరించారు.

నేడు రాజ్యసభలో ఈ విషయమై వచ్చిన అనేక ప్రశ్నలకు నెహ్రూ సమాధానమిస్తూ, 'అమెరికా చేస్తున్న ఈడనివల్ల మన శ్రేయస్సుకు పెద్దదెబ్బ తగులవచ్చు. ఒక విపరీతమైన పరిణామ సృష్టించవచ్చు. కాని భారతదేశంపై అమెరికా ప్రత్యక్ష ఏమాత్రం స్నేహపూర్వకంగాలేదు. పైగా మనపట్ల స్నేహం, సహకారభావం కలిగి ఉన్నారన్న నిర్మాణాలనేకం ఉన్నాయి అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా శిబ్బ వేగాధిగామియైన విమానాలను సప్లై చేస్తోందనగానే, ఈ పరిస్థితి కెగురోర్కె వేందుకు భారతదేశంకూడా ఇతర దేశాల నుంచి ముఖ్యంగా రష్యానుంచి 'మిగ్' ఫైటర్ విమానాలను తెప్పించుకోవాలన్న మాట నలకు నెహ్రూ ఇలా జవాబిచ్చారు "ఇది ఎప్పటికప్పుడు మనం ఆలోచించుకోవాల్సిన విషయం. తేడా భర్తీ చేసుకోడానికి, ఇతర దేశాలనుండి ఏమేమి తెప్పించుకోవాలో ఆలోచించవలిగి. సమయం అయినా, మనం ఏదేశం నుంచి ఏం తెప్పించుకొన్నప్పటికీ బుద్ధి కల్లించి తెప్పించుకుంటాం గాని, సైనిక సామాగ్రి ఎగుమతి చేయడం సూపాలో తెప్పించుకోము."

అంతకుపూర్వం విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్, శ్రీ జస్వంత్ సింగ్ ప్రశ్నకు జవాబు నిస్తూ "ఒక్క కమ్యూనిస్టు దుంకమణికోరుకు, మగవారి గురాక్రమణయినా పరిణామాలే అమెరికా ఇచ్చిన ఆయుధాలు ఉపయోగించి తీరాం అని యూబ్ ఖాన్ ప్రతికా ప్రతినిధులతో అన్న మాటలను భారత ప్రభుత్వం గమనించింది. ఇంగుకు చాలా ఆందోళన పడుతోంది."

ఎఫ్ 104 రకం శబ్దవేగాధిగామియైన మానవరహితాన్ని పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చింది

పాకిస్తాన్ అమెరికా అయుధాలను పై ప్రయోగిస్తుందని భారతదేశం లిబుచ్చిన భయాందోళనలు మాచే, ఎలా జరిగితే, భారత్‌కు అమెరికా హాయపడితేనన్నదా అని జిజ్ఞాసత్తింగ్ అడిగారు.

"అమెరికా సహాయం సరించి మనం ఏవిధి అడిగలేదు. మనల్ని మనం క్షీణింపకోగలం. అలాంటి అవసరం వస్తే బాగానే. ఆ పని నిర్వహించుకోగలం. అయితే ఆ మెరికా ప్రభుత్వంలో ఒక ప్రముఖుడు పత్రికా విలేకరుల సమావేశంలో ఈ సంగతి అన్నట్లు నిజమే" అన్నారు శ్రీ నెహ్రూ

హైద్రాబాద్ మేయరు, డిప్యూటీ మేయర్లు

కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీరామమూర్తి నాయుడు, వెంకటేశంల ఎన్నిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16: గాంధీ భవన్‌లో నిన్న జరిగిన మునిసిపలు కాంగ్రెసుపార్టీ సమావేశములో హైదరాబాద్ మేయరు పదవికి శ్రీరామమూర్తినాయుడుగారిని కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకున్నారు. శ్రీ యం. వెంకటేశం (సికింద్రాబాద్) డిప్యూటీ మేయరుగా ఎన్నుకోబడ్డారు.

సమావేశానికి 28 మంది సభ్యులు హాజరయ్యారు. 20 మంది వార్డు కార్యదర్శికి ఒక విజ్ఞప్తిని అందజేసి సమావేశములో పాల్గొనలేదు. ఈ 20 మంది ఇంతకు పూర్వము ఇబ్బందులన్నీ తొలగేవరకు పార్టీ సమావేశము జరగకుండా చేయవలసిందిగా సివిక్ బోర్డు అధ్యక్షునికి విన్నవించుకున్నారు.

సివిక్ బోర్డుకు అధ్యక్షుడుగా శ్రీ పి. వి. జి. రాజు వున్నప్పటికీ నిన్నటి సమావేశము ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశాన సారం జరిగింది.

ఆగస్టు 28 లోగా మేయరు, డిప్యూటీ మేయర్ ఎన్నికకు తేదీ నిర్ణయించవలసిందిగా మేయర్ శ్రీ పేదిప్రకాశ్ దుసాజ్‌ను కోరారు. సమావేశమునకు అధ్యక్షత వహించిన నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీరామారావు శ్రీరామమూర్తినాయుడిని, శ్రీ యం. వెంకటేశంగార్లను అభినందించారు.

వ్యోమనౌకగా మారినశాసనసభపరిషత్

సభ్యుల భారహీనస్థితి : ప్రభుత్వంపై మక్దుం విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 14 :— ప్రతిపక్షము నాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ ఇవాళ శాసనపరిషత్‌ను వ్యోమనౌకతోను సభ్యులను భారహీనతితోను పోల్చారు.

శిష్టసభి ఎదల నిర్లక్ష్యముమాపుతున్నదనుకు నోటీసు ఇవ్వకుండా బిల్లులను తొందర చేస్తున్నందుకు శ్రీమక్దుం ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఉదయం 9-30 లకు పరిషత్ సమావేశమవగానే ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు కార్యక్రమ సలహాసంఘం నిర్ణయించిన కార్యక్రమాన్ని, ఏవిధులకు ఎంత వ్యవధి ఏర్పాటు చేసిందీ వివరంగా తెలియజేశారు.

వెంటనే శ్రీ మక్దూం లేచి బిల్లులు, ఇతర కార్యక్రమం విషయంలో ఇట్లా తొందర పెట్టడము సంచిది కాదని, ఎప్పుడు ఏ బిల్లు వస్తుందో కూడా సభ్యులకు తెలియటంలేదని అన్నారు దీనివిబట్టి శిక్షణ ప్రభుత్వానికేగల చిన్నచూపు వ్యక్తమవుతుందనీ అవసరం అనుకుంటే సభను పూర్తిగా రద్దు చేయడం మంచిదని కూడా ప్రతిపక్షము నాయకుడు సూచించారు. ఈ పద్ధతి విలువ ఏమి ఇవ్వడములేదని అన్నారు.

"ఈసభి ఒక వ్యోమనౌకవలెవుందనీ సభ్యులు భారరహితి స్థితిలో వుంటన్నారని శ్రీ మక్దూం విమర్శించారు.

పరిశీలన నిమిత్తము వచ్చే బిల్లులకు కనీసము 4 రోజుల నోటీసు ఇవ్వవలసిందిగా అధ్యక్షులు శాసనసభి సభాపతికి ప్రభుత్వానికి వాస్తారని ఉపాధ్యక్షులు చెప్పారు.

శ్రీ కె. ఎస్. రాఘవాచార్లు మృతి

అనంతపురంజిల్లా కాంగ్రెసు ప్రముఖులు

అనంతపురం, ఆగస్టు 12 : అనంతపురంజిల్లా కాంగ్రెసు ప్రముఖులు శ్రీ కె. ఎస్. రాఘవాచార్లు నిన్న ఉదయం అనుపత్రిలో కాలధర్మం చెందారు వయస్సు 70 ఇరువురు కుమారులు, కుమార్తె, భార్య వున్నారు.

శ్రీ రాఘవాచారి అనంతపురం బార్ లో ప్రముఖ న్యాయవాది. రెండు దఫాలు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా పనిచేశారు. రాయలసీమ హరిజన సంఘం కార్యదర్శి. రేమ హరూంలో జిల్లా కాంగ్రెసు భవనం కట్టించారు జిల్లా బ్యాంకు ఉపాధ్యక్షులుగా, కోళాధికారిగా వుండి, ఇప్పటి జిల్లాబ్యాంకు భవనం నిర్మింపజేశారు. పార్లమెంటు సభ్యులుగా వున్నారు.

ఈ ఉదయం వారి శాంతిక గేహానికి అంత్యక్రియలు జరిగాయి. సాయిబాబా హైస్కూలు, రాజులసీమ సహకార సంస్థ, హిందీ మహావిద్యాలయం వగైరాలు గౌరవసూచకంగా మూసివేశారు.

వైనాడ్ బంగారు గనుల రిపోర్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : భారత భూగర్భ పరిశోధక మండలివారు కేరళలోని వైనాడ్ బంగారుగనులను సమగ్రంగా పరిశోధన చేయించ దలిచారు. ఈ విషయాన్ని నేడు కేంద్రమంత్రి మాలవియా లోక్ సభలో ప్రకటించారు.

శాసన పరిషత్ నుంచి ప్రతిపక్షాల నిష్క్రమణ

సెస్సు పెంచినందుకు నిరసన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 14 : శాసన సభలోవలెనే చివరిరోజున శాసన పరిషత్‌లో కూడా జిల్లాబోర్డులు, పంచాయతీలపట్టు సవరణబిల్లు ద్వారా సెస్సులను 12 నయాపైసలనుండి 31 నయాపైసలకు హెచ్చించినందుకు అసమ్మతిగా ప్రతిపక్షమువారు సభనుండి నిష్క్రమించారు.

ప్రథమ పక్షమములోనే ప్రతిపక్షము ఓటు విభజన కోరారు. అనుకూలముగా 15, ప్రతికూలముగా 34 వచ్చి ప్రతిపక్షమువారి ప్రతిపాదన వీగిపోయింది.

క్లాజువారీ చర్చలో ప్రతిపక్షము ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య "కుటుంబ కమతము, అంతకులోపు భూమి వున్నవారిని సెస్సువిధింపునుండి మినహాయించాలని" సవరణ ప్రతిపాదించారు. అందుకు మంత్రి అంగీకరించలేదు.

ఆ తరువాత ప్రతిపక్షనాయకుడు శ్రీ మక్దూం మొహియుద్దీన్ లేచి న్యాయమైన కోర్కెలను అంగీకరించుటకు కూడా ప్రభుత్వము సుముఖముగా లేనందున అసమ్మతి తెలియజేయుటకు గాను ప్రతిపక్షమువారు సభనుండి నిష్క్రమించదలచినట్లు ప్రకటించి వెళ్ళిపోయారు. 15 నిమిషాల అనంతరం మళ్ళా తిరిగి వచ్చారు.

రాష్ట్రఎన్నికల సంఘ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 14 : ప్రదేశ్ కాంగ్రెసు నియమించిన పర్యవేక్షకులు ఈ క్రింది కార్యక్రమం ప్రకారము జిల్లాల్లో పర్యటిస్తారని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేడొక ప్రకటన చేసింది.

శ్రీకాకుళము: ఆగస్టు 28 నుంచి 31; విశాఖపట్నం: ఆగస్టు 18 నుంచి 23; తూర్పు గోదావరి: ఆగస్టు 19 నుంచి 24; పశ్చిమ గోదావరి: ఆగస్టు 16 నుంచి 23; కృష్ణా: ఆగస్టు 27 నుంచి 31; గుంటూరు: ఆగస్టు 28 నుంచి 31; చిత్తూరు: ఆగస్టు 15 నుంచి 18; కడప: ఆగస్టు 16 నుంచి 22; అనంతపురం: ఆగస్టు 17 నుండి 20, కర్నూలు: ఆగస్టు 27 నుంచి 31, నిజామాబాద్: ఆగస్టు 20, హైదరాబాద్ జిల్లా: ఆగస్టు 20 నుంచి 23, హైదరాబాద్: ఆగస్టు 18, 19, 21, 22, మెదక్: ఆగస్టు 27 నుంచి 30, ఆదిలాబాద్: ఆగస్టు 23 నుంచి 31, కరీంనగర్: ఆగస్టు 22నుంచి 26, వరంగల్లు: ఆగస్టు 17 నుండి 23, ఖమ్మం: ఆగస్టు 20 నుంచి 22, నల్గొండ: ఆగస్టు 17 నుంచి 19, మహబూబ్ నగర్: ఆగస్టు 25 నుంచి 31 వరకు.

అరబ్ సమితి: ఇరాక్ బహిష్కారం

కైరో ఆగస్టు 15 : ఇకమీద అరబ్‌రాజ్య సమితి సమావేశాలన్నిటికీ తాను బహిష్కరించదలచినట్లు ఇరాక్ ప్రభుత్వం సమితికి అధికారపూర్వకంగా పంపిన తెలియచేసింది కువాయిట్‌కు సమితిలో సభ్యత్వం వున్నంత కాలం ఈ అంశి అమలు జరుగుతుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 15 : రాష్ట్రపతి ఇవాళ ప్రశాంతముగా గడిపారు. జ్వరము లక్షణాలు వున్నది. 99.8 డిగ్రీలు వున్నది. గర్భకోశపోటు, వాడి, శ్వాస అడ్డుతగ్గి కొద్దిగా వున్నాయి. వాంతులు నిలిచివోయాయి

35730 తులాల దొంగ బంగారం పోలీసుల అధీనం

బొంబాయి, ఆగస్టు 14 :— ఇక్కడికి 20 మైళ్లువాయవ్యంగా వున్న వెర్సోవా అనే ఒక పెద్ద వాడలో ఒక జాలరి గుడిసెలో బొంబాయి పోలీసులు గతరాత్రి 35,730 తులాల దొంగబంగారం పట్టుకున్నారు. దీని విలువ రు 50,73,660 లు. ఇటీవలే ఒక అరబ్ బోటు వెర్సోవాతీరం సముద్రపుఒడ్డు చేరింది. దానిద్వారా ఈ బంగారం వచ్చినట్లు భావిస్తున్నారు. ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టుచేశారు. విచారణ జరుగుతున్నది.

ఆసనాలలో బంగారం

రు 12,500 ల ఖరీదుచేసే 86 తులాల బంగారాన్ని కార్వారీలో జిల్లాసర్జన్ ఇద్దరి మర్మావయవాలలోనుంచి వెలికి తీసినట్లు కార్వార్ వార్త తెలియజేస్తున్నది. ఈ ఇద్దరు వ్యక్తులు హంబ్లీకి ప్రయాణమైపోతుండగా కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు.

గంగానదిలో పడవ ప్రమాదం

4 గురి మృతి: 40 మంది గల్లంతు

వారణాసి, ఆగస్టు 14 ఇక్కడికి 50 మైళ్లలోని గజిపూర్ వద్ద పొంగివున్న గంగానదిలో నేటిఉదయం 60 మందికి పైగా తీసుకవెడుతున్న జాటుపడవ మునిగిపోయింది. దీనిలో 4 గురు శవాలు గటుకి తీశారు. మిగిలినవారి శవాల కోసం వెతుకుతున్నారు. వీరిలో చాలమంది ఆమానియా తెహసిల్‌కు చెందినవారు. పడవలో ఖచ్చితంగా ఎంతమంది వున్నదీ తెలియలేదు. ప్రయాణికుల్లో స్త్రీలు, పురుషులు, పిల్లలు, విద్యార్థులు చాలవాళ్లు ఉన్నారు.

ప్రాణాలు దక్కించుకున్న ఇద్దరు పడవవాళ్లు పారిపోయారని గజిపూర్ జిల్లా మేజిస్ట్రేట్ చెప్పారు.

ఎన్నికల అనంతరమే ఉపనాయకుల ఎన్నిక

నిబంధనల సవరణకు పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 14 : పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ ఇవాళ ఇద్దరు ఉపనాయకుల ఎన్నికకు అవకాశమిచ్చే విధముగాపార్టీనిబంధనలను మార్చుటకు అంగీకరించారు. అయితే ఉపనాయకుల ఎన్నిక వచ్చే సంవత్సరం కొత్త లోక్ సభ ఏర్పడేవరకు వాయిదా వేయాలని నిశ్చయించారు.

అంతవరకు అవసరమనుకుంటే ఒక రిద్దరు ఉపనాయకులను నియమించుకొనుటకు నాయకునికి అధికారము ఇచ్చారు.

పార్టీ ఇవాళ ఆమోదించిన రెండు సవరణలను కార్యవర్గము ఆగస్టు 9వ తేదీన సూచించినవే. ఒక సవరణ ద్వారా లోక్ సభ రాజ్య సభ లనుంచి చెరొక ఉపనాయకుని ఎన్నికకు అవకాశము కల్పించబడింది. మరొక సవరణద్వారా నాయకుడులేని సమయంలో అధికారాల నిర్వహణకు సంబంధించిన 27 వ క్లాజును తీసివేశారు. ఈ మరతులో "నాయకుడులేని సమయాలలో ఉపనాయకుడు నాయకుని విధులను నిర్వహిస్తారని వున్నది."

ఇద్దరు ఉపనాయకుల ఎన్నికకు సంబంధించిన సవరణను పార్టీ ఏకగ్రీవముగా ఆమోదించివుంది. ఉపనాయకుని విధుల ఉపసంహరణకు సంబంధించిన మరతును 87-74 పిట్లతో అంగీకరించారు.

ఈ సవరణలను ఆమోదించగానే రాజ్యసభ సభ్యుడు శ్రీ భార్గవా ఉపనాయకుల ఎన్నికను కొత్త లోక్ సభ ఏర్పడేవరకు వాయిదావేయాలని అవసరమనుకుంటే నాయకుడు ఒకరిద్దరు ఉపనాయకులను నియమించుకోవచ్చని తీర్మానమును ప్రతిపాదించారు. ఈ తీర్మానములోని మొదటి భాగమును 114.19 పిట్లతో ఆమోదించారు. రెండవ భాగమును 105-6 పిట్లతో అంగీకరించారు.

సమావేశానికి శ్రీ నెహ్రూ అధ్యక్షత వహించారు. ఇద్దరు ఉపనాయకులు వుండాలని గత మేలోనే పార్టీ ఆమోదము తెలిపివున్నదనీ ఉపనాయకుని విధులకు సంబంధించిన మరతును వుంచినా, మార్చినా, తీసివేసినా ఫరవాలేదని శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది. ఉపనాయకునికి విధులేమీ లేవనుకోవటం సరికాదని అన్నారు.

పార్టీ నియమావళిలో కార్యనిర్వాహకుల విధులు నిర్వచనము చేయబడలేదు.

ప్రధానికి కృశ్చేవ్ లేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 14: సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ బెర్లిన్ సమస్యపై ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు ప్రత్యేకముగా లేఖ వ్రాసినట్లు నేడు తెలిసింది.

14 పేజీలు వున్న ఈ పుత్తరములో శ్రీ కృశ్చేవ్ జర్మన్ సమస్య, ప్రధానముగా బెర్లిన్ భవిష్యత్ పై సోవియట్ యూనియన్ భావాలను స్పష్టం చేసినట్లు కనబడుతుంది.

శ్రీ కృశ్చేవ్ వ్రాసిన ఈపుత్తరాన్ని ఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ బెనిడిక్టొవ్ ఇటీవలన స్వయంగా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు అందజేశారు.

ఇది ఇల్లా వుండగా తూర్పు జర్మనీ ప్రత్యేక రాయబారి డా॥ కర్టు హాగర్, విదేశవ్యవహారాల ఉపమంత్రి డా॥ వాంజేల్ ఆగస్టు 16 న వచ్చిన 17 వ తేదీన విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయిని, 18 వ తేదీన ప్రధానమంత్రిని కలుసుకుంటున్నారు. తూర్పుజర్మనీ రాయబారి వాణిజ్యపరిక్రమల కార్యదర్శినికూడా కలుసుకుంటారు.

బెర్లిన్ సమస్యపై తూర్పు జర్మనీ దృక్పథమును శ్రీ నెహ్రూకు తెలియజేసే నిమిత్తము వారు ఇక్కడికి వస్తున్నట్లు భావిస్తున్నారు.

విదేశవ్యవహారాలపై లోక్ సభలో రేపుదర్పుమఱుపత్రమిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఈ సమస్యపై భారత ప్రభుత్వ దృక్పథాన్ని వివరించవచ్చును.

బ్రిటన్ అమెరికాలు కూడా బెర్లిన్ సమస్యపై పాశ్చాత్య దేశాల దృక్పథాన్ని వివరించినట్లు తెలుస్తున్నది. ఈ విధముగా ఈ సమస్య గూర్చి భారతప్రభుత్వమువద్ద రాయబారులు నివేదికలతోపాటు పూర్తి సంజాయిషీ వున్నట్లు తెలుస్తున్నది.

బెర్లిన్ సమస్య తేలకపోతే :

తూర్పుయూరప్ కమ్యూనిస్టు దేశాలతో వాణిజ్య నిషేధం

రీకెన్స్‌బర్గ్, ఆగస్టు 15 :- రష్యాతో బెర్లిన్ సమస్య పరిష్కారం కాకపోతే, తూర్పు యూరప్‌లోని కమ్యూనిస్టు దేశాలతోటి వ్యాపారాన్ని నిషేధిస్తామని పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ డా॥ అడెనోవర్ నేడు అన్నారు.

ఎన్నికల ప్రచార సమావేశంలో మాట్లాడుతూ సైనిక సన్నాహాలు యింకా తీవ్రం చేయబడుతుతవని, ఉభయ బెర్లిన్‌లమధ్య సరిహద్దును మూసివేస్తూ తూర్పు జర్మన్ తీసుకున్న చర్యలకు ప్రతీకారంగా చర్యలు తీసుకోవాలనే విషయంలో పాశ్చాత్యమంత్రి దేశాలు చాలవరకు అంగీకరించాయని డా॥ అడెనోవర్ చెప్పారు.

ఉభయ బెర్లిన్‌లమధ్య ప్రధానమైన బ్రాండెన్‌బర్గ్ గేటును తూర్పుజర్మన్ లో నిన్న మూసివేశారు. పశ్చిమ బెర్లిన్ ప్రజలు దౌర్జన్యచర్యలకు దిగితే ప్రతీకారచర్యలు తీసుకుంటామని హెచ్చరించాము.

ముగ్గురు బ్రిటిష్ అధికారులున్న కారును గేటునుండి పోనివ్వక వెనక్కు తిప్పి పంపారు. ఫ్రెండ్‌రిక్, చావుస్సీ గేట్లు మూసివేయబడలేదు. మొన్నటి ఉదయంనుండి పదులు, కొల్వలను తూర్పు 1900 మంది జర్మనులు పశ్చిమ బెర్లిన్ చేరుకున్నారు.

బ్రాన్‌డెన్‌బర్గ్ గేటు మూసివేయడంతో 5 వేల మంది పశ్చిమ బెర్లిన్ కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. ప్రదర్శకులలో ఒకరు తూర్పు బెర్లిన్‌లోవున్న గేటు కెదురుగా పెట్రోలు బాంబు విసరాడు. అయితే ఏలాంటి నష్టం సంభవించలేదు.

అటునైపు పశ్చిమ బెర్లిన్‌పోలీసులు, ఇటునైపు తూర్పు బెర్లిన్ పోలీసులు సరిహద్దు గేట్లదగ్గరికి ప్రజలు రాకుండా చూస్తున్నారు. ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన తూర్పు బెర్లిన్ పోలీసులు 6 పాయింట్ శకటాలతో బ్రాండెన్

రాష్ట్రంలో గాజు పరిశ్రమల వృద్ధి

పరిశీలనకు త్వరలోనే హంగరీ ప్రవీణులరాక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: గాజు పరిశ్రమాభివృద్ధిగూర్చి పరిశీలించి ప్రాథమికనివేదిక ఇచ్చే నిమిత్తము హంగేరీ నుండి ఇద్దరు ప్రవీణులు హైదరాబాద్ రానున్నారు.

ఇక్కడివున్న తాజ్ గ్లాస్ కర్మాగారం పునరుద్ధరణకుగాను తృతీయ ప్రణాళికలో రు 17 లక్షల్ల కేటాయించారు. ఈ పరిశ్రమకు కావలసిన మేలురకము క్వార్ట్జ్, ప్లాస్పరీ హైదరాబాద్ పరిసరాల్లోనూ, రాష్ట్రంలోను విరివిగా లభిస్తున్నందున హంగేరీ బృందముతో విచిత్రకాల గాజు వస్తువులు తయారు చేయుటకుగాను రాష్ట్రప్రభుత్వము ఒక పథకమును తయారుచేసి భారత ప్రభుత్వమువారికి పంపివున్నారు.

చిత్తూరులో కళాశాల ఏర్పాట్లు

తిరుపతి విశ్వవిద్యాలయ ప్రతినిధుల పరిశీలన

చిత్తూరు, ఆగస్టు 7: చిత్తూరులో నెలకొల్పనున్న ప్రభుత్వ కళాశాలకు స్థలం వగైరాల ఏర్పాట్లను పరిశీలించడానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు నియమించిన విద్యావేత్తల సంఘం సభ్యులు పప్పయప్ప కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి, మద్రాసు లయోలాకళాశాల, ఎస్. వి. ఇ. టి. కళాశాల ప్రిన్సిపాలులు, తిరుపతి విశ్వవిద్యాలయఅధ్యాపకులు శ్రీ భాస్కరన్ ప్రభృతులు నిన్న ఇక్కడకు వచ్చారు.

వీరికి చిత్తూరు కళాశాలసంఘం అధ్యక్షులు శ్రీ వెంకటకృష్ణయ్యనాయుడు, కళాశాల ప్రత్యేకాధికారి, సంఘ సభ్యులు వారికి స్వాగతంచెప్పి కళాశాలకు ఉద్దేశించిన భవనాలు, ఆవరణ వగైరాలు చూపారు. పరిపక్వత బహుశాస్త్రసాధక పాఠశాలలలోని సైన్సు లాబొరేటరీనికూడా చూశారు. ఈ పరిశీలకుల నివేదిక ఆగస్టు 9 వ తేదీకి విశ్వవిద్యాలయానికి సమర్పిస్తారు.

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యకళాశాల

ఆగమ పరీక్ష ఫలితాలు

తిరుపతి, ఆగస్టు 16: వైఖాన ఆగమ పరీక్ష ఫలితాలు ఇవి:

ప్రవేశ-తరగతి 1 లేరు.

తరగతి II 4 6 12 13 16 17 21 23 24 26 27 45 50 52.

తరగతి III 1టు3 5 7 9 టు 11 15 18 టు 20 22 25 31 33 టు 38 40 42 టు 44 46 టు 49 54-బి. 53 54.

వర తరగతి-1-1 లేరు

తరగతి-II-29 30 37

ప్రవర-తరగతి-1 లేరు

తరగతి-II 39.



సేవాసమాజం బాలికలకోసం కేంద్రము హాస్టలును మద్రాసు పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్ ప్రారంభోత్సవం జరిపారు.

అంకాలేశ్వరంలో సూనె ఉత్పత్తి ప్రారంభం

వచ్చేనెల 200 టన్నులు బొంబాయిలో భర్మాషెల్ సూనెశుద్ధిఫ్యాక్టరీకి రవాణా

అంకాలేశ్వర్, ఆగస్టు 15:

అంకాలేశ్వర్ చమురుగనినుంచి మొట్టమొదటిసారిగా 10 టన్నుల శుద్ధిచేయని చమురు (క్రూడ్ ఆయిల్) నేడు బయటకువచ్చింది. ఈ గనిని కనుగొన్న చమురు, ఇంధనం, సంఘం ఏర్పాటయి నేటికి సరిగా ఐదు సంవత్సరాలయింది.

ఈ గనిలో ఉత్పత్తి అనుకున్న వ్యవధికి రెండు నెలలు ముందుగానే ప్రారంభమయింది. రోజూ ఉత్పత్తిచేసే చమురును గనివద్ద నిల్వచేస్తారు. సెప్టెంబరు ప్రారంభంలో 200 టన్నుల చమురును శుద్ధిచేసే నిమిత్తం బొంబాయిలోని బర్మా — షెల్ శుద్ధి కర్మాగారానికి పంపిస్తారు.

1962 జనవరినుంచి ఇక్కడ రోజువారీ ఉత్పత్తి 1500 టన్నులకు పెంచుతారు.

మొత్తం 15 బావులు త్రవ్వగా, 13 బావులనుంచి చమురు లభిస్తుంది మిగతా రెండూ ఖాళీగా వున్నాయి.

నేడు జరిగిన కార్యక్రమం సందర్భంలో చమురు, ఇంధన, సంఘం సభ్యుడు శ్రీ ఆర్. డి. వర్మ ప్రసంగిస్తూ కార్మికుల దీక్షను, శ్రద్ధను, కొనియాడారు. రష్యన్ టెక్నీషియన్ల సహకార భావాన్ని ప్రశంసించారు. అసలు ఇదంతా కేంద్రమంత్రి శ్రీ మాలవియా చొరవవల్లనే సాధ్యమయిందని, చమురు గనుల త్రవ్వకం వగయిరాలలో ప్రభుత్వరంగం అంటూ ఏర్పరచిందిఆయనేనని అన్నారు.

కాంబే గనిలో కూడా చమురు ఉత్పత్తి నేటినుంచి 25 టన్నుల చొప్పున జరుగుతున్నది. ఈ చమురును పరిసర పట్టణాల అవసరాలకు సరఫరా చేస్తారు. కాంబేలో 17 బావులు త్రవ్వగా, పదకొండింటిలో చమురు లభిస్తున్నది.

శ్రీ వర్మ బావుల గేటు వాల్వులు తెవగానే రెండింటినుంచి చమురు ఓవర్ హెడ్ ట్యాంకుల్లోంకి శరవేగముతో ప్రవహించింది. నీలం, ఎర్రని జ్వాలలు భుగ భుగమంటూ పైకి లేచాయి. కమీషన్ అధికారులు, విలేఖరులు, విదేశీ టెక్నిషియన్లు, అంతా ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

తరువాత శ్రీ వర్మ తాత్కాలిక టెర్మినల్ స్టేషను సందర్శించారు. అక్కడ 50 వేల టన్నుల చమురు నిల్వ చేసేందుకు రిజర్వాయరువున్నది. గనినుండి ట్యాంకరుద్వారా వచ్చిన చమురును రిజర్వాయరుకు మళ్ళించాల్సిందిగా శ్రీ వర్మ హర్షధ్వనులమధ్య ఆదేశించారు.

కార్మికుల సమావేశంలో శ్రీ వర్మ ప్రసంగిస్తూ వారికి ఈ సందర్భంలో ప్రత్యేకతోనసు ఇవ్వాల్సిందిగా సిఫారసుచేశామని తెలిపారు. కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవియా సెప్టెంబరు 1 వ వచ్చి చమురును బొంబాయికి తీసుకువెళ్లే మొదటి రైలుకు సిగ్నల్ ఇస్తారని తెలిపారు.

శ్రీ వర్మ విలేఖరులతో ఆతరువాత ప్రసంగిస్తూ ఇది కేవలం ప్రయోగాత్మకమయిన ఉత్పత్తిఅనీ, భూగర్భ పరిశ్రమ ప్రకారం సరియైన ఫలితాలు గాగలవో లేదో చూశామని చెప్పారు. చమురుతో పాటువచ్చిన ఇంధనాన్నీ మండించివేస్తున్నామని, దాన్ని నిల్వచేసేందుకు తగిన ఏర్పాటు ఇంకా తీయలేదని చెల్లడించారు.

వాడపాలెం-పాతేరు కరకట్ట పథకం

13 వేల ఎకరాల సాగుకు దివితాలూకాలో అవకాశం

అవనిగడ్డ, ఆగస్టు 8: కృష్ణానదికి కరకట్టవాడపాలెం దిబువలో 55/4 మైలు వరకు వేసివున్నారు. కృష్ణకు వరదవచ్చి నప్పుడు కట్టదిగువనుంచి నీరు తిరిగివచ్చి వాడపాలెం, యాదర, కోనభూములను ముంచివేస్తున్నది.

పార్లమెంటుసభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, దివి సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ జగన్నాథరావు, పి. డబ్ల్యు. డి. సూపర్వయిజరు శ్రీ కుటుంబరావు, ఆర్. సి. సూపర్వయిజరు శ్రీ పాండురంగారావు కలిసి 55/4 మైలు వరకు వెళ్లి పరిస్థితులు చూశారు.

వాడపాలెంనుంచి పాతేరువరకు 14 మైళ్ళు వేయవలసిన కొత్తకట్ట విషయం చర్చించారు. ఈ కట్టవలన ఆ ప్రాంతం చాలా అభివృద్ధి పొందుతుంది. వేలాది యకరాలు చుంపునుండి రక్షింపబడటమేగాక 13 వేల ఎకరాలు కొత్తగా సాగుచేయవచ్చు. దీనికిగాను 9 వ నెంబరు బ్రాంచి కాల్వను పొడిగించవలసివుంటుంది. 3 వ నెంబరు కాల్వ పొడిగించిన చిన్నాపురంలో 2500 ఎకరాలు, 5 వ నెంబరు బ్రాంచి పొడిగింపుతో కొనబ్లాకులో 6 వేల ఎకరాలు, 7 వ నెంబరు బ్రాంచి పొడిగిస్తే వాడపాలెంలో 2350 ఎకరాలు, 9 వ నెంబరు కాల్వ పొడిగించిన వాడపాలెంలో 1800 ఎకరాలు, మొత్తం 13,050 ఎకరాలు కొత్తగా సాగులోకి రాగలదని అంచనాలవల్ల తెలుస్తున్నది.

సముద్రపు కట్టకు, ఈ కాల్వల పెంపుకు సుమారు 20 లక్షలు ఖర్చు కాగలదనిపి. డబ్ల్యు. డి. అధికారులు అంచనాలు వేసినట్లు తెలుస్తున్నది. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఏటా 2 లక్షలు రిన్యూ ఆదాయం అదనంగా వస్తుంది. బంజరు భూములు మార్కెటు ధరకు యిచ్చేట్లయితే 50 లక్షలు వస్తాయని అంచనా.

వాడపాలెం, యాదర, పల్లె తుమ్మల పాలెం, కోన, వాడగోయి, పాతేరు గ్రామాలఅభివృద్ధికి ఈ పథకం ఎంతైనా అవసరం. పెదయాదర పంచాయతీ అధ్యక్షులు శ్రీ మేడిశెట్టి చలపతిరావు, ఈ పథకం అమలుకు వారికి విజ్ఞప్తి చేశారు.

పెదకళ్లేపల్లిలో మురుగునీరు

బందరు, ఆగస్టు 7: ఇటీవల కృష్ణానది వరదలవల్ల దివిసీమలోని కట్ట ప్రక్క లంకలు బాగా నష్టపడ్డాయి. పెదకళ్ళేపల్లి గ్రామస్థులు 1 నుంచి 6 అడుగులవరకు మురుగునీరు ప్రవహిస్తున్నది. ఈ విషయం పరిశీలించేందుకు, కృష్ణా కలెక్టరు డా॥ ఎం. కె. వేపా, ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. సుబ్బారావు, పార్లమెంటు సభ్యులు మండలి వెంకటకృష్ణారావు, తహశీల్దారు దారు వెంకటరావు, అసిస్టెంటు యింజనీరు జగన్నాథరావు పర్యటించి పరిస్థితి చూచారు. యంత్రాలతో నీరు తోడించటం సాధ్యమయ్యేదికాదని మురుగు పారుదల పథకంతో ఈ బాధను నివారించాలని, స్థానికులు అధికారులను కోరారు.

'జ్యోతి' కిరసనాయిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: భారతక్రూడ్ ఆయిల్ సంస్థవారు వచ్చే జనవరిమాసం 'జ్యోతి' అనే పేరుతో కిరసనాయిలు ఉత్పత్తి చేస్తారు.

ప్రభుత్వ సంస్థ అయిన భారత ఆయిల్ కంపెనీవారు ఈ 'జ్యోతి' కిరసనాయిలను 1962 క్రొత్త సంవత్సరాది నాడు దేశం నలుమూలలా విడుదల చేస్తారు. గౌహతివద్ద నిర్మించిన రిఫైనరీ కర్మాగారంలో ఈ క్రూడ్ ఆయిలుపద్ధతి చేయబడుతుంది. భారతదేశంలో వున్న రిఫైనరీలలో యిది అయిదవది.

కారు చెట్టుకు ఢీకొని నలుగురి మరణం

అనంతపురంవద్ద విషాద సంఘటన

అనంతపురం, ఆగస్టు 14: ఒక ప్రయివేటు కారు 8 మందితో కూడేరు నుంచి అనంతపురానికి వస్తూ రాబానీ పల్లెవద్ద ఒక చెట్టుకు గుద్దుకున్నందున అందులోని కురుబ ఈశ్వరప్ప, వర్గీస్, నూలిబ బాషేసు అనే ముగ్గురు వెంటనే మరణించారు. ఎరికలప్ప అనేవారు ఆసుపత్రిలో మరణించాడు డ్రయివరుతో సహా మిగిలిన నలుగురు తీవ్రమైన గాయాలతో ఆసుపత్రిలో చేరారు. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ ఎస్. వి. హుసేన్. సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బాల కృష్ణన్ దర్యాప్తుచేసి, అజాగ్రత్తగా తోలుటచే ప్రమాదం జరిగినట్టు కేసు రిజిస్టరు చేశారు.

నిన్ననే మరొక లారీ కల్యాణదుర్గం నుండి నుంచి అనంతపురానికి సరుకులు తెస్తుండగా సామానుపైన పంకొనివున్న ముగ్గురలో ఒకని తలకు చెట్టుకొమ్మ తగిలి ఎగిరిపోయినట్టు తెలిసి పోలీసులు డ్రైవరును అరెస్టు చేసి, కేసు పెట్టారు.

నదీజలాలపరిష్కారానికి రామపాదసాగరం

మైసూరు సూచన: 1951 ఒప్పందాన్ని గూర్చి విమర్శ

బెంగుళూరు, ఆగస్టు 14: "జాతీయ సంపద అయిన కృష్ణానదీజలాన్నిగాని, గోదావరినదీజలాన్నిగాని ఆనదులకు సంబంధించిన రాష్ట్రాల అవసరాలకుప్రాధాన్యము ఇస్తూ సద్వినియోగము చేయా"లని మైసూరు అంతరంగిక శాఖమంత్రి శ్రీ హెచ్. యం. చెన్నబసప్ప చెప్పారు.

ఈ అభిప్రాయం భారత ప్రభుత్వానికి వచ్చినట్టు, ఇకముందు ఆ ధోరణిలోనే వారు వ్యవహరించవచ్చునని ఆయన పత్రికావిలేఖరులతో అన్నారు.

శ్రీ చెన్నబసప్ప ఢిల్లీలో కృష్ణా గోదావరినదీజలాల పంపిణీగూర్చి కేంద్ర ఇరిగేషన్ మంత్రితో మాట్లాడివచ్చారు. కృష్ణానదీజలాల పంపిణీ మరల జరగాలని మైసూరు చేస్తున్న వాదములో కొలగలు పటుత్వమును నైతికబలమును కేంద్ర ప్రభుత్వమువారు గుర్తించినట్టు తెలియజేశారు.

గోదావరిజలాలనుండివాడుకోలేనంతవాటా ఆంధ్రప్రదేశ్‌కు లభించిందనీ, అదంతా వృథాఅవుతోందని ఆయన అన్నారు.

"కృష్ణాగోదావరి జలాలను సహేతుకముగా, సమంజసముగా పంపిణీచేయుటకు వీలుగా విధానమునుగూర్చి అందుకు అవసరమైన, భూగట్టును సేకరించే నిమిత్తము గుల్జారీలాల్ కమిషన్ ఏర్పడిందని అనుకుంటున్నాను. పంపిణీకి సూత్రాలు నిర్ణయం అయితే వివరాలను సాంకేతిక సిబ్బంది సులభముగాతీయారు చేస్తారు. నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద భవిష్యత్ అవసరాలను సర్దుబాటు చేసే సమయంలోనే ఆంధ్రలో చిక్కుగా వుంది. నదీజలాల పంపిణీ విషయంలో పునరాలోచన ఆంధ్రకు ఆందోళన కలిగించటం సహజమే. కేంద్ర ఇరిగేషన్ మంత్రితో జరిపిన చర్చలలో ఆంధ్రులు గోదావరిజలాలను రామపాదసాగర్ దగ్గరకో లేదా, ఇతర అనువైన స్థలంలో మళ్లించి లోటును భర్తీచేయాలని గత అక్టోబరులో అంతరాష్ట్ర సమావేశములో మైసూరు చేసిన సూచన పునరుద్ఘాటించబడింది" అని శ్రీ చెన్నబసప్ప చెప్పారు.

చాందీగఢ్, ఆగస్టు 14: సిక్కిం లాటరీ టిక్కెట్ల విక్రయాన్ని పంజాబ్ ప్రభుత్వం నిషేధించింది. ఈ లాటరీ గురించి వచ్చిన అనేక ఫిర్యాదుల దృష్ట్యా ఈ చర్య తీసుకున్నది.

మద్రాసుకు కృష్ణా గోదావరి జలాలు

దక్షిణ మండలం సమావేశం చర్చించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 14: మద్రాసు రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదీజలాల వినియోగముగూర్చి సెప్టెంబరు 24 ఎ బెంగుళూరులో జరిగే దక్షిణ మండలం సమావేశములో చర్చకు రాగలదని సేచను లోక్ సభలో దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ యస్. అర్. ముసు స్వామికి తెలియజేశారు.

ఇదేగాక ఆసమావేశంలో మైసూరు, మద్రాస్, కేరళ, ఆంధ్రప్రదేశ్. మధ్య విద్యుత్ సరఫరా సమీకరణ, దక్షిణాదిరాష్ట్రాలకు బొగ్గుకొరతకలకత్తా-మద్రాస్ మధ్య శీఘ్రంగా బొగ్గురవాణాకు జరిగిన ఏర్పాట్లు, పశ్చిమకనుమల నుండి నీటి మళ్ళింపు, రైల్వేలఅభివృద్ధి నూతన రైలు మార్గాల నిర్మాణము గూర్చికూడా చర్చ జరుగగలదని చెప్పారు.

వరంగల్ మార్కెట్ కమిటీకి తీవ్రపోటీ

వర్తక సంఘం ప్రతినిధులు నలుగురి ఎన్నిక

వరంగల్లు, ఆగస్టు 13: మార్కెట్ కమిటీకి వర్తక సంఘం ప్రతినిధులుగా ప్రస్తుత అధ్యక్షులు ఆర్. ఎం. లింగం, ధూపతి కృష్ణమూర్తి, చిరపాని రామిరెడ్డి, గోపీకృష్ణహన్ గార్లు ఎన్నికైనారు. వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వారిని టెలిఫోన్ ద్వారా అభినందించారు.

ఈ నాలుగుసీట్లు ఎన్నికకు మొత్తం 11 మంది పోటీచేశారు. 406 రైతుసంఘాలలోను 360 మంది వోటుచేశారు. ఈ ఎన్నికకు వర్తకులు హెచ్చు ప్రాధాన్య మివ్వడంతో వారం రోజులు తీవ్రంగా ఎన్నికల ప్రచారం సాగింది. (స్వ. వి)

గడియారములు

ఎలక్ట్రిక్ గోడగడియారములుయురియు లౌడ్ స్పీకరు అశ్చర్యకరమైన సమానాలలో మార్కెట్లలభించును. ధరలు రు 150 నుండి200 వరకు గలవు.

GANI & SONS, Madras&Bangalore.

రు. 6 కే రిస్టువాచీ!

15 జాయల్సు రిస్టువాచీలు 5 సంవత్సరాల గలవి. లెయిన్ పద్ధతిన రు. 6/-లకే వస్తుంది.

పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers, (A.P.M) Faridabad, (Punjab.)

రోజూ పుష్ప లేహ్యాము

అర్థం. గుప్పెడం. ఖులబడ్డరం. హరించి చక్కగా విరోచనము జీర్ణశక్తిని కలిగించును. 15 రూ. దప్పి రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు. రాలంకట్ట ఉచితం.

వి. శి. వీ. అండు రో, ఆయుర్వేద సమూలం, పెరిగేపి, నెల్లూరు జిల్లా.



వీ.జీస్ నీలగిరి తైలము

★ ఇన్ఫ్లుయంజా
★ జ్వరము
★ నొప్పులకును

నూనె తీసివేసిన వేరుశనగ పిట్టు

* నమ్మదగ్గా నైట్రోజన్ కలిగివున్న మంచి పచ్చ ఎరువు.
* దీనిలో 8% నైట్రోజన్ ఉంటుంది. *చెరకు, వరి, లదితర పైరులకు శ్రేష్ఠమైనది.
* మాంసకృత్తులు విశేషంగా ఉండటం వల్ల పశువుల ఆహారమునకు గూడా ఉత్తమమైనది.
* ఖరీదు చాల చౌక. * ఈ పిట్టును కొని వెంటనే దవయోగించండి.
* నూనె తీసివేసిన పిట్టు పాశ్చాత్య దేశములో (యుకే/యూరపరోప్) ఎరువుగాను—పశువుల ఆహారముగాను విరివిగా వాడబడుచున్నది.

మిగతా వివరములకు : అనరరీ సెక్రటరీ,
సౌత్ ఇండియా సాల్వెంట్ ఎక్స్ట్రాక్షన్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్.
పోస్టు బాక్సు నెంబరు 1819. మద్రాసు-1.

ఇంక్ అనకండి...

క్వింక్‌ను అని అడగండి!

క్వింక్ ఒక్కటే పొల్యూ-X ను గలిగియున్న నిరాఏపెనైనా శుభ్రపరచి, కాపాడును.

అంతటాలో లభ్యమవుతుంది!

చెలపార్క్ కంపెనీ లిమిటెడ్
గిండి, మద్రాసు 32

త్వరపడండి! ఇక కొద్ది రోజులు మాత్రమే

ఆఖరు తేది యిప్పుడు 1961 సెప్టెంబర్ 14

మహర్షి రమణ మందిరం

అదృష్టంగల పిల్లల పోటీలు

రు. 8000/-

అసమాన రొక్కాదాయ బహుమతులు

మీ వర్తకుని వద్దనుండి ప్రవేశపత్రము, నిబంధనలు పొందండి

ఎలక్ట్రిక్ మోటార్లలో ఏరకం కావాలన్నా క్రాంప్టన్స్‌ను కనుక్కోండి



ఫ్రాక్షనల్ హార్స్‌పవర్ నుండి 250 హెచ్.పి. వరకూ — 40 రకాల సైజులలో — ఆయా, అవసరాలనుబట్టి వాటికి తగిన రూపాలలో పనతులతో — మీరు ఏ పనికి ఎలాటి యంత్రం కావాలనుకుంటే అవన్నీ అలాటిది క్రాంప్టన్స్‌లో దొరుకుతుంది. మీకు కావలసినది నిర్ణయించి ఎన్నుకోవడంలో మేము అన్నివిధాలా తోడ్పడగలము. కొత్తతరహా పనులకు వినియోగించే ప్రత్యేక యంత్రాల విషయంలో, నిపుణులైన మా ఇంజనీర్ల సలహా, 'సహాయ సహకారాలూ మీరు కోరినపుడల్లా లభిస్తాయి.

విద్యుచ్ఛక్తి రంగంలో ఎనభై ఏళ్ల అనుభవం పడగట్టి ఆయా సమస్యల సాధక బాధకాలూ వాటికి ఉపాయాలూ కనిపెట్టారు క్రాంప్టన్‌పార్కిన్‌సన్‌వారు. ఇండియాలో ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసేవారిలో వీరే అగ్రగణ్యులు —

మీకు ఏమికావలసినా ఈక్రింది చిరునామాకు వ్రాయండి:

మీరు క్రాంప్టన్ మోటార్లే కొనాలనడానికి ఎన్ని చెప్పతగ్గ 4 ముఖ్య కారణాలు:

1. 80 ఏళ్ల అనుభవాన్ని కాచి వడకోసి గడించిన పనివాడి తనంలో తయారైన యంత్రాలు రావడం.
2. అత్యంత శ్రేష్ఠమైన వస్తువులనే వాడడం; నిర్మాణంలో ప్రతి ఘట్టంలోనూ పరీక్షలుచేసి కట్టుదిట్టంగా రూపొందించడం—
3. ఒక్కొక్కవిధమైన కార్యానికి ప్రత్యేక విధానంలో మోటారు నిర్మించడం — అంటే బరువులు ఎత్తే క్రేన్ వంటి యంత్రాలకు 'కెలర్‌ఎన్:' హైస్టార్టింగ్ టార్క్ యంత్రాలకు 'టార్క్' మోటార్లు; వత్త పరిశ్రమలో యంత్రాలకోసం 'టామ్', 'టెస్టార్క్' మోటార్లు ఉన్నాయి
4. మీరు కొన్న మోటారు ఎల్లతరబడి నిరాఘాటంగా పనిచేసేట్టు చూడడానికి సర్వీసింగ్ వసతులు ఉండడం.

ది క్రాంప్టన్ ఇంజనిరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

హెడ్ ఆఫీసు: సికిందర్‌లైన్, బీచ్, మద్రాసు — 1

(బ్రాంచీలు: బెంగుళూరు - కోయంబత్తూరు - మధుర - సికిందరాబాద్ - విజయవాడ)

చక్కెర ఎగుమతే మిగులుకు పరిష్కారం

ప్రస్తుతం చెరకుధర తగ్గించడంచలేదని లోక్ సభ చర్చకు పాటిల్ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రభుత్వం ప్రస్తుతం చెరకు ధరను తగ్గించ దలచలేదు, అని ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోక్ సభలో హామీ నిచ్చారు.

చెక్కెర సమస్యపై నిన్న ప్రారంభమైన చర్చకు సమాధానమిస్తూ శ్రీ పాటిల్ యిలా చెప్పారు:

"ప్రభుత్వం చేతుల్లో చెరకు ఉత్పత్తి దాల్లు నష్టపడలేదు. ఎంత భూమిలో డబ్బుపెట్టాలి, ఎంత భూమిలో ఆహార ధాన్యాల పైర్లు పెట్టుకోవచ్చో నిర్ణయించేపని పైర్లను క్రమపరిచేందుకు రాష్ట్రప్రభుత్వాలకు అధికారము యిచ్చేందుకు "అవసరవస్తువుల చట్టం"ను ఉపయోగించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఎందుకంటే గత రెండేండ్లలో (చెరకుధర పెరిగిన కారణంగా) చెరకుపంట 9 లక్షల ఎకరాలలో అదనంగా పెట్టారు. పంటలు పెట్టడాన్ని క్రమబద్ధం చేయకపోతే కొన్నివస్తువులు మిగులు మరికొన్ని వస్తువుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా వ్యావసాయికమైన ఆర్థికవ్యవస్థలో అసమానత ఏర్పడుతుంది.

చక్కెరమిల్లు యజమానులను ప్రభుత్వము రక్షిస్తున్నదని అనుకోరాదు. పెరిగిన నిర్ణాయక సంఘం సిఫార్సుల అమలుజరిపి చక్కెర పరిశ్రమ కొంత త్యాగం చేసింది. ఎగుమతులపై కొంత నష్టపడింది. ఉత్పత్తి ఖర్చును తగ్గించడంద్వారానో లేక ఇప్పుడు విధించే పన్నుల తగ్గించడంద్వారానో చక్కెర ధరను తగ్గించడానికి ప్రభుత్వం మార్గాల అన్వేషిస్తుంది. చక్కెరపై పన్నురూపంగా ప్రభుత్వానికి ఇప్పుడు రు 46 కోట్లు వస్తున్నది. ఈ ఆదాయాన్ని వదలుకొని, ప్రత్యామ్నాయ పన్నుల విధించే విషయాన్ని ఆలోచించాల్సింది ఆర్థికమంత్రి.

కలకండ, బెల్లములతోసహా దేశంలో ఉత్పత్తిఅవుతున్న 90 లక్షల టన్నుల చక్కెరలో సాలుసరి 5 లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేసేందుకు దేశం సిద్ధపడాలి. ఇందువల్ల సుమారు 600 లక్షల డాలర్లు (రు 360 కోట్లు) వస్తుంది. 6000 లక్షల డాలర్ల బుణాన్ని చెల్లించవచ్చు.

చక్కెర పంపిణీపై నిర్బంధాలు తొలగిస్తే దేశంలో చక్కెర వాడకం కొంతవరకు పెగుతుందనడం నిజమే. అయితే యింకా కొంత మిగులు వుంటుంది. గనుక చక్కెర మిగులు సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి చేయడమొక్కటే మార్గము. (నిర్బంధాల తొలగించేందుకు పాటిల్ అంగీకరించలేదు). నాకు కంట్రోళ్ళ మోజు లేదు. కంట్రోళ్లు రద్దయితే నాకూ సంతోషమే.

చెక్కెర ఉత్పత్తి ఖర్చు విషయాన్ని పరిశీలించవలసిందిగా టారిఫ్ సంఘాన్ని కోరవలసిందిగా సభ్యులు కోరితే అందుకు నేను సిద్ధమే."

అంతకుముందు- చెక్కెర ధర తగ్గించాల్సివస్తే చెరకు ధరను తగ్గించకూడదని, కావలిస్తే ఉత్పత్తిఖర్చుతగ్గించుకోవడమో లేక పన్ను తగ్గించుకోవడమో చేయాలని సభ్యులు నొక్కి వక్కాణించారు.

కారు చెట్టుకు ఢీకొని నలుగురి మరణం

అనంతపురంవద్ద విషాద సంఘటన

అనంతపురం, ఆగస్టు 14: ఒక ప్రయివేటు కారు 8 మందితో కూడేరు నుంచి అనంతపురానికి వస్తూ రాబానీ పల్లెవద్ద ఒక చెట్టుకు గుద్దుకున్నందున అందులోని కురుబ ఈశ్వరప్ప, వర్గీస్, నూలిబ బాషేసు అనే ముగ్గురు వెంటనే మరణించారు. ఎరికలప్ప అనేవారు ఆసుపత్రిలో మరణించాడు డ్రయివరుతో సహా మిగిలిన నలుగురు తీవ్రమైన గాయాలతో ఆసుపత్రిలో చేరారు. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ ఎస్. వి. హుసేన్. సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బాల కృష్ణన్ దర్యాప్తుచేసి, అజాగ్రత్తగా తోలుటచే ప్రమాదం జరిగినట్టు కేసు రిజిస్టరు చేశారు.

నిన్ననే మరొక లారీ కల్యాణదుర్గం నుండి నుంచి అనంతపురానికి సరుకులు తెస్తుండగా సామానుపైన పంకొనివున్న ముగ్గురలో ఒకని తలకు చెట్టుకొమ్మ తగిలి ఎగిరిపోయినట్టు తెలిసి పోలీసులు డ్రైవరును అరెస్టు చేసి, కేసు పెట్టారు.



"ఆశోరుకొండ భవనం" విజయనగర సంస్థానాధీశులకు చెందినది. దీనిలో 'సైనిక పాఠశాల' ఏర్పాటుకు ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్ర వార్తలు

వరద బాధితులు అందరికీ సహాయం

కృష్ణాజిల్లా వరద బాధిత సహాయ సంఘం తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 10: ఈమధ్య వచ్చిన వరదలవల్ల దెబ్బతిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సహాయంపొందలేని వారికందరికీఆర్థిక సహాయం కలుగజేయాలని కృష్ణాజిల్లా వరద బాధిత సహాయ సంఘం తీర్మానించింది. దివితాలూకాలో నిపిట్టలంక గ్రామ శివారుఅయినభావి రెడ్డివారిపాలెం గ్రామస్థులకు వెంటనే పునరావాసం కల్పించాలనికూడా నిశ్చయించారు. వరదకు గురియైన గ్రామాలలోని హరిజనులకు, వెనుకబడిన తరగతులకు పునరావాసంకల్పించే నిమిత్తం భూమిని ప్రభుత్వ భద్రంలో తీసికొనేందుకు తగుచర్య తీసికోవలసినదిగా సాంఘిక సంక్షేమశాఖను కోరారు.

చెరకుపంటకు ఎరువుల పరిధి రాకేటాయింపు తేదీని యీనెల 15 వరకు పొడిగించాలని, వరదదెబ్బతిన్న అవనిగడ్డ పంచాయితీసమితి, బల్లపతి నాన్ సమితి ప్రాంతాలలో ఎకరానికి 20 పౌనులు అదనపు ఎరువులు ఇవ్వాలని వీరు సూచించారు.

ఈ సంఘానికి మొత్తం రూ. 12,శ37-77 న.పైసలు విరాళం రొక్కంచేరింది. వీనిలో ప్రభుత్వ వరద బాధితుల నిధినుండి రెండు వేలు, జిల్లా పరిషత్తువేయి, విజయవాడ గురు సంఘ సభ రు. 2116, విజయవాడ పురపాలక సంఘం వేయి. చల్లపల్లిరాజా వేయి, కంచర్ల పంచాయితీసమితి వేయి యిచ్చారు.

బియ్యం 160 బస్తాలు లభ్యమయ్యాయి. సీటిలో చల్లపల్లి రాజా 51 బస్తాలు, విజయవాడ జవులీ బోకు వ్యాపారుల సంఘం పదిబస్తాలు, సిక్కు సంఘం రి, గవర్నరుపేట పర్తక సంఘం పది. శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ 9, శ్రీ జి. ఎస్. రాజు 8½ బస్తాలు ఇచ్చారు. వివిధ గ్రామాలలోని రైస్ మిల్లులు బస్తాకు తక్కువ కౌకుండా ఇచ్చాయి.

ఈ సమావేశానికి కలెక్టరు శ్రీ గాంధీ వేపా అధ్యక్షత వహించారు. ప్రముఖులు బి. నాగేశ్వరరావు, యం. రాజగోపాల్. కె. రంగారావు, (అధికారులు), ఎం. వి. కృష్ణారావు (ఎం.పి) వి బాబూరావు, వేమూరి నారాయణమూర్తి, ఎ. సూర్యనారాయణమూర్తి శాస్త్రి పాల్గొన్నారు.

ఎస్. ఎస్.ఎల్. సి. వరకు ఉచిత విద్యాబోధ

రాష్ట్ర విద్యామంత్రి సూచన: మందడంపాఠశాలప్రారంభం

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, ఆగస్టు 10: విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ఇక్కడకు 7 మైళ్ల దూరంలోవున్న మందడం గ్రామంలో 70 వేల రూపాయల ప్రజా విరాళం, 9 వేలు ప్రభుత్వ విరాళంతో నిర్మించిన మాధ్యమిక పాఠశాల భవనాలలో పాఠశాల ప్రారంభోత్సవం చేస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఎస్. ఎస్. ఎల్. సి. వరకు ఉచిత విద్యాబోధన అమలులోకి రాగలదన్నారు. గత రెండు సంవత్సరాలలో 400, ఈ సంవత్సరంలో 800 సెకండరీ, మాధ్యమిక పాఠశాలలు పెంచడానికి మంజూరు చేశామని చెప్పారు. తల్లిదండ్రులు శ్రద్ధగా తమ పిల్లలను పాఠశాలకు పంపి వారి విద్యాభివృద్ధికి ఉత్సాహం చూపాలన్నారు.

సభకు గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించి విరాళాలు ఇచ్చిన వారిని అభినందించారు. శ్రీ చేబ్రోలు హనుమయ్య పతాకోత్సవం చేశారు. పంచాయతీఅధ్యక్షులు శ్రీ ఆలూరి నాగేశ్వరరావు మంత్రికి పూలమాలలు వేశారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ, పరిషత్తు కార్యదర్శి శ్రీ సుబ్బారాయుడు, దామర్ల రామకొంతరావు (ఎం. ఎల్. సి.), చావలి సూర్యనారాయణ, జిలా విద్యాధికారి శ్రీ పి. గోపీనాథ్ ప్రభృతులు సభకు వచ్చారు శ్రీ గద్దె రత్తయ్య పాఠశాల నివేదికను సమర్పించారు. శ్రీ ఆలూరి నాగేశ్వరరావు అభివందనాలు చెప్పారు

మల్కాపురం మంచినీటి పథకం

ఇక్కడకు ఎనిమిదిమైళ్ల దూరంలోని మల్కాపురంలో మంచినీటి పథకానికి మంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రారంభోత్సవం చేశారు. దీనికి ప్రజలు విరాళంగా 10 వేలు, ప్రభుత్వం 10 వేలు, పంచాయతీ 5 వేలు మొత్తం 25 వేల రూపాయలు సమకూర్చారు. విగులలో 10, ఇండ్లలో 10 హరిజన వాడలో 2 నంపులు ఏర్పాటు చేశారు. పరిషత్తు ఇంజనీరు శ్రీ ఆర్. ప్రకాశరావు దీనిని నిర్వహించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేడూరు నాగేశ్వరరావు పతాకోత్సవం చేశారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ గద్దె రత్తయ్య వందనసమర్పణ చేశారు.

యాగంటిక్షేత్రంలో రుద్రాభిషేకం

కోవెలకుంట్ల, ఆగస్టు 10: ప్లవనామ సంవత్సరము పుష్యమాసములో రాబోవు ఆర్ద్రగ్రహ కూటాది దోషము వల్ల జగత్తుకు కలుగబోవు దోషాల నివారణార్థము 17-7-61 మొదలు 27-7-61 వరకు శ్రీ యాగంటి మహాక్షేత్రాన ఉమామహేశ్వరస్వామి సన్నిధానంలో సమగ్ర సహస్రగ్రహ మహాయజ్ఞం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన అమ్మవారికి లక్ష కుంకుమార్చన దేవీ భాగవతం శ్రీ మద్రామాయణం, సప్తశతి పారాయణం నిర్విఘ్నంగా జరుపబడింది. ఈ కృతువుకు అయిన దాదాపు పదివేలరూపాయలు విరాళరూపంగా భక్తులనుండి సేకరించారు. ఈ కార్యనిర్వహణకు ముఖ్యంగా శ్రీయుతులు రెడ్డి చిన్నతిరుమలరెడ్డి (వెంగళపల్లి), వి. తుప్పుస్వామి (బనగానిపల్లి)) వి. సత్యనారాయణరావు (బనగానిపల్లి, ఇతరభక్తులు ఎక్కువ తోడ్పడ్డారు.

తిరుపతికి త్వరలో నాట్యమందిర నిర్మాణం

శ్రీవెంకటేశ్వర నాట్యకళా పరిషత్తు ఉత్సవాలలో శ్రీ అన్నారావు సూచన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఆగస్టు 10: శ్రీ వెంకటేశ్వర నాట్య కళా పరిషత్తు ఆధ్వర్యాన నిర్వహించిన నాటకాల పోటీలు ఉత్తమ ప్రదర్శకులకు బహుమతులు పంచిపెట్టే కార్యక్రమంతో సమాప్తమైనది. ఈ పరిషత్తు అధ్యక్షులు, దేవస్థానం నిర్వహణాధికారి శ్రీ సి. అన్నారావు ఈ బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్షత వహించారు. శ్రీ అల్లాడి రామకృష్ణయ్య సభికులకు స్వాగతం పలుతూ నివేదికను సమర్పించి, నాటకశాల లేదా మందిరం లేనందున ఎదుర్కొంటున్న చిక్కులు వివరించి, అందరి విరాళాల ద్వారా త్వరలో దీని నిర్మాణానికి ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.

పోటీకి వచ్చిన నాటక సంఘాల తరపున శ్రీయుతులు జి. మూర్తిరావు, జి. ఎస్. ఆర్. మూర్తి ప్రసంగిస్తూ తమకు చేసిన సౌకర్యాలకు అభినందించారు ఉత్తమ నాటక రచయితకు బహుమతిని ప్రవేశపెట్టాలని సూచించారు.

శ్రీ అన్నారావు బహుమతులు పంచిపెట్టి, నాట్యమందిరం అవసరాన్ని అంగీకరించి, బహుశా త్వరలోనే ఆ కోర్కె నెరవేరవచ్చునని ఆశాభావం ప్రకటించారు. రిజిస్టరు అయిన నాటక సంఘాలకు రైళ్లలో తక్కువ టిక్కట్టు వసతిని గూర్చి ఈనెల 21 న జరిగే రైల్వే సలహాసంఘ సమావేశంలో తానే విషయం ప్రతిపాదించగలనన్నారు. శ్రీ కె. వి. నరసింహమూర్తి అభివందనాలతో సభ ముగిసింది.

పోటీల ఫలితాలు

పౌరాణిక, చారిత్రక కాలలో ఉత్తమ నాటకము

ప్రథమ బహుమతి: సర్వోదయ నాటక సమాజం ప్రొద్దుటూరువారి 'మహారాణా' ద్వితీయ బహుమతి: నవ్యకళా సమితి తిరుపతి వారి 'చంద్రగుప్త'.

ఉత్తమ నటుడు

ప్రథమ బహుమతి: శ్రీ భారతి నాట్యమండలి-బుక్కపట్నం కోడియంబట్లు వారి 'శ్రీరామాంజనేయ యుద్ధం'లో 'శ్రీరాముని' పాత్రధారి 'మూపేటి మునిరత్నం'. ద్వితీయ బహుమతి. నవ్యకళాసమితి. తిరుపతివారి 'చంద్రగుప్త'లో 'అలెగ్జాండరి' పాత్రధారి 'శ్రీ యం. రామచంద్రారెడ్డి.'

సంగీతమునకు ప్రత్యేక బహుమతి: శ్రీ సాయిబాబా నాట్యమండలి చెరుకపల్లి వారి 'మైరావణ'లో 'ఆంజనేయ' పాత్రధారి 'శ్రీ నిహాల్. సూర్యనారాయణ.'

ఉత్తమ నటి

ప్రథమ బహుమతి: శ్రీ జనతా నాట్యమండలి-జంగాలపల్లి వారి 'బాలనాగమ్మ'లో 'గాంధర్వసంగు' పాత్రధారిణి 'పి. రాజ్యం' ద్వితీయ బహుమతి: శ్రీ సాయిబాబా నాట్యమండలి-చెరుకపల్లి వారి 'మైరావణ'లో 'చంద్రసేన' పాత్రధారిణి 'కోమలి.'

సాంఘిక కాలలో ఉత్తమ నాటకం

ప్రథమబహుమతి-నవ్యకళామండలి-విజయవాడ వారి 'ఇదేమిటి'. ద్వితీయ బహుమతి-రసన సమాఖ్య-విజయవాడ వారి 'క్రీడి శేషులు'

ఉత్తమ నటుడు ప్రథమ బహుమతి, రసన సమాఖ్య-విజయవాడ వారి 'క్రీడి శేషులు'లో 'మురారి' పాత్రధారి 'శ్రీ పి. హెచ్. కృష్ణమూర్తి' ద్వితీయ బహుమతి-నవ్య కళామండలి-విజయవాడ వారి 'ఇదేమిటి'లో 'ధనరాజు' పాత్రధారి 'శ్రీ డి. జగన్నాథరావు.'

ఉత్తమనటి-ప్రథమ బహుమతి-మునిసిపల్ హైస్కూలుపూర్వ విద్యార్థి సంఘం తిరుపతి-వారి 'తిస్మాత్ జాగ్రత్త'లో 'లత్మి' పాత్రధారిణి 'పద్మజ' ద్వితీయ బహుమతి-వెంకటగిరి ఆగ్రధియేటర్స్-వెంకటగిరి వారి 'ధన్య జీవులు'లో 'లత' పాత్ర ధారణి రాధారాణి.

హాస్యమునకు ప్రత్యేక బహుమతి-నవ్య కళామండలి-విజయవాడ వారి 'ఇదేమిటి'లో 'ప్రసాదం' పాత్రధారి 'శ్రీ పి. వెంకటేశ్వరావు.'

ఏకాంకికలలో ఉత్తమనాటిక

ప్రథమ బహుమతి: రసన సమాఖ్య విజయవాడ వారి 'వెంకన్న కొపురం'. ద్వితీయ బహుమతి: విద్యా ఆనంద దాయినీ అసోసియేషన్ విజయవాడ-వారి 'సతిపెళ్ళి'. తృతీయబహుమతి: రామా అమెచ్యూర్స్ గుంతకల్లువారి 'తిమ్మరుసు'.

ఉత్తమ నటుడు

ప్రథమ బహుమతి: రసన సమాఖ్య విజయవాడవారి 'వెంకన్న కొపురంలో 'వెంకన్న పంతులు' పాత్రధారి 'శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి'. ద్వితీయబహుమతి విద్యా ఆనంద దాయినీ అసోసియేషన్ విజయవాడ వారి 'సతిపెళ్ళి'లో 'సుబ్బయ్య' పాత్రధారి శ్రీ జి. దుర్గారావు'.

ఉత్తమ నటి

ప్రథమ బహుమతి: విజవాడ ఆర్టిస్టు డ్రమటిక్ ఆసోసియేషన్‌వారి 'సతిపెళ్ళి'లో 'సతి' పాత్రధారిణి 'సుందరకుమారి'. ద్వితీయబహుమతి: నవ్యకళామండలి విజయవాడ వారి 'దంతి వేదాంతం'లో 'శాంతిమ్మ' పాత్రధారిణి 'బాలకోటీశ్వరి'.

హాస్యమునకు ప్రత్యేకబహుమతి

నాగార్జున కళామందిర్ నెల్లూరు వారి 'డైవోర్సు'లో 'మహాదేవయ్య' పాత్రధారి శ్రీ 'పి. హెచ్. సుందర రామిరెడ్డి'.

ఇలెందు వరదబాధితులు

సింగరేణికంపెనీ సహాయం

కొత్తగూడెం, ఆగస్టు 10: ఈమధ్యను కురిసిన భారీవర్షాలవల్ల ఇల్లెందు సమీపంలోని కార్మికులు నష్టపడ్డారు. వారికి సింగరేణి బొగ్గుగనుల కంపెనీవారు 4,000 రూ. లను, పాకలు వేసుకొనడానికి సామానులను, 20 రూ. అడ్వాన్సును ఇచ్చారు. పట్టణంలో ప్రవహిస్తున్న బుగ్గవాగుపొంగి 80 గుడిసెలు కొట్టుకొని పోయాయి. బజారులో నడుములోతు నీళ్ళలో ప్రజలు నడవవలసి వచ్చింది.

విజయవాడ, ఆగస్టు 10: జీవితభీమా కార్పొరేషన్ విజయవాడశాఖవారు నేటి మధ్యాహ్నం తమ కార్యాలయంలో సమావేశమై భీమాకేసరి శ్రీ టి. వి. రాఘవయ్య మరణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు. భీమా వ్యాపారానికి ఆయన చేసిన సేవకుగాను విచారసూచకంగా మధ్యాహ్నంనుంచి కార్యాలయాలను మూసివేశారు.

బర్నాల్ ఎచ్చట చేయూతగా నుండగలదు

వంట అగక్కరలేదు. బర్నాల్ పూయండి. అది శ్రీఘ్రోపశమనము కలిగించి, గుణము నిచ్చును. కాటుటకు కాల్పులకు, చిన్న పురుగులు కుట్టులకు, ఎబ్రాసన్సుకు బర్నాల్ అదర్శమైన యాంటిసెప్టిక్ పూత మందు.

అత్యవసర సమయములందు అనువుగా నుండును — మీ గృహములో ఒక బర్నాల్ ట్యూబును వుంచండి — మీకు దాని అవసర ముండవచ్చును.

బర్నాల్

అదర్శమైన యాంటిసెప్టిక్ పూత మందు— 20 సంవత్సరాలకు పైబడి ప్రఖ్యాతిగాంచినది.

ఫెనాక్స్, గ్రైమిక్స్ తయారుచేయు బూట్స్‌వారి శ్రేష్ఠమైన తయారు

ఉచితము మీరుకొనే ప్రతి బర్నాల్ ట్యూబుతోను ఒక అందమైన అడుగుబద్ద యివ్వబడును.

NATIONAL BB-361

దిన దినానికీ

చర్మసౌందర్యం అతి మనోహరం

అది కొత్త రెక్సోనా చమత్కారం

విరోధి రెక్సోనా వాడుటవల్ల మీ చర్మానికి విశ్వసనీయ పొగము కలుగుతూ వుంటుంది. దాని మీగడవంటి నురగలో రేడియర్...పొగము గలిగివుంటే మూడో ప్రత్యేక మిశ్రమం వున్నది. అది చర్మములోకి పొవుకు పోయి, దానిని మృదువుగాను, మనుపుగాను ...పొగమగాను వుంచుతుంది! గుండుకొండి మీకు హాయిగొలిపే ప్రత్యేక పరిమళంగల రెక్సోనా సౌందర్యకారియైన నిత్య స్నానానికి దివ్యమైనది.

కొత్త పొగిరపు మూత, కొత్త ఆకారం, కొత్త ఆకుపచ్చ రంగుతోవున్న కొత్త రెక్సోనా మీకు ప్రియమైనది!

కొత్త రెక్సోనా—మీ చర్మానికి గుణకారి

లక్ష్మీబాలా రెక్సోనా ప్రొడక్షన్స్ లి., ఆగస్టు...సౌందర్యానికి విశ్వసనీయమైన పరిమళాలలో తయారుచేయబడినది RP.170-X34 TL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad 5703